WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, సెప్టెంబర్ 16, 2024 | సంపుటి - 20 | సంచిక 365 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## భళా.. అబ్బురపరిచే కళ

- మంథనిలో శోభాయాత్రకు ప్రత్యేక రథాలు
- ఈ ఏడాది అయోధ్య రామ మందిరం నమూనాలో రథం
- 20 ఏళ్లుగా అదే ఒరవడి
- ప్రత్యేకత చాటుతున్న విశ్వబ్రాహ్మణులు

**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):**

నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్రంలోనే మంథనికి ప్రత్యేకత ఉంది. ఇక్కడ 110 సంవత్సరాలుగా ఉత్సవాలు కొనసాగిస్తున్నారు. ప్రత్యేక పూజలు, అన్నదానాలకు ముంథనికి పెట్టింది పేరు. అంతే గాక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే శోభాయాత్రలకు మంథనిలో ప్రత్యేకత ఉంది.

02

---

ఆధార్ ఉచిత నమోదు డిసెంబర్ 14 వరకు

## పొడిగింపు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్14(నినాదం):**

ఆధార్ ఉచిత అప్‌డేట్ అవకాశం మళ్లీ పొడిగించారు. ఉచితంగా ఆధార్ కార్డుల్లోని వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకూ గడువు పెంచుతున్నట్లు వెల్లడిరచింది. ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం.

02

---

# మూగజీవాల బలికి రక్షకుని అండ

## గోవుల దోషితో పోలీసు దోస్తీ | ఆగని పశువుల అక్రమ రవాణా

- ఆవుల గొంతుకోస్తున్న గోయగాం వాసి
- ఠాణాలు, చెక్ పోస్ట్ లు దాటుతున్న వైనం
- అడ్డుకున్న విశ్వహిందు,భజరంగ్ దళ్ సభ్యులు
- ఓ లారీ , భారీగా ఆవులు పోలీసులకు అప్పగింత



ఆదివారం విహెచ్‌పి సభ్యులు పోలీసులకు అప్పగించిన పశువుల లారీ

రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షం ఏకమైనట్లుగా ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమార్కులు, అధికారులు ఏకమయ్యారు. పశువుల అక్రమ రవాణాదారునితో ఏకంగా ఓ ఎస్సై పొత్తుపెట్టుకున్నాడు. పశువులను తరలించే ఓ వాహానానికి తానే ఎస్కార్ట్ గా మారాడు. పోలీసును పార్టనర్ గా చేర్చుకుంటే ఇక అడ్డే ఉండదనే ఎత్తుగడ స్థానిక గోయగాం వాసిదేనని వినికిడి.

**(ప్రత్యేక ప్రతినిధి - ఆసిఫాబాద్ నుంచి)**

రక్షించాల్సిన బాధ్యత మరిచి నిత్యం వందలాది గోవుల పాపంలో పాలుపంచుకుంటున్నాడు. దీంతో ఇంటిదొంగను ఈశ్వరుడుకూడా పట్టుకోలేడన్నట్లుగా మారింది ఆసిఫాబాద్ జిల్లా పోలీసుశాఖ పరిస్థితి. ఇంతకీ ఎవరా గోయగాం వాసి ? తనతో పొత్తుపెట్టుకున్న ఆ ఎస్సై ఎవరనే దిశగా నినాదం జరిపిన పరిశోధనలో విస్తుపోయే విషయాలు వెలుగుచూసాయి.

మహారాష్ట్ర నుండి తెలంగాణ సరిహద్దు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి,కౌటాల రహదారుల ద్వారా ఏళ్లతరబడి భారీగా పశువుల అక్రమ రవాణా సాగుతోంది. మంచిర్యాల,పెద్దపల్లి, కరీంనగర్ మొదలగు జిల్లాల పోలీసులకు తరచూ గతంలో పట్టుబడిన పలు వాహనాలే దీనిని దృవీకరిస్తున్నాయి. కాగా ఆసిఫాబాద్ ప్రస్తుత ఎస్పీ శ్రీనివాసరావు సదరు అంశాన్ని సీరియస్ గా తీసుకుని కొంతమేర ఈ దందాకు అడ్డు కట్టవేసారు.

### అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**ఆసిఫాబాద్, నినాదం:**

కొమురం భీమ్ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన పోలీసుస్టేషన్ పరిధిలోని పుంజుమెరా గ్రామం వద్ద జాతీయ రహదారి( 363) పై ఆదివారం ఉదయం అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహానాన్ని పోలీసులు పట్టుకున్నారు. రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం,మహారాష్ట్ర, గడ్చిరోలి జిల్లా, దనోరా గ్రామం నుండి నిజామాబాద్ కు అక్రమంగా పశువులను వాహనం లో తరలిస్తుండగా ఆదివారం ఉదయం జాతీయ రహదారి 363 పై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు అందిన విశ్వసనియా సమాచారం మేరకు వాహానాన్ని తనిఖీ చేయగా, వాహనం లో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, 20 ఎద్దులు, 15 ఆవులను నిబంధన లకు విరుద్దంగా వాహనం లో కుక్కి తరలిస్తున్నారు.వాహనం ను అదుపులోకీ తీసుకొని మహారాష్ట్ర కు చెందిన వాహన డ్రైవర్ మహమ్మద్ హతం, క్లినర్ సయ్యద్ వాహిద్, అక్రమంగా పశువులను రవాణ చేస్తున్న సాధిక్ అనే వారిపై కేసులు నమోదు చేసి, వాహనం ను సీజ్ చేసినట్లు , పశువులను గోశాల కు తరలించినట్లు తెలిపారు.ఎవరైనా పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యల తీసుకుంటామని రెబ్బెన పోలీసులు హెచ్చరించారు.

### పోలీసు దోస్తీ..

ఇలా ఉండగా కనీవినీ ఎరుగని విధంగా ఈ రవాణాకు అన్నీ తానైన గోయగాం కు చెందిన ఓ వ్యక్తితో కలిసి ఇదే జిల్లాకు చెందిన ఓ ఎస్సై వ్యాపార పొత్తుపెట్టుకున్నట్లు తెలిసింది. ఇద్దరూ కలిసి ఓ ఐచర్ వ్యాన్ కొనుగోలు చేసి పశువుల అక్రమ రవాణాలో పెట్టినట్లు అక్కడి బాహాటపు మాట. ఈశ్వరునికి కూడా దొరకని ఈ ఇంటిదొంగ అధికారి పశువుల సంపాదనతో కోటీశ్వరుడైనట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఈ ఆదాయానికి రుచి మరిగిన కారణంగానే బదిలీలు మేనేజ్ చేసుకుంటూ దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఏళ్లతరబడి అదే ప్రాంతంలో పోస్టింగులు తెచ్చుకుంటున్నట్లు వినికిడి. ఆపాల్సిన అధికారే అక్రమార్కులకు భాగస్వామిగా మారి, గోవుల పాలిట యమునిగా మారటం దురదృష్టకరమని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

### అన్ని ఠాణాలు దాటి

కాగా పశువులను అక్రమంగా తరలించే ఈ వాహనాలు రాష్ట్ర సరిహద్దున గల అతిపెద్ద రవాణా శాఖ చెక్ పోస్టు సహా, ఏడు పోలీసు ఠాణాలు దాటుకుని ధర్జాగా వెల్లటం అంతుపట్టని చిదంబర రహస్యంగా మారింది. మహారాష్ట్రను కలిపే సరిహద్దు రహదారులైన కౌటాల దారిలో చింతలమానేపల్లి, కౌటాల,సిర్పూర్,కాగజ్ నగర్ ఠాణాలుండగా, వాంకిడివైపున గల మరో దారిలో అర్టీఏ చెక్ పోస్టు, వాంకిడి,ఆసిఫాబాద్ ఠాణాలున్నాయి. పై రెండు దారుల్లోని ఠాణాలన్నీ తాకుతూ వచ్చిన వాహనాలన్నీ రెబ్బెన పోలీసు స్టేషన్ మీదుగా వెల్తాయి.కాగా ఇన్ని ఠాణాల పరిధిలో పట్టుబడని వాహనాలుపక్క జిల్లాల్లోని మందమర్రి,కరీంనగర్లలో పడ్డుబడుతుండటం గమనార్హం. విశ్వహిందు,భజరంగ్ దళ్ లేదంటే మూడు జిల్లాలు దాటి సదరు వాహనాలు కరీంనగర్ పోలీసులకు పట్టుబడటం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపితే తప్ప ఈ పశువుల దందాకు ఫుల్ స్టాప్ పడే ఛాన్సేలేదని మానవతావాదులు అభిప్రాయపడుతున్నారు.



### కలిసివచ్చిన జైనూర్ ఘటన

కానీ ఇటీవలి జైనూర్ అల్లర్ల ఘటన ఆయన వేసిన కట్టను పటాపంచలు చేసింది. ఆసిఫాబాద్ జిల్లాతోపాటు సమీపంలోని రామగుండం కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లా అధికారులు సైతం జైనూరుకు వెళ్లటంతో ఆగిన ఈ పశువుల దందా మళ్లీ మొదలైంది. గత వారంరోజులుగా పట్టపగలే పదుల కొద్దీ లారీలు,ఐచర్ వాహనాల్లో పశువుల అక్రమ రవాణా జరుగుతున్నా పట్టుకునే నాథుడే కరువయ్యాడు. సదరు రవాణాపై తగిన సమాచారమిచ్చినా తామంతా జైనూరు డ్యూటీలోనే ఉన్నాం ఏమీ చేయలేమని బదిలిచ్చే పరిస్థితి నెలకొంది.



కొద్ది నెలల క్రితం కరీంనగర్ ఎల్ఎమ్‌డి పోలీసులు పట్టుకున్న మహారాష్ట్ర బండి

---

పామాయిల్ రైతులకు

## భారీ ఊరట

### ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంపు




**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ పామాయిల్ రైతులకు భారీ ఊరట లభించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తిపై ముడి పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 పన్ను శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర పామాయిల్ రైతుల తరపున మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్‌పామ్ గెలల ధర తగ్గడంతో రైతులు నిరాశ చెందారు. దీంతో కొత్తగా పంట సాగు చేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపిందని మంత్రి అన్నారు.

02

---

## విపక్షాలపై ప్రధాని మోదీ విసుర్లు



**రాంచీ, సెప్టెంబర్15, నినాదం:**

రాష్ట్రంలో ఖనిజాలు, మైనింగ్, సైన్యం భూములు దొచుకున్న అధికార జార్ఖండ్ ముక్తి మోర్చ పార్టీని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆదివారం జంషెడ్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార జేఎంఎంతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్జేడీపై ఈ సందర్భంగా ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. తమను లక్ష్యంగా చేసుకుని అవినీతి కేసులు పెడుతుందంటూ బీజేపీపై అధికార జేఎంఎం నేతలు చేస్తున్న ఆరోపణలను ప్రధాని మోదీ ఎండగట్టారు.

---

మాట తప్పిన

## సన్నాసివి నువ్వు కాదా?..

### సీఎం రేవంత్‌పై హరీశ్ రావు పంచ్‌లు

**హైదరాబాద్, నినాదం:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. 'దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరాడు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. ''నా ఎత్తు మీద ఎందుకు అసూయా?. నువ్వు లిల్లి పుట్ అంత ఉన్నవ్ అనలేనా?'' అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ''రేవంత్ రెడ్డి మాటలు మోరీల కంపును మించాయి. బూతులు మాట్లాడి గౌరవం ఇవ్వాలంటే ఎలా ఇస్తారు. ఈ రోజు నా మీద ఇష్టానుసారం మాట్లాడారు..

2లో..

---



# గుంజపడుగు దొంగలకు శ్రీనివాసుని కరుణ

## రేషన్ మాఫియాతో అధికారుల అగ్రిమెంటు

- దేవేంద్రుని నాయకత్వాన 8 మందితో సిండికేటు
- మరెవ్వరి దందా సాగనివ్వకుండా ఒప్పందం
- సొంత శాఖాధికారికి నెలకు లక్ష
- మల్యాల సార్లకు ముట్టిన మామూళ్లు



గుంజపడుగు గుట్టు ఎట్టకేలకు రట్టు

పక్షం రోజుల కిందటి కథ ఆలస్యంగా వెలుగులోకి..

జగిత్యాల జిల్లాలో ఆగని రేషన్ అక్రమాలు

మిగిలింది ఇద్దరే.. తెలిసినా పట్టుకుంటలే

Ration Rice Danda

అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా జగిత్యాల జిల్లాలోని రేషన్ అక్రమాలు మాత్రం ఆగటంలేదు. జిల్లాలో ఏళ్లతరబడి సాగుతున్న ఈ వ్యవహారంపై 'నినాదం' ఇటీవలి కాలంలో పలు కథనాలు ప్రచురించింది. దీంతో పూడూరు,మల్యాల మొదలగు ప్రాంతాల్లోని దందాకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడ్డట్టు తెలిసింది.ఇదే అదనుగా గొల్లపల్లి మండలం గుంజపడుగుకు చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు జిల్లామొత్తాన్ని ఆక్రమించి దందాను మరింత విస్తృతం చేసారు. నిత్యం పెద్దమొత్తంలో రేషన్ బియ్యాన్ని పక్కజిల్లాలోని వేములవాడతో పాటు, స్థానికంగా ఉన్న పలు మిల్లులకు అమ్ముకుంటున్నారు. దీంతో ఆగిందనుకున్న సదరు దందా, ఒకచోటినుండి మరో చోటుకి బదిలీ మాత్రమే అయినట్లయింది.

-ప్రత్యేక ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం)

**జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబరు15(నినాదం):**

జగిత్యాల జిల్లాలోని గుంజపడుగుకు చెందిన రేషన్ అక్రమ రవాణా డాన్ సరికొత్త పథకాలు ఆవిష్కరిస్తున్నాడు. దేవేంద్రుని అవతారమెత్తి సహచర 8 మందితో ఓ ముఠా ఏర్పడ్డట్లు తెలిసింది. ఇదివరకు తమకు అడ్డురాకుండా ఉండేందుకు మామూళ్లిచ్చిన డాన్,ఇకపై ఇతరులను అనగదొక్కేందుకు సరికొత్త స్కెచ్ వేసాడు. అందుకుగానూ అధికారులకు పెద్దమొత్తంలో మామూళ్లు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. గుంజపడుగుతోపాటు సమీప ప్రాంతాల్లో ఎవరూ దందా సాగించకుండా రంగం సిద్దం చేసుకోగా, దీనికి శ్రీనివాసుని కరుణ సైతం పుష్కలంగా అందినట్లు సమాచారం. ఈ సంతోషంలో తన పార్టనర్, అనుచరులు,రౌడీలకు ఆదివారం పెద్దమొత్తంలో దావత్ సైతం ఇచ్చినట్లు తెలిసింది.

02

### ఇదీ పథకం..

గుంజపడుగు సమీపంలోని మల్యాల,పూడూరు మొదలగు ప్రాంతాల్లో ఎవరైనా వ్యాపారం సాగిస్తే వారి నిల్వలపై అధికారులకు తానే సమాచారమిస్తాడు. ఫలితంగా వారి దందా నిలిచిపోతే ఆయా ప్రాంతాల బియ్యాన్ని సైతం తనవైపు తిప్పుకుంటాడు. దీంతో తమ దందా ఒకటికి రెండింతలు పెరుగుతుంది. ప్రస్తుత రూ కోటి సంపాదన రెండు కోట్లకు పెరుగుతుంది.

---

# రక్తమోడుతున్న ఘాట్ రోడ్లు

వరుస ప్రమాదాలతో ప్రజలు బెంబేలు

ఘాట్ రోడ్లు రక్తమోడుతున్నాయి. వరుస ప్రమాదాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు. దీంతో ఇప్పుడీ ఘాట్ రోడ్డు పేరు చెబితేనే ఉలిక్కి పడుతున్నారు. ముఖ్యంగా తిరుపతికి దారి తీస్తున్న ఘాట్లలో ప్రమాదం పొంచి ఉంది.

**చిత్తూరు, నినాదం:**

భారీ ట్రాఫిక్ వల్ల.. అతివేగం కూడా తోడవడంతో ఈ ప్రమాదాలు జరుగుతుండడం వల్ల.. ప్రతీ నెలా పదుల సంఖ్యలో జనాలు ప్రాణాలు వదులుతున్నారు. చిత్తూరు జిల్లాలో మూడు రోజుల్లో మూడు ప్రమాదాలు అది కూడా ఘాట్‌రోడ్లలోనే జరగడం భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఈనెల 12న టమాటా లోడుతో వస్తున్న కంటైనర్ లారీ.. ఘాట్ రోడ్డు మలుపులో అదుపుతప్పి ఇన్నోవా కారుపై ఒరిగి పడిరది. దీంతో ఇన్నోవా కారు అణిగిపోయి అందులో ఉన్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

▸▸తరువాయి 2లో..


గుంజపడుగు గుట్టు ఎట్టకేలకు రట్టు

పక్షం రోజుల కిందటి కథ ఆలస్యంగా వెలుగులోకి..

జగిత్యాల జిల్లాలో ఆగని రేషన్ అక్రమాలు

మిగిలింది ఇద్దరే.. తెలిసినా పట్టుకుంటలే

- చట్టం, సిస్టానికి చోటులేని జంగాల కాలనీ
- 70 నుండి 80 ఇండ్లు, ఇంటికో వాహనం
- నరుకుసహా గుడిసెల్ని తగలబెడుతామని బెదిరింపులు
- ఎట్టకేలకు 78 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం
- తాజాగా మరో 11 క్వింటాళ్ల పట్టివేత

అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా జగిత్యాల జిల్లాలోని రేషన్ అక్రమాలు మాత్రం ఆగటంలేదు. జిల్లాలో ఏళ్లతరబడి సాగుతున్న ఈ వ్యవహారంపై 'నినాదం' ఇటీవలి కాలంలో పలు కథనాలు ప్రచురించింది. దీంతో పూడూరు,మల్యాల ముదలగు ప్రాంతాల్లోని దందాకు తాత్కాలింగా ఫుల్ స్టాప్ పడ్డట్లు తెలిసింది.ఇదే అదనుగా గొల్లపల్లి మండలం గుంజపడుగుకు చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు జిల్లామొత్తాన్ని ఆక్రమించి దందాను మరింత విస్తృతం చేసారు. నిత్యం పెద్దమొత్తంలో రేషన్ బియ్యాన్ని పక్కజిల్లాలోని వేములవాడతో పాటు, స్థానికంగా ఉన్న పలు మిల్లులకు అమ్ముకుంటున్నారు. దీంతో ఆగించనుకున్న సదరు దందా, ఓచోటినుండి మరో చోటుకి బదిలీ మాత్రమే అయినట్లయింది.

-ప్రత్యేక ప్రతినిధి, ఆగస్టు 25(నినాదం)

Ration Rice Danda

02

# గుంజపడుగు దొంగలకు శ్రీనివాసుని కరుణ

దీనికి గాను సంబంధిత శాఖకు చెందిన స్థానిక ఓ అధికారికి నెలకు రూ లక్ష ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. అన్నివేళలా సహకరించేందుకు మల్యాలకు చెందిన మరో కీలక శాఖ అధికారులకు సైతం రెండు రోజుల క్రితమే యధాతదంగా మామూళ్లు ముట్టజెప్పినట్లు సమాచారం. ఏళ్లతరబడి జిల్లాలో యధేచ్చగా సాగుతున్న రేషన్ అక్రమ రవాణాపై నినాదం ప్రచురించిన వరుసకథనాలను జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు. ఈ క్రమంలో మల్యాల,పూడూరు ప్రాంతాల్లో దందా పూర్తిగా నిలిచిపోగా,గుంజపడుగులో మాత్రం అధికారుల అండతో నిరవధికంగా కొనసాగుతోంది. రెండు రోజుల క్రితం జిల్లాలో విజిలెన్స్ దాడుల్లో పట్టుబడ్డ స్థలానికి ఎస్పీయే స్వయంగా వెళ్లిన నేపధ్యంలో ఈ గుంజపడుగు వ్యవహారం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏది ఏమైనా ఈ రేషన్ అక్రమ రవాణా లాభనష్టాల మాటేమోగానీ దీని మూలంగా రౌడీయిజం,గూండాయిజం మాత్రం పురుడుపోసుకుని పెట్రేగే ప్రమాదముందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ఆధార్ ఉచిత నమోదు 14 వరకు పొడిగింపు

దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండ డంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి కేంద్రం ఇచ్చిన గడువు శనివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఉడాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేసింది. దీంతో ఉడాయ్ అధికార వెబ్‌సైట్ లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు. పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్ట్స్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు ఫోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు.

## మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?..

నాకు మాట్లాడం రాదా? కానీ సంస్కారం అడ్డు వస్తోంది. నీ బుద్ధి, చరిత్ర, ఆలోచన అంతా కురచ. నువు వెంపలి చెట్టు అంత పెరిగావ్? నా అంత ఎత్తుకు నువ్వు పెరగలేవు. నా ఎత్తు గురించి ఆలోచన ఆపి రైతుల గురించి ఆలోచించు. రుణమాఫీ ఎక్కడ అయింది. చిల్లర మాటలు ఎందుకు. నీ కొండారెడ్డి పల్లి వెళ్లి ఆడుగుదాం పా? రుణమాఫీ అయిందో?. మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?'' అంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు తానే పంపిస్తానని, మాఫీ చేయాలని హరీశ్ రావు అన్నారు. ''అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటున్నారు. రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులు మేము చెప్పినప్పుడు కట్టాలని వ్యవసాయ మంత్రి చెబుతున్నారు. వ్యవసాయ మంత్రిది ఒక మాట సీఎం రేవంత్ ఒక మాట. నీ గుండెల్లో నిద్రపోతున్న మిగతా రుణమాఫీ చేసే వరకు నీ గుండెల్లో నిద్ర పోతా. ఫోర్త్ సిటీ డ్రామాలు ఆపండి. కేసీఆర్ ఫార్మాసిటీ కోసం 12 వేల కోట్ల ఎకరాలు సేకరించి పెట్టారు. దాన్ని ఫార్మా సిటీ చేయకుండా ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటున్నారు. అధికారంలోకి వస్తే రైతులు భూములు రైతులకు ఇస్తాం అన్నారు. ఇవ్వండి. కాంగ్రెస్‌కు రెండోసారి గెలిచే సీన్ లేదు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఏపాటి వచ్చిందో ప్రజలకు తెలుసు. కౌశిక్ రెడ్డిపై నేనే దాడి చేపించానని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. మనోళ్లే వాళ్ల ఇంటికి వెళ్లారు అన్నారు. ఇప్పుడు గాంధీ ఎవరి వాడు చెప్పండి'' అని హరీశ్ రావు అన్నారు.

## రక్తమోడుతున్న ఘాట్ రోడ్లు

తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాకరాపేట ఘాట్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పీలేరు మీదుగా తిరుపతికి వస్తూ మార్గమధ్యంలో భాకరాపేట ఘాట్ రోడ్డు మొదటి మలుపులో అదుపు తప్పి పక్కనే ఎదురు వెళుతున్న ఇన్నోవా కారుపై ఒరిగిపోయింది. తిరుమల వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యారు.ఈనెల 13 అంటే.. శుక్రవారం.. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలోని బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ వద్ద బస్సు, లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయారు. మరో 30 మంది గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును.. ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డులో అతివేగంతో వచ్చిన లారీ అదుపుతప్పి డివైడర్ దాటి పక్క రోడ్డులో వస్తున్న బస్సును ఢీకొట్టింది. అనంతరం రెండు వాహనాలు మరో లారీ మీదకు దూసుకెళ్ళాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటుగా ఏడుగురు చనిపోయారు. లారీలోని ఇనుప చువ్వల కింద ఇరుక్కుని కొంతమంది చనిపోయారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. చికిత్స కోసం వారిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో బాధితుల ఆక్రందనలతో ఆస్పత్రి ప్రాంగణం వద్ద ఉద్విగ్న వాతావరణం ఏర్పడిరది.ఇక శనివారం మరో ప్రమాదం అదే ఘాట్‌రోడ్డులో జరిగింది. శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి అతి దగ్గర్లో కారు ప్రమాదానికి గురైంది. తిరుపతి వెళ్లొస్తున్న ఓ కుటుంబం ఈ ప్రమాదానికి బలైంది. బంగారుపాళ్యం మండలం గాజులపల్లి మొగలి ఘాట్‌కు దగ్గర్లో కారు టైరు ఒక్కసారిగా పేలడంతో డివైడర్‌కు ఢీకొట్టింది. ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా.. ఐదుగురు గాయపడ్డారు. వారిలో ఓ చిన్నారి ఉంది. తిరుమలకు వచ్చి బెంగళూరుకు తిరిగి వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.



# విపక్షాలపై ప్రధాని మోదీ విసుర్లు

మొదటిపేజీ తరువాయి


కాంగ్రెస్ స్కూల్ ఆఫ్ కరప్షన్‌లో శిక్షణ పొందిన ఈ ప్రభుత్వం.. జార్ఖండ్‌లోని జేఎంఎం ప్రభుత్వం.. కాంగ్రెస్ స్కూల్ ఆఫ్ కరప్షన్‌లో శిక్షణ పొందిందని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో తమకు ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలకు బాగా అర్థమైందన్నారు. అందుకే భవిష్యత్తు గురించి వారంతా ఆలోచిస్తున్నారని చెప్పారు. ఈ హేమంత్ సోరెన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు విక్రయించేందుకు పుట్టగొడుగుల్లా గ్యాంగులు వెలిశాయని విమర్శించారు.

### జార్ఖండ్‌కు ఆ ముగ్గురే శత్రువులు..

జార్ఖండ్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో అక్రమ చొరబాట్లు ఒకటన్నారు. రాష్ట్రంలోని సంతాల్ పరిగణ, కొల్హన్ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని తెలిపారు. కానీ దీనిని ఒప్పుకునే పరిస్థితిలో అధికార పార్టీ మాత్రం లేదన్నారు. రాష్ట్రానికి ప్రధాన శత్రువులు జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలనేని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అధికారం అందుకొనే క్రమంలో ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఆ యా పార్టీలు తెర తీశాయని ఆరోపించారు.

### అధికారంలోకి వస్తే.. ఆ ఘటనపై విచారణ జరిపిస్తాం..

ఈ ఏడాది చివరల్లో జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలొకి వస్తే.. ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్షల సందర్భంగా జరిగిన తొక్కిసలాటపై పలువురు మరణించారన్నారు. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని జార్ఖండ్ ప్రజలకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అలాగే ప్రధాన మంత్రి జన్ మాన్ యోజన ద్వారా అదివాసీలకు బహుళ ప్రయోజనం చేకూరుతుందన్నారు. సెప్టెంబర్ 15వ తేదీన తొలి విడతలో భాగంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన్ గ్రామీణ పథకం ద్వారా వేలాది మంది అర్హులైన లబ్ధిదారులకు పక్కా ఇళ్లు లభిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



# భళా.. అబ్బురపరిచే కళ




మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా విశ్వబ్రాహ్మణ వీధిలో గణేశుడి శోభాయాత్ర కోసం ఏటా ఓ ప్రత్యేకతను చాటుకునేలా రథాన్ని తయారు వేయడం 20 ఏళ్లుగా కొనసాగుతోంది. విశ్వబ్రాహ్మణ గజానన మండలి ఆధ్వర్యంలో ఈ రథాలు తయారు చేస్తున్నారు.

**భళా.. అబ్బురపరిచే కళ**

మంథని విశ్వబ్రాహ్మణులు భక్తిలోనూ తమ కళను చాటుతున్నారు. భళా అనిపించే విధంగా శోభాయాత్ర రథాలను తయారు చేయడంలో తమకు తామే. సాటి అని నిరూపిస్తున్నారు. 53ఏళ్లుగా విశ్వబ్రాహ్మణ వీధిలో ఉత్సవాలు నిర్వహిస్తుండగా హెలికాప్టర్, చంద్రప్రభ వాహనం, వికసించిన తామర, టైటానిక్ షిప్, కలశం, ఆలు చిప్ప, అధిశేషుడు, కొబ్బరి కాయ, వీణ-తబలా, చంద్రయాన్-4, తదితర నమూనాలో ఏకదంతుని ఊరేగింపు రథాలను తయారుచేసి భళా అనిపించుకున్నారు. అయితే ఈసారి అయోధ్య రామ మందిరం నమూనాలో ఊరేగింపు కోసం రథాన్ని సిద్ధం చేశారు. దీనికోసం ఐదు రోజులు20 మంది దాకా శ్రమించారు. రూ 70-80వేలు ఖర్చు చేశారు. సోమవారం శోభయాత్ర నిర్వహించనుండగా విశ్వబ్రాహ్మణులు మరోసారి తమ ప్రత్యేకతను చాటారు. కాగా అయోధ్య రామ మందిరం నమూనాలో రూపొందించిన రథాన్ని అధిక సంఖ్యలో భక్తులు వీక్షించనున్నారు.


అయోధ్య రామ మందిరం నమూనాలో సిద్ధమవుతున్న రథం

# అప్పులు చేసి అభివృద్ధిని గాలికొదిలారు

**పదేళ్లపాటు తెలంగాణను కుక్కలు చింపిన విస్తరి చేశారు**

**ఫామ్‌హౌజ్‌లో పడుకుని రేవంత్ పాలన చేయడం లేదు**

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**

హైదరాబాద్:

అసమర్థుడి జీవయాత్రలా సీఎం రేవంత్ రెడ్డి పాలన ఉందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలు అధికారం ఇస్తే కుక్కలు చింపిన విస్తరి చేసిన వాడు సమర్థుడా.. అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న అప్పుల కుప్పగా మార్చిన వాడు సమర్థుడా...? ఏడు లక్షల కోట్లు అప్పు చేసి ... వేల కోట్ల కమిషన్లు నొక్కేసి ప్రాజెక్టులను గాలికొదిలేసిన వాడు సమర్థుడాఅని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడుతున్నారు.. కేసీఆర్ మాదిరిగా ఫామ్ హౌస్ కు పరిమితం కాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ కు వచ్చి.. ప్రతిపక్షాలు చెప్పేది విని మా సీఎం రోజూ సెక్రటేరియట్ కు వస్తున్నాడు.. ప్రతిపక్షాలు చెప్పేది కూడా వింటున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కౌశిక్ రెడ్డి మహిళలను కించపరచినందుకు .. ఆయనను అభినందించేందుకు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లావా అని కేటీఆర్ అని ఆది అడిగారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా కల్లు తాగిన కోతిలా చిందు లేస్తున్నందుకు సత్కారం చేసి వచ్చావా..?ఆంధ్రా సెటిలర్లను అవమానించినందుకు అలాయ్ బలాయ్ ఇచ్చి వచ్చావా...? పోలీసు అధికారులను బెదిరిస్తున్నందుకు వెన్నుతట్టి అభినందించి వచ్చావా....? అని కేటీఆర్ ను మీడియా ముఖంగా అడిగారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయాన్ని గాలికొదిలేసి వేల మంది రైతుల ఆత్మహత్య లకు కారణం అయినోడు సమర్థుడా..? హైదరాబాద్ లో సెల్ఫీ పాయింట్లు తప్ప మరొకటి చేయని నువ్వు సమర్థుడివా... అన్నారు. అధికారంలో వచ్చిన ఎనిమిది నెలల్లో 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన మా రేవంత్ రెడ్డి అసమర్థుడా..? ఐదు గ్యారెంటీలను అమలు చేస్తు పేదోడి ఇంట్లో వెలుగులు నింపుతున్న మా సీఎం రేవంత్ రెడ్డి ఎలా అసమర్థుడో చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 1 వ తేదీనే జీతాలు ఇవ్వడంతో పాటు ప్రమోషన్లు ఇచ్చిన ముఖ్యమంత్రి అసమర్థుడయ్యాడా... ? అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు చేయడంతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో మమ్మల్ని జీరో చేసిన మా రేవంత్ రెడ్డి నీకు అసమర్థుడిలా కనిపిస్తున్నాడా.? ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభాలు పెట్టి మీ పార్టీలో చేర్చుకున్న నువ్వు కూడా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతావా.. అని కేటీఆర్ ను విమర్శించారు. 2019 లో పీఏసీ చైర్మన్ పదవి ప్రధాన ప్రతిపక్షం కాకుండా మజ్లిస్ పార్టీకి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఆ రోజు ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తి ఏమయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులను.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు .. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు అరెస్ట్ చేశారో లెక్కలు కావాలా.. ఒక ఎంపీ డ్రోన్ ఎగురవేశాడని 14 రోజులు జైలు పెట్టిన రోజులు మరిచిపోయావా..? బెడ్రూం తలుపులు బద్దలు కొట్టి మా రేవంత్ రెడ్డిని అరెస్టు చేసినప్పుడు నువెక్కడున్నావు.. అని ప్రశ్నించారు.అమెరికాలో పది రోజులు జల్సా చేసి వచ్చి కేటీఆర్ ఇప్పుడు తెగ హడావిడి చేస్తున్నాడని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. వర్షాలు, వరదల వల్ల ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ ప్రజలు అల్లాడిపోతే కేటీఆర్ వారి గురించి మాట్లాడరు. రాష్ట్రానికి 10 వేల కోట్ల నష్టం జరిగితే కేసీఆర్, కేటీఆర్ కనీసం స్పందించ లేదన్నారు, అమెరికా నుంచి రాగానే ఖమ్మం ప్రజలను పరామర్శించ డానికి కేటీఆర్ వెళ్తాడని అనుకున్నం.. రోజుకు 18 గంటలు పనిచేస్తున్న మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బద్నాం చేయాలన్న ఆలోచన తప్ప కేటీఆర్ కు మరొకటి లేదన్నారు... నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు, ప్రజాస్వామ్యయుతంగా మా సీఎం రేవంత్ రెడ్డి పాలన ఉందంటూ... బీఆర్ ఎస్ నేతలు ఉనికి కోల్పోతామన్న భయంతోనే విమర్శలు చేస్తున్నారని అన్నారు.

# ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## కిటకిటలాడిన మెట్రో రైళ్లు

హైదరాబాద్:

ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ఖైరతాబాద్ గణెళిశుడి దర్శనానికి ఎల్బీనగర్, మియాపూర్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో మెట్రో స్టేషన్ పరిసరాలు సందడిగా మారాయి. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఖైరతాబాద్ గణెళిశుడికి భక్తుల తాకిడి పెరిగింది. దీంతో మెట్రో రైలు యాజమాన్యం భక్తులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా ఏర్పాట్లు చేస్తోంది. టికెట్ కౌంటర్లు, ఎగ్జిట్ గేట్ల వద్ద రద్దీ పెరగకుండా తగిన చర్యలు చేపట్టింది. క్యూఆర్ కోడ్ టికెట్లకు, కార్డ్ ద్వారా వెళ్లే ప్రయాణికులను వేర్వేరుగా పంపిస్తోంది. స్టేషన్ లోపల ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ముందస్తుగానే టికెట్లు బుక్ చేసుకోవాలని, కార్డులో సరిపడా డబ్బులు లేకపోతే ఎంట్రీ స్టేషన్‌లో రీఛార్జ్ చేసుకోవాలని ప్రయాణికులకు సూచిస్తున్నారు. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ఉదయం నుంచి గంట గంటకు రద్దీ పెరుగుతుండటంతో మెట్రో యాజమాన్యం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. టికెట్ కౌంటర్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లతోపాటు ప్లాట్ ఫాం వద్ద భద్రతా సిబ్బంది ప్రయాణికులకు తగిన సూచనలు చేస్తున్నారు.

## జగన్ హయాంలో సాగునీటి రంగం ధ్వంసం: నిమ్మల

భీమవరం :

జగన్ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పాలకొల్లులో అద్దేపల్లి జయంతి వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. అద్దేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి నిమ్మల ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... ఏపీలో వరదలకు కారణం వైసీపీ ప్రభుత్వ వైఫల్యమేనని ప్రజలు గ్రహించారని అన్నారు. సీఎం చంద్రబాబు 74 సంవత్సరాల వయస్సులో వరద నీటిలో నడిచి బాధితులను పరామర్శించారని తెలిపారు. బుడమేరు గండ్లను 58 గంటలు పగలు, రాత్రి తేడా లేకుండా గట్ల మీదే మకాం వేసి పూడ్చామని అన్నారు. మిలటరీ బలగాలు ఆశ్చర్యానికి లోనై శభాష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అని కొనియాడాయని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో విజయవంతం చేయగలిగామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## విశాఖ కంటైనర్ టెర్మినల్లో స్వల్ప అగ్నిప్రమాదం

విశాఖపట్నం :

విశాఖ కంటైనర్ టెర్మినల్లో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే విశాఖ టెర్మినల్ అప్రమత్తమైంది. త్వరితగతిన విశాఖ పోర్టు ఫైర్ సిబ్బంది చర్యలు చేపట్టడంతో అగ్ని ప్రమాదం తప్పింది. పొగలు వ్యాప్తించిన కంటైనర్‌లోని ఒక బాక్సులో ఉన్న లిథియం బ్యాటరీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసింది. విశాఖపట్నం బీచ్ రోడ్డులోని వీసీటీపీఎల్‌లో లిథియం బ్యాటరీ కంటైనర్ లోడ్ ఘటనలో భారీ ప్రమాదం ఏం జరగలేదు. ఈ మేరకు విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రకటన విడుదల చేసింది. శనివారం మధ్యాహ్నం లిథియం బ్యాటరీ అన్‌లోడ్ చేస్తున్న సమయంలో కంటైనర్‌లోని ఒక బాక్సులో ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. పొగలు వ్యాపించడంతో సంబంధిత అధికారులు పోర్టు ఫైర్ విభాగం అప్రమత్తమైంది.

## పోర్ట్‌బ్లెయిర్ పేరు శ్రీ విజయపురంగా మార్పు

**కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్**

అమరావతి: అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌ను శ్రీ విజయపురంగా మార్చాలన్న కేందప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు, వలసవాద పాలనకు గుర్తుగా ఉన్న పేరును తీసేయడం భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఉండటానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

# పామాయిల్ రైతులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

దీన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు అధిక ధర అందించి రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు లాభసాటిగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి చెప్పారు. కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తిరిగి విధించి దేశీయ పామాయిల్ రైతులను ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌కు మంత్రి తుమ్మలతో పాటు ఆయిల్‌పామ్ రైతులు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి చొరవతో ఈనెల13న కేంద్రం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం 5.5 నుంచి 27.5 శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. యిల్‌పామ్ గెలల ధర రూ.1500 నుంచి రూ.1700 వరకు పెరిగితే టన్ను రూ.16,500 దాటే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44,400 ఎకరాల్లో పామాయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్‌పామ్ గెలల దిగుబడి వస్తుందన్నారు. ఈ దిగుమతి సుంకం పెంపుదల 9,366 మంది ఆయిల్‌పామ్ రైతులకు అదనంగా లబ్ది చేకూరే అవకాశం ఉందని చెప్పారు. పామాయిల్ దిగుమతిపై కేంద్రానికి ఏడాదికి రూ.80 వేల కోట్లు విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడంతో దేశంలో, తెలంగాణలో పామాయిల్ రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. అంతేకాకుండా గెలల ధరల పెరుగుదలతో కొత్త రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుందన్నారు.



## మంగళవారం అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** గణేష్ నిమజ్జనం శోభాయాత్రలకు హైదరాబాద్ నగరం అంగరంగ వైభవంగా ముస్తాబవుతోంది. ఎల్లుండి మంగళవారం రోజు జరిగే వినాయక నిమజ్జనం, శోభాయాత్ర వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఏర్పాట్లు చేస్తోంది. గణేశ్ నిమజ్జనం దృష్ట్యా హైదరాబాద్ మెట్రో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 17న అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో రైళ్లు నడుస్తాయని హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఆదివారం వెల్లడించింది. హైదరాబాద్ నగరంలోని చివరి స్టేషన్‌ల నుంచి రాత్రి ఒంటిగంటకు చివరి రైలు బయలు దేరుతుందని వెల్లడించింది.. నిమజ్జనం ముగిసే వరకు అవసరాన్ని బట్టి అదనపు రైళ్లు నడుపుతామని పేర్కొంది. కాగా.. ఖైరతాబాద్ గణపతి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో మెట్రో స్టేషన్‌లు కిటకిటలాడుతున్నాయి. నిన్న ఒక్క రోజే ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌ను 94వేల మంది ప్రయాణికులు వినియోగించుకున్నట్లు హైదరాబాద్ మెట్రో సంస్థ వెల్లడించింది. ఖైరతాబాద్ మహాగణపతికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. ఆదివారం కావడం, నిమజ్జనం దగ్గర పడటంతో బడా గణేషుని దర్శించుకునేందుకు సిటీతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దీంతో ఇవాళ అర్ధరాత్రి వరకు దర్శనాలు ఉండే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఇవాళ కూడా మెట్రో స్టేషన్లు రద్దీగా కనిపిస్తున్నాయి. మరోవైపు ఖైరతాబాద్ పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ మళ్లిస్తున్నారు పోలీసులు. ఇక రేపు మధ్యాహ్నం నుంచి నిమజ్జన ఏర్పాట్లు చేయనున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ నేతని కాల్చి చంపిన దుండగులు



**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకుడి హత్య చోటు చేసుకుంది. ఉదయం తుపాకీ కాల్పులు, బాంబులు విసిరి కాంగ్రెస్ నాయకుడిని చంపినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన కాంగ్రెస్ నేతని షేక్ సైఫుద్దీన్‌గా గుర్తించారు. ఇతను మాణిక్‌చక్‌లోని గోపాల్ పూర్ ప్రాంతానికి చెందిన కీలక నేత. తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) మద్దతు ఉన్న గుండాలే సైఫుద్దీన్‌ని హత్య చేశారని అతడి కుటుంబం ఆరోపించింది. అయితే, అధికార టీఎంసీ మాత్రం వారి ఆరోపణల్ని తోసిపుచ్చింది. ఆదివారం ఉదయం 9 గంటలకు ధరంపూర్ స్టాండ్ మార్కెట్ వద్ద ఈ ఘటన చోటు చేసు కుంది. ముఖానికి ముసుగులు కప్పుకున్న నలుగురైదుగురు గుండాలు సైఫుద్దీన్‌పై కాల్పులు జరిపారని, అతడిని లక్ష్యంగా చేసుకుని రెండు క్రూడ్ బాంబుల్ని విసిరారని కుటుంబీకులు చెప్పారు. ఈ దాడిలో అతనున అక్కడిక్కడే మరణించాడు. రద్దీగా ఉండే మార్కెట్‌లో ఈ ఘటన జరగడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన వెనక ఎవరు న్నారనే విషయాన్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

**CHANGE OF NAME**

I, Vijay Kumar Punna (P Vijay Kumar), S/o Satyanarayana Babu Punna Changed my Name from Vijay Kumar Punna (P Vijay Kumar) to Vijay K Punna, Residing at: Flat:301, 3Rd floor, solanki sadan, venkatgiri, road no.10B, Jubilee hills, Hyd-500045, vide affidavit Dt: 09/08/2024 sworn before Notary N. J. Victor Moses for all future purposes.

# రాహుల్ గాంధీ నెంబర్-1 టెర్రరిస్ట్


### కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు ఆగ్రహం



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** రాహుల్ గాంధీ ఇటీవల అమెరికా పర్యటనలో సిక్కులను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీతో పాటు సిక్కు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. సోనియా గాంధీ ఇంటి వెలుపల సిక్కులు ఆందోళన నిర్వహించారు. ఇదిలా ఉంటే, సిక్కులపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన "దేశంలో నంబర్-1 టెర్రలిస్ట్" అని అభివర్ణించాడు. రాహుల్ గాంధీ భారతీయుడు కాదని దుయ్యబట్టారు. కేంద్రమంత్రి మాట్లాడు తూ.. రాహుల్ గాంధీ దేశానికి అతిపెద్ద శత్రువుగా పేర్కొన్నారు. గతంలో ఆయన ముస్లింలను ఉపయోగించుకోవాలని ప్రయత్నిచాడు, కానీ అది జరగలేదని, ఇప్పుడు సిక్కుల్ని విభజించాలని ప్రయత్నిస్తున్నాడని రవ్‌నీత్ సింగ్ బిట్టూ మండిపడ్డారు. ఇండియా మోస్ట్ వాంటెడ్ వ్యక్తులు కూడా రాహుల్ గాంధీ మాట్లాడినట్లే మాట్లాడారని చెప్పారు. తీవ్రవాదులు కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని మెచ్చుకుంటున్నారని అన్నారు. అలాంటి వ్యక్తులు రాహుల్ గాంధీకి మద్దతు తెలుపుతున్నారంటే, దేశంలో నంబర్ వన్ టెర్రరిస్ట్ ఆయనే అని అన్నారు. సిక్కుల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్ని ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మద్దతు తెలిపిన విషయాన్ని బిట్టూ ప్రస్తావించారు. దేశానికి అతిపెద్ద శత్రువు ఎవరినైనా పట్టుకుంటే ప్రతిఫలం ఉంటుందని అని అనుకుంటే అది రాహుల్ గాంధీ అని నా అభిప్రాయం. అంతకుముందు, అమెరికా వర్జీనియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "సిక్కులు తలపాగా ధరించడానికి అనుమతిస్తారా.. లేదా..? అనే దానిపై భారత్‌లో పోరాటం జరుగుతోంది. సిక్కులు కడాను ధరించి, గురుద్వారాలను సందర్శించడానికి అనుమతిస్తారా..? ఇది సిక్కులకు మాత్రమే కాదు. అన్ని మతాలకు సంబంధించింది" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. "రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, అతనను ఎక్కువ సమయం ప్రపంచం బయటే గడిపాడు. అతని స్నేహితులు కుటుంబం అక్కడే ఉన్నారు. దీంతో అతడు ఎక్కడికి వెళ్లినా దేశాన్ని గౌరవించడు, ప్రేమించడు. విదేశాల్లో ఉండీ భారత్ గురించి ఇలాంటి వ్యాఖ్యలే చేస్తుంటాడు" అని అన్నారు. "అతను ఓబీసీల గురించి కులాల గురించి మాట్లాడుతాడు. ఇతను చెప్పులు కుట్టేవారి, వడ్రంగి, మెకానిక్ బాధలను ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోయాడు. ఇప్పటికీ వారి బాధల్ని అడుగుతున్నాడు. ఫోటోల కోసం ఇదంతా చేస్తున్నాడు" అని బిట్టూ అన్నారు.


## కేరళలో నిపా వైరస్

### ఒక వ్యక్తి మృతి



**కేరళ:** నిపా వైరస్ కారణంగా కేరళలో ఒక వ్యక్తి మరణించినట్లు ఆ రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించింది. మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తి మరణించినట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఆదివారం తెలిపారు. 24 ఏళ్ల వ్యక్తి మలప్పు రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. రీజనల్ మెడి కల్ ఆఫీసర్ డెత్ ఇన్వెస్టిగేషన్ తర్వాత నిఫా ఇన్ఫెక్షన్ అనుమానం తలెత్తిందని వీణా జార్జ్ చెప్పారు. వ్యక్తి నమూనాలను వెంటనే పరీక్ష కోసం పంపామని, అందులో నిపా పాజిటివ్‌గా తేలిందని ఆమె వెల్లడించారు. బెంగ ళూర్ నుంచి రాష్ట్రానికి చేరుకున్న మలప్పురానికి చెందిన వ్యక్తి సెప్టెంబర్ 09న మరణిం చాడు. ఈ మరణం తర్వాత నిఫా ఉన్నట్లు తేలడంతో ఆరోగ్య మంత్రి నేతృత్వం లో అత్యున్నత సమావేశం జరిగింది. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన చర్యల్ని ప్రారంభించారు. కోజికోడ్ వైద్య కళాశాల నిఫాగా నిర్ధారించిన తర్వాత, పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) ఇవే ఫలితా లను వెల్లడించింది. శనివారం రాత్రి 16 కమిటీలను ఏర్పాటు చేశామని, 151 మందితో కాంటాక్ట్ లిస్ట్‌ని గుర్తించామని మంత్రి వెల్లడిం చారు. మరణించిన వ్యక్తి తన స్నేహితులతో కలిసి వివిధ ప్రాంతాలకు వెళ్లిన ట్లు గుర్తించారు. ఇతడితో సన్నిహితంగా మెలిగిన వారిలో ఐదుగురికి చిన్న పాటి జ్వరం, ఇతర లక్షణాలు కనుగొనబడ్డాయని, వీరిని ఐసోలేషన్‌లో ఉంచా మని మంత్రి చెప్పారు. అంతకుముందు జూలై 21న నిపా ఇన్ఫెక్షన్ కారణంగా ఒక బాలుడు మరణించాడు. ఇదే రాష్ట్రంలో తొలి కేసు. 2018, 2021 మరియు 2023లో కోజికోడ్ జిల్లాలో మరియు 2019లో ఎర్నాకుళం జిల్లాలో నిపా వ్యాప్తి నమోదైంది మరియు కోజికోడ్, వాయనాడ్, ఇడుక్కి, మలప్పురం మరియు ఎర్నాకులం జిల్లాల్లోని గబ్బిలాలలో నిపా వైరస్ యాంటీబాడీస్ ఉన్నట్లు గుర్తించబడింది.

## భార్యకాపురానికి రావడం లేదనే మనస్తాపంతో భర్త ఆత్మహత్య



**మియాపూర్:** మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. మియాపూర్ బస్సు బాడీ బిల్డింగ్ దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని రహీం(32) అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురి అయ్యి ఉరివేసుకున్నట్లు సమాచారం. వీరిద్దరిది ప్రేమ వివాహం అని తెలిపిన పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. తరచూ విధి మధ్య గొడవలు కావడంతో భార్య దూరంగా ఉంటుంది. రహీం శ్రీశైలం వాసి. శ్రీశైలంలో ఆటో డ్రైవర్ గా పని చేసేవాడు. అతడిపై స్థానిక పోలీస్ స్టేషన్లో 498 కేసు కూడా నడుస్తుంది.

## ప్యాసింజర్ రైలులో మంటలు..

**బీహార్:** బీహార్‌లో మరో రైలుకు ప్రమాదం తప్పింది. అకస్మాత్తుగా ప్యాసింజర్ రైలులో మంటలు చెలరేగాయి. దీంతో.. ఒక్కసారిగా గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ ఘటన కిషన్‌గంజ్ రైల్వే స్టేషన్‌కు 200 నుంచి 250 మీటర్ల దూరంలో ఉన్న ఫరింగోరా సమీపంలో జరిగింది. కిషన్‌గంజ్ నుండి సిలిగురికి వెళ్లే ప్యాసింజర్ రైలు ఇంజిన్ కంపార్ట్‌మెంట్‌లో మంటలు వచ్చాయి. ఈ ప్రమాదం.. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ క్రమంలో.. ఫరింగోరా సమీపంలో రైలును వెంటనే ఆపేశారు. అయితే.. ఆ రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు కిందకు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. కాగా.. ఈ అగ్నిప్రమాదం గురించి సమీపంలోని ప్రజలు రైల్వే పోలీసులకు, స్థానిక పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. దీంతో.. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరోవైపు.. ఎస్ఎస్‌బీ అధికారులు, సైనికులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడం ప్రారంభించారు.

## ప్రధాని రేసులో ఉంటే మద్దతిస్తామని ప్రతిపక్షం ఆఫర్ ఇచ్చింది..!

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు..!

**న్యూఢిల్లీ, (నినాదం న్యూస్) :** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధా నిగా రేసులో నిలిస్తే మద్దతు ఇస్తామంటూ ప్రతిపక్షం ఆఫర్ ఇచ్చిందని.. అయితే, తాను ఆ ఆఫర్‌ని తిరస్కరించానన్నారు. ప్రధానిమంత్రి కావడం తన ఆశయం కాదని చెప్పానన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన జర్నలిస్టుల అవార్డుల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఓ సంఘటన గుర్తుందని.. తాను ఎవరి పేరు చెప్పడం లేదన్నారు. మీకు ప్రధానమంత్రి కావాలని అనుకుంటే మద్దతిస్తామని చెప్పారన్నారు. తనకు మీరు నాకు ఎందుకు మద్దతు ఇవ్వాలి ? నేను ఎందుకు మీ మద్దతు తీసుకోవాలని ప్రశ్నించానన్నారు. పీఎం కావడం తన జీవితాశయం కాదని.. విశ్వాసానికి.. తన సంస్థకు విధేయుడినన్నారు. ఈ విషయంలో తాను రాజీపడనన్నారు. పదవి కంటే విశ్వాసం చాలా ముఖ్యమైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. రాజకీయాలతో పాటు జర్నలిజంలోనూ నైతిక విలువలు పాటించాలని గడ్కరీ సూచించారు. కమ్యూనిస్ట్ నేత ఏబీ బర్ధన్ ఆర్ఎస్ఎస్ వ్యతిరేకి అయినా.. ఆయనను గౌరవించాలని గడ్కరీ సూచించారు. నాగ్‌పూర్-విదర్భ ప్రాంతానికి చెందిన కీలక రాజకీయ నేతల్లో ఆయన ఒకరన్నారు. నిజాయితీ గల ప్రతిపక్షాన్ని గౌరవించాలని.. ఓ సీపీఐ నేతకు ఇదే విషయాన్ని చెప్పినట్లు గడ్కరీ తెలిపారు. నిజాయితీ లేని వ్యక్తికి గౌరవం అక్కర్లేదన్నారు. కామ్రేడ్ బర్ధన్ తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, ప్రస్తుతం రాజకీయాలతో పాటు జర్నలిజంలో అలాంటి వ్యక్తులు లేరని గడ్కరీ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక, శాసనసభ, మీడియా అనే నాలుగు స్తంభాలు నిజాయితీగా నడిచిన సమయంలోనే ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు.

## నిమజ్జన ఉత్సవాల్లో ఇబ్బందులు కలిగితే అధికారుల దృష్టికి తీసుకురండి : మంత్రి పొన్నం



**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మండప నిర్వాహకులు సాధ్యమైనంత వీలుగా వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసి సహకరించగల రన్నారు. నిమజ్జనం సమయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ మంగళ వారం హైదరాబాద్‌లో జరిగే గణేష్ నిమజ్జనం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎటువంటి అపోహలు దుష్ప్ర చారాలు నమ్మవద్దు.. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అందరం కలిసి గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామన్నారు. నిమజ్జన ఉత్సవాల్లో ఎక్కడైనా ఇబ్బందులు కలిగితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురా వాలన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్న విషయం తెలిసిందే. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా.. ప్రజా భవన్‌లో జరిగే ప్రజావాణిలో గల్ఫ్ బాధి తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన తెలిపారు. గల్ఫ్ కార్మిక కుటుంబాల పిల్లలకు గురుకులాల్లో సీట్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అయితే.. గల్ఫ్ కార్మికుల సమ స్యల పరిష్కారానికి పదేండ్లుగా కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. అయితే.. ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పందించి.. పార్టీ మేని ఫెస్టోల్లో సైతం అంశాన్ని చేర్చి గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు భరోసా ఇస్తామని పేర్కొన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ఏనాడు పట్టించుకోలేదు. అయితే.. ఎన్ఆర్ఐ పాలసీ పై తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులతో ఈనెల 17న సీఎం ప్రత్యేకంగా భేటీ కానుండడం ప్రాధాన్యం సంతరించకుంది.

# ఓజోన్ పొర రంధ్రాన్ని మూసేద్దామా ?



ముప్పైవ అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని 2024లో మనం జరుపుకుంటున్నాం. ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటుచేసింది. ప్రపంచ ఓజోన్ దినోత్సవం భూమిపై జీవించడానికి ఓజోన్ పొర చాలా అవసరమని మనకు గుర్తుచేస్తుంది. భవిష్యత్ తరాల కోసం దానిని రక్షించడానికి కొనసాగుతున్న వాతావరణ చర్య యొక్క అవసరాన్ని హైలైట్ చేస్తుంది. పర్యావరణ మార్పులపై ఓజోన్ పొర క్షీణతపై ప్రజలకు అవగాహన కల్పించడం, అన్ని దేశాల ప్రభుత్వాలు మాంట్రియల్ ప్రొటోకాల్‌ను మరింత సమర్థంగా అమలు చేసి 2050 సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కు ముందున్నస్థాయికి తేవడానికి చేయవలసిన చర్యలగురించి శాస్త్రవేత్తలు, పరిశ్రమల యజమానులు, సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహిస్తారు.

**ఓజోన్ పొర అంటే ?..** ఓజోన్ మన వాతావరణంలో చాలా చిన్న భాగాన్ని కలిగి ఉంది. అయితే దాని ఉనికి మానవ శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనది. చాలా వరకు ఓజోన్ భూఉపరితలం మీద 10 నుండి 40 కి.మీల మధ్య వాతావరణంలో ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాన్ని స్ట్రాటో ఆవరణ అని పిలుస్తారు. ఇది వాతావరణంలోని మొత్తం ఓజోన్‌లో 90% కలిగి ఉంటుంది. స్ట్రాటో ఆవరణలోని ఓజోన్ సూర్య కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహితకిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. ఈ ప్రయోజనకరమైన పాత్ర కారణంగా స్ట్రాటో ఆవరణ ఓజోన్ "మంచి" ఓజోన్‌గా పరిగణించబడుతుంది. దీనికి విరుద్ధంగా కాలుష్య కారకాల నుండి ఏర్పడిన భూమి యొక్క ఉపరితలం వద్ద అదనపు ఓజోన్‌ను "చెడు" ఓజోన్‌గా పరిగణిస్తారు ఎందుకంటే ఇది మానవులకు, మొక్కలు, జంతువులకు హానికరం.

**ఓజోన్ పొర క్షీణత అంటే ?...** ఓజోన్ పొర క్షీణత అంటే ఎగువ వాతావరణంలో ఉన్న ఓజోన్ పొర సన్నబడటమే. వాతావరణంలోని క్లోరిన్, బ్రోమిన్ పరమాణువులు ఓజోన్‌తో చర్య పొంది ఓజోన్ అణువులను నాశనం చేసినప్పుడు ఇది జరుగుతుంది. ఒక క్లోరిన్ ఒక లక్ష ఓజోన్ అణువులను నాశనం చేయగలదు. ఇది సృష్టించబడిన దానికంటే త్వరగా నాశనం అవుతుంది. కొన్ని సమ్మేళనాలు అధిక అతినీలలోహిత కాంతికి బహిర్గతం అయినప్పుడు క్లోరిన్ బ్రోమిన్‌లను విడుదల చేస్తాయి. ఇది ఓజోన్ పొర క్షీణతకు దోహదం చేస్తుంది. ఇటువంటి సమ్మేళనాలను ఓజోన్ క్షీణత పదార్థాలు అంటారు. మే 1985లో బ్రిటీష్ అంటార్కిటిక్ సర్వే కథనం యొక్క ఫలితాలను ప్రచురించిన తరువాత అంటార్కిటికాపై ఓజోన్ క్షీణత యొక్క దృగ్విషయాన్ని "ఓజోన్ రంధ్రం"గా సూచిస్తారు, ఈ పదబంధాన్ని నోబెల్ బహుమతి గ్రహీత షేర్‌వుడ్ రోలాండ్ మొదట ఆపాదించారు. ఓజోన్ రంధ్రం యొక్క ఉపగ్రహ చిత్రం పర్యావరణ ముప్పుకు ప్రపంచ చిహ్నంగా మారింది. ఇది మాంట్రియల్ ప్రోటోకాల్‌కు ప్రజల మద్దతును సమీకరించడంలో సహాయపడింది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని 1987లో ఓజోన్ పొర క్షీణతపై జరిపిన పరిశోధన సంస్థ (మాంట్రియల్ ప్రొటోకాల్) తెలిపింది. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాల నియంత్రణకు గాను రూపొందించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌పై ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 16 సెప్టెంబర్ 1987న సంతకాలు చేశాయి. ఆ తరువాత 16 సెప్టెంబర్ 1994న మరో సమావేశం జరిపి ఓజోన్ క్షీణతను అరికట్టాలని నిర్ణయించారు. మాంట్రియల్ ప్రొటోకాల్ సార్వత్రిక ఆమోదాన్ని సాధించడం ద్వారా ఇప్పటి వరకు అత్యంత విజయవంతమైన పర్యావరణ ఒప్పందాలలో ఒకటిగా విస్తృతంగా పరిగణించబడుతుంది. ఇది ఓజోన్ క్షీణించే పదార్థాలను దశలవారీగా తొలగించడానికి ప్రపంచాన్ని ఏకం చేసింది. దీని అమలు ఓజోన్ పొర యొక్క పునరుద్ధరణకు దారితీసింది. వాతావరణ మార్పులను తగ్గించడంలో గణనీయంగా దోహదపడింది. అంతర్జాతీయ దేశీయ ప్రయత్నాల కారణంగా 2065 నాటికి ఓజోన్ పొర పూర్తిగా కోలుకుంటుందని అంచనా.

**ఓజోన్ క్షీణతకు దారితీసేవి ?...** రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, ద్రావకాలు, డ్రై క్లీనింగ్ ఏజెంట్లు లలో ఉండే క్లోరోఫ్లోరో కార్బన్‌లు. అగ్నిమాపక యంత్రాలు, వాటి ద్రావకాలలో ఉన్న హాలోన్స్ , కార్బన్ టెట్రాక్లోరైడ్లు, హైడ్రోఫ్లోరోకార్బన్లు. సంసంజనాలు, ఏరోసోల్లులలో ఉండే మిథైల్ క్లోరోఫామ్ ఓజోన్ పొర క్షీణతకు దారితీసే రసాయనాలు. క్లోరోఫ్లోరో కార్బన్‌లు అత్యంత సమృద్ధిగా ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థం. రాకెట్‌లను నియంత్రించకుండా ప్రయోగించడం వల్ల ఓజోన్ పొర సిఎఫ్సిల కంటే చాలా ఎక్కువ క్షీణతకు దారి తీస్తున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇంకా ఔషధాలు, వ్యవసాయ పురుగుమందులతో పాటు వివిధ రసాయనిక పరిశ్రమల నుండి వచ్చే వాయువులు ఓజోన్ పొర మీద ప్రభావం చూపుతున్నాయి. ఓజోన్ పొర క్షీణతకు అగ్నిపర్వత విస్ఫోటనాలు కూడా కారణం. వీటిని నియంత్రించకపోతే 2050 నాటికి ఓజోన్ పొర భారీ నష్టానికి దారితీయవచ్చు.

**మన దేశం తీసుకుంటున్న చర్యలు:** మాంట్రియల్ ప్రోటోకాల్ అమలులో మన దేశం అగ్రగామిగా ఉంది. ప్రోటోకాల్ కింద షెడ్యూల్ కంటే ముందే సాధించబడిన నియంత్రిత పదార్థాల తగ్గింపు లక్ష్యాలను చేరుకుంది. ఇది ఓజోన్ పొరను రక్షించడమే కాకుండా వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ప్రపంచ ప్రయత్నాలకు గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది. మాంట్రియల్ ప్రోటోకాల్ ఫేజ్ అవుట్ షెడ్యూల్‌కు అనుగుణంగా 1 జనవరి 2010 నాటికి నియంత్రిత ఉపయోగాల కోసం భారతదేశం క్లోరోఫ్లోరోకార్బన్స్, కార్బన్ టెట్రాక్లోరైడ్, హాలోన్స్, మిథైల్ బ్రోమైడ్, మిథైల్ క్లోరోఫామ్‌లను దశలవారీగా తొలగించింది. ప్రస్తుతం మాంట్రియల్ ప్రోటోకాల్ యొక్క వేగవంతమైన షెడ్యూల్ ప్రకారం హైడ్రోక్లోరోఫ్లోరో కార్బన్‌లు దశలవారీగా తొలగించబడుతున్నాయి.

**పరిష్కారాలు:** ప్రతీ వ్యక్తి ఓజోన్ క్షీణతకు గురిచేసే కారకాలను నియంత్రణకు పాటుపడాలి. ప్రభుత్వాలు కూడా చట్ట వ్యతిరేకంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై ఉక్కుపాదం మోపాలి.

**- జనక మోహన రావు దుంగ**
**ఫోన్ 8247045230**

## వెల్లుల్లి కిలో రూ.500..! పచ్చిమిర్చి కిలో రూ120..

### భారీగా పెరిగి ధరలతో సామాన్యుల బెంబేలు..!

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ఇటీవల కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన 24రోజుల్లో ధరలు రెండింతలు పెరిగాయి. వెల్లుల్లి కిలో రూ.500కి ఎగిసింది. మరో వైపు మిర్చి కిలో రూ.120కి చేరింది. కొత్తిమీర, క్యాబేజీ, ఉల్లి, బెండకాయలు, అల్లం, బంగాళాదుంప, టమాట, దోసకాయ కూరగాయలు ధరలు భారీగానే పెరిగాయి. ధరల పెరుగుదలతో సామాన్యుడి జేబుపై భారీగానే ప్రభావం పడుతున్నది. ఇటీవల దేశవ్యాప్తంగా పలుప్రాంతాల్లో భారీ దంచికొట్టాయి. వరదలకు పంట చేలన్నీ నీటమునిగాయి. దీంతో కూరగాయలన్నీ పాడైపోతున్నాయి. దీంతో మార్కెట్‌లకు కూరగాయలు రావడం భారీగా తగ్గింది. దిగుబడి తక్కువగా ఉండడం.. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ధరలు భారీగా ఉన్నాయని గ్రేటర్ నోయిడాలోని సెక్టార్‌కు చెందిన వ్యాపారి సంజయ్ ఖాన్ తెలిపారు. కూరగాయల ధరలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు తక్కువగా కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. క్యాలీఫ్లవర్ రూ.200, పచ్చిమిర్చి రూ.120, బంగాళదుంప రూ.40, టమాటా రూ.50, దోసకాయ రూ.50, పొట్లకాయ రూ.40 చొప్పున విక్రయిస్తున్నట్లు వ్యాపారి పేర్కొన్నారు. అదే సమయంలో ఉల్లి రూ.60, బెండకాయ రూ.80, అల్లం రూ.160, బెండకాయ కిలో రూ.50 నుంచి 60 వరకు విక్రయిస్తున్నట్లు తుగ్లక్‌పూర్ కూరగాయల మార్కెట్ విక్రయదారు రమేశ్ పేర్కొన్నారు. ఘజియాబాద్ నుంచి తుగ్లక్‌పూర్ మార్కెట్‌కు కూరగయాలు తీసుకువస్తుంటారు. ప్రస్తుతం రవాణా తగ్గడంతో ధరలపై ప్రభావం చూపుతున్నది. ఎంత దూరం నుంచి కూరగాయలు వస్తాయో.. రవాణా ఖర్చు కూడా అంత ఎక్కువగా ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మూడు రోజుల కిందట కిలో వెల్లుల్లి ధర రూ.400 ఉండగా, ఆదివారం కిలో వెల్లుల్లి ధర రూ.500కి చేరింది. ఒకేరోజు రూ.100 పెరిగింది. క్యాలీఫ్లవర్ మూడు రోజుల కిందట కిలో రూ.150 పలికింది. ఆదివారం కిలో రూ.200కి చేరింది. అలాగే మిగతా కూరగాయల మూడురోజుల్లోనే భారీగా పెరిగాయి. దీంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.

# బీజేపీ గెలిస్తే సీఎం పదవి అడుగుతా

### బీజేపీ నేత, హర్యానా మంత్రి అనిల్ విజ్



**హర్యానా:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ భావిస్తుంటే, ఈ సారి ఎలాగైనా బీజేపీ అడ్డుకుని అధికారంలోకి రావాలని కాంగ్రెస్ భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో అందరి దృష్టి హర్యానా ఎన్నికలపై కేంద్రీకృతమైంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం బీజేపీ నేత, హర్యానా మంత్రి అనిల్ విజ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ గెలిస్తే రాష్ట్రంలో అత్యున్నత పదవి కోసం బరిలోకి దిగుతానని, సీఎం పదవి గురించి చాలా మంది ప్రజల నుంచి ఒత్తిడి ఉందని ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. తనకు అవకాశం ఇస్తే హర్యానాను మారస్తానని పేర్కొన్నారు. అనిల్ విజ్ హర్యానా బీజేపీలో అగ్ర నాయకుడిగా ఉన్నారు. గతంలో రెండు సార్లు సీఎం పీఠానికి దూరమయ్యారు. ఒకసారి మనోహర్ లాల్ కట్టర్ రూపంలో, రెండోసారి నయాబ్ సింగ్ సైనీ రూపంలో విజ్ ఆశలు ఫలించలేదు. 2014 ఎన్నికల్లో బీజేపీ గెలిచిన తర్వాత సీఎం పదవి రేసులో అనిల్ విజ్ ముందున్నారు. అయితే, అనూహ్యంగా బీజేపీ అధిష్టానం మనోహర్ లాల్ కట్టర్‌ని సీఎంగా ఎన్నుకుంది. కట్టర్, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకి అత్యంత సన్నిహితుడు. కట్టర్‌ని సీఎం చేసి, అనిల్ విజ్‌కి రాష్ట్ర హెూంమంత్రి పదవిని కట్టబెట్టారు. ఈ ఏడాది కట్టర్ సీఎం పదవి నుంచి దిగిపోయిన తర్వాత ముఖ్యమంత్రి పదవి లభిస్తుందని అంతా అనుకున్నప్పటికీ, నాయాబ్ సింగ్ సైనీకి బీజేపీ అవకాశం కల్పించింది. అక్టోబర్ 5న హర్యానా అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 08న ఓట్ల లెక్కింపు ఉండనుంది. ఈసారి అంబాలా కంటోన్మెంట్ నుంచి అనిల్ విజ్ బరిలోకి దిగుతున్నారు.

### వినాయక చవితి హిందూ సంఘటనా శక్తి

# సామాజిక, ఆర్థిక విప్లవం

దశాబ్దాలుగా వినాయక చవితి పండుగ అన్ని వర్గాల వారు దేశవ్యాప్తంగా జరుపుకునే హిందువుల పర్వదినాల్లో ప్రముఖమైంది..

★వినాయక చవితి చరిత్ర★

17 'శతాబ్దంలో "చత్రపతి శివాజీ "వినాయక చవితిని బహిరంగ ప్రదేశాల్లో జరిపారు. మరాఠా ప్రజలపై మొఘల్ రాజులదాష్టికాలకువ్యతిరేకంగా ప్రజలను కూడగట్టారు. దేశ స్వతంత్ర కాంక్షను రగిలించడం కోసం బ్రిటిష్ బానిసత్వానికి వ్యతిరేకంగా యువతను ఏకం చేసేందుకు 1893లో మహారాష్ట్ర పూణే కేంద్రంగా సర్వ జనైక్య గణేశ్ ఉత్సవాలు జరిగాయి. ఈ వేడుకల్లో కుల 'మతాలకు అతీతంగా అందరు పాల్గొన్నారు.

★గణేష్ ఉత్సవాలు _జాతీయ స్థాయి గుర్తింపు★

లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవానికి జాతీయస్థాయి గుర్తింపు తేవడంలో కీలకపాత్ర పోషించారు. క్రమేణా వినాయక నవరాత్రులు మహారాష్ట్ర సరిహద్దులు దాటి దేశమంతటా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

★తిలక్ పిలుపు _హైదరాబాదులో వినాయకుని వేడుకలు★ ★ తిలక్ పిలుపుతో హైదరాబాదులో వినాయకుని వేడుకలు సిటీ పాత బస్తీ శాలిబండ దగ్గర ఉన్న గుణ వర్ధక్ సంస్థను 1895' ఉగాది రోజున స్థాపించారు. గుణ వర్ధక్ సంస్థ వినాయక ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించింది.

హైదరాబాదులో 1980సం" తర్వాత గణేష్ ఉత్సవాలు

భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగింది. గణేష్ చతుర్థి నవరాత్రి పర్వదినాలలో తొమ్మిది రోజులపాటు మహాగణపతిని పూజించడం. భారతదేశంలో తరతరాలుగా వస్తున్న అద్భుతమైన ఆధ్యాత్మిక ఉత్సవం.లక్షలాది కుటుంబాల్లో సంతోషాలు, సంబరాలు తీసుకొస్తుంది.వ్యక్తుల్లో ఆధ్యాత్మికత' సమర్పణ భావం' దాన గుణం' భక్తి భావాన్ని ప్రకటించడానికి వినాయక చవితి వేదికగా నిలవడం విశేషం.

★వినాయక చవితి _ ఆర్థిక విప్లవం★

వినాయక చవితి పండగ ఆర్థిక వ్యవస్థలో విభిన్న ఆర్థిక కార్య కలాపాలకు ఊతంగా నిలిచిందని చెప్పవచ్చు.ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి 'ఉత్పత్తి వినియోగం' పంపిణీ కార్యక్రమాలకు ఉద్దీపనంగా నిలిచిన ఓ ఆర్థిక విప్లవం అని ఎలాంటి సందేహం లేకుండా చెప్పొచ్చు. ఏటికాయేడు భారీగా వ్యాపారం జరిగే ఈ పండగకు..ఈసారి దేశవ్యాప్తంగా ఎంత మొత్తంలో బిజినెస్ జరుగుతుందో తెలుసా..? అక్షరాలా లక్ష కోట్ల రూపాయలని ఓ అంచనా. ఇంత భారీ వ్యాపారం జరిగే ఈ పండగ యొక్క ప్రత్యేకతలే కాదు.. విమర్శలు చేసేవారికి కూడా సమాధానం ఇప్పుడు తెలుసుకుందాం..

★వినాయక చవితి సామాజిక ఉత్సవం★

స్వాతంత్ర్య సాధనలో భాగంగా బాలగంగాధర్ తిలక్ వినాయక నవరాత్రులను సామూహిక' సామాజిక ఉత్సవంగా జరిపే విధంగా రూపకల్పన చేసారు. అన్ని వయసుల వారు అన్ని కులాల వారు అన్ని వర్గాల వారు సామూహికంగా పాల్గొనే జాతీయ పండుగ.నాటి నుంచి నేటికీ కొనసాగుతోన్న ఈవేడుకలను సరిగ్గా పరిశీలిస్తే.. దాని వెనుక సమాజహితం సంఘటనా శక్తి ' సామాజిక' సమరసత భక్తి భావం కళ్లకు కడుతుంది. గణేష్ ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలుభాగస్వాములు అవుతున్నారు. ప్రజలు వివిధ వస్తువులు సేవల ఉత్పత్తుల్లో పాల్గొంటున్నారు . వస్తువుల ఉత్పత్తులుసేవలు కొనుగోలు రావాణా ' సంగీతం ' విద్దీకరణ ' కూరగాయలు వినాయక మంటపాల నిర్మాణం' అలంకరణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. దేశ జాతీయ ' సాంస్కృతిక ' వారసత్వ పండుగల్లో బడుగు 'బలహీన వర్గాలు వారు 'వనవాసీలు' మహిళలు 'ఏదో ఒక ఆర్థిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

ఆర్థిక కార్యక్రమాలైన పెట్టుబడి 'ఉత్పత్తి' వినియోగం 'పంపిణీ అనే రంగాల్లో పాలుపంచుకుంటున్నారు. కాబట్టి ఈ పండుగ ★సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి★

(Inclusive Development Model)

నమూనాకు ఒక ఉదాహరణగా పేర్కొవచ్చు.

★ప్రత్యక్ష 'పరోక్ష ఉపాధి కల్పన★ వేల కుటుంబాలకు ప్రత్యక్ష 'పరోక్ష ఉపాది దొరుకుతుంది. ఆదాయాలు పెరిగి కొనుగోలు శక్తి జీవన ప్రమాణాలు పెరుగుతాయి.

★కులవృత్తుల మనుగడ★

ఎన్నో కులవృత్తులు సజీవంగా మనుగడ సాగిస్తుండటంలో.వినాయక చవితి పర్వదినానికి ప్రత్యక్ష పాత్ర ఉంది. రకరకాల పనులు చేసుకునే వారికి ఈ చవితి సిరి సంపదలను తీసుకొస్తుంది.

★విగ్రహాల తయారీ ఉపాధి కల్పన★

ప్రతి కుటుంబంలో 3-15 మంది విగ్రహాల తయారిలో కార్మికులుగా పనిచేస్తున్నారు. కొన్ని లక్షల మంది కార్మికులు 6 నుండి 10 నెలల పాటు ఉపాధి పొందుతున్నారు.ఎక్కువ మంది కార్మికులు వంశ పారంపర్యంగా విగ్రహాల తయారీలో కొనసాగుతున్నారు.

విగ్రహాలు వాటి డిజైన్ చేసే వారు, వారి సహాయకులు, రంగులు అమ్మేవారు, వాటిని వేసేవారు, మంటపాలు వేసే మేదరులు, మట్టిని అందించే కుమ్మరులకు పని దొరుకుతుంది. వీరితో పాటు.. పందిళ్ళు వేసేవారు, సన్నాయి, బ్యాండ్ మేళం వారికి, , బట్టలు కుట్టే వారికి పని లభిస్తుంది.వినాయక చవితి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి వినియోగం ఆదాయ సృష్టికి దోహదపడుతుంది.

★ఉద్యాన వన పంటలకు డిమాండ్ ఏర్పడుతుంది★

దేవుడి అలంకరణకు పూలు కావాలి కాబట్టి.. ఉద్యానవన పంటలకు డిమాండ్ ఏర్పడుతుంది. ఉద్యానవన పంటలు పండించే రైతులకు ఈ కాలంలో మంచి వ్యాపారం జరిగి వారికి ఆదాయం చేకూరుతుంది. అలాగే పూలు అమ్మేవాళ్ళు పూల దండలు అల్లేవారు, పూలతో అలంకరణ చేసే వారికి డిమాండ్ ఉంటుంది. ప్రతీ మంటపంతో పాటు.. దాని ముందు వేసే రకరకాల విద్యుత్ దీపాల అలంకరణలు కొత్త శోభను తీసుకొస్తుంది.

★సన్నకారు రైతులకు ఆదాయం★

ఆయా వ్యాపారాలు చేసే వారికి ఈ సీజన్ మంచి గిరాకీ ఇస్తుంది. అలాగే కొబ్బరికాయలు, రకరకాల పళ్లు, పూజచేసే పత్రి, మామిడాకులు.. ఇలా వీటన్నింటీని పండించే సన్నకారు రైతులకు ఇదో మంచి సీజన్. సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరా ఏర్పడుతుంది.వారి ఆదాయాలు పెరుగుతాయి.

★సాంస్కృతిక కళా ప్రదర్శనల పరిరక్షణ★

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతీ మంటపం దగ్గర.. రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. హరికథలు, బుర్రకథలు, నాటకాలు, ప్రవచనాలు, సంగీత కచేరీలు, ఆర్కెస్ట్రాలు, కోలాటాలు, తోలు బొమ్మలాటలు.. ఇలా రకరకాల వృత్తులు, కళాకారులకు.. వారి వృత్తి కౌశలాన్ని పెంపొందించకునే అవకాశం కల్పిస్తుంది. చవితి వివిధ వర్గాల్లో సంబరాలు తీసుకొస్తుంది. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో సాంస్కృతిక' కళా ప్రదర్శనలు ఇచ్చే కళాకారులను ముందుగానే బుక్ చేసుకుని వారి కళా ప్రదర్శనలను పరిరక్షించడానికి వినాయక ఉత్సవాలు వేదికలుగా నిలవడం గమనారం.

★సామూహిక భోజనాలు సామాజిక సామరస్యత★

దాదాపు ప్రతీ వినాయక మంటపంలో.అన్న సంతర్పణ జరుగుతుంది. భక్తులంతా కలిసి సాముహిక భోజనాలు చేస్తారు. సమాజంలో సమిష్టి భావన బలపడి సామరస్యత పెరుగుతుంది. ఈ పండుగ సమయంలో వంట మనుషులకు, వారి సహాయకులకు, టెంట్ హౌజ్ లకు భలే గిట్టుబాటవుతుంది.

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వినాయక చవితిని జాతీయ పండుగగా గుర్తించి ఉత్సవాలను ప్రోత్సాహించాలి. విగ్రహల తయారులో కుమ్మరులకు హక్కులు కల్పించాలి. కుమ్మరులను ఆర్థికంగా ప్రోత్సాహం అందించాలి. సహజమైన రంగులు వాడే విధంగా చర్యలు తీసుకోవాలి.


మట్టి వినాయకులను ప్రోత్సహించాలి . పర్యావరణాన్ని పరిరక్షించాలి

వినాయక చవితి పండుగల తోపాటు అన్ని పండుగలను పర్యావరణంకు హాని జరుగకుండా జరుపుకునేల చర్యలు తీసుకోవాలి. డి.జె'లు శబ్ద కాలుష్యం జరిపే వాటిని నిషేధించాలి. పండుగంటే సంతోషం కలిగించేది. పండుగల ద్వారా హాని జరుగరాదు. ప్రతి పండుగను గౌరవించాలి. మానవత్వం వెల్లివిరిసేల పండుగలను జరుపుకోవాలి.

– నేదునూరి కనకయ్య, రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం

### భూగోళ ప్రాణికోటి

# పరిరక్షణలో ఓజోన్ గొడుగు !



(16 సెప్టెంబర్ 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం' సందర్భంగా)

పర్యావరణంలోని స్ట్రాటోవరణంలో (15-35 కిమీ దూరాన) సహజ రసాయన ప్రక్రియల్లో ఏర్పడిన ఓజోన్ పొర గొడుగులా పని చేస్తూ, సూర్యకాంతిలోని ప్రమాదకర అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకొని ప్రాణులకు ప్రయోజనకరమైన సూర్యరశ్మిని భూఉపరితలంపై పడేలా పనిచేయడంతో మానవాళితో పాటు సకల జీవకోటి కూడా పరిరక్షించబడుటకు సదవకాశం లభించింది. ఆధునిక శాస్త్రసాంకేతిక ప్రగతి పరుగుల్లో మునిగి తేలుతున్న నవ్య మానవాళి స్వల్పకాలిక ప్రయోజనాల వలలో చిక్కి అనాలోచితంగా/స్వార్థపూరితంగా చేపట్టిన కార్యాలతో ఓజోన్ పొర క్రమంగా తరుగుతున్నట్లు 1970ల్లోనే శాస్త్రజ్ఞులు గమనించారు. ఓజోన్ పొర తరిగితే ప్రాణికోటి ఆరోగ్యకర మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని తెలుసుకోవాలి. సూర్యరశ్మి లేకుండా జీవరాసుల మనుగడ ఉండదు. కాని సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాలు భూమిని చేరితే వృక్షజంతు జీవులు పలు తీవ్ర అనారోగ్యాల బారినపడి మనుగడ సాగించడం కష్టం అవుతుంది. త్రిపరమాణుక ఆక్సిజన్ అణువును (03) ఓజోన్ అంటాం.

అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం-2024:

ఓజోన్ పొర పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుబించాలని పిలుపునిచ్చిన మాన్‌ట్రేయల్ ప్రోటోకాల్ 16 సెప్టెంబర్ 1987న తీర్మానించింది. ఈ చారిత్రక నిర్ణయానికి గుర్తుగా 1994లో ఐరాస నిర్ణయం ఆధారంగా ప్రతి ఏట 16 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం' పాటించడం ప్రారంభించారు. 'మాన్‌ట్రియేల్ ప్రోటోకాల్ : అడ్వాన్సింగ్ క్లైమేట్ ఆక్షన్' అనే థీమ్‌తో 2024లో ప్రపంచ దేశాలు ఓజోన్ పొరను పరిరక్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఓజోన్ పొర కారణంగా భూగ్రహంపై సమస్త జీవరాసుల మనుగడ సాధ్యం కావడంతో పాటు జీవ వైవిధ్య పరిరక్షణ కూడా జరుగుతుందని గమనించాలి. ఓజోన్ పొర పలుచబడడం వల్ల పలు తీవ్ర అనారోగ్య సమస్యలు, జీవావరణ వ్యవస్థకు భంగం వాటిల్లడం, వాతావరణ ప్రతికూల మార్పులకు ఆజ్యం పోయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

ఓజోన్ పొర పలుచబడటానికి ప్రధాన కారణమైన రసాయనాలు:

ద్విపరమాణుక ఆక్సిజన్ అణువు (02) ప్రాణవాయువుగా ఉపయోగపడుతున్నది. నవజాత ఆక్సిజన్ పరమాణువుకు (0) స్వయం ప్రతిపత్తి, మనుగడ ఉండదని తెలుసుకోవాలి. ద్విపరమాణుక ఆక్సిజన్ (02), త్రిపరమాణుక ఓజోన్ (03)లను విభిన్న ఆక్సిజన్ రూపాంతరాలుగా గుర్తించాలి. ఓజోన్ పొర పలుచబడటానికి దాదాపు 100కు పైగా మానవ నిర్మిత రసాయనాలు కారణమని నిపుణులు తేల్చారు. కార్బన్ పరమాణువులతో ఫ్లోరిన్, క్లోరిన్, బ్రోమిన్, ఐయోడిన్ పరమాణువులు కలిసినపుడు ఏర్పడే రసాయనాలను హాలో కార్బన్స్ అంటాం. హాలో కార్బన్లకు ఓజోన్ పొరను తగ్గించే ధర్మం ఉంటుంది. మీథైల్ బ్రోమైడ్, మీథైల్ క్లోరోఫామ్, కార్బన్ టెట్రాక్లోరైడ్, హాలోన్స్, క్లోరోఫ్లోరో కార్బన్లు (సియఫ్‌సిలు), హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్లు (హెచ్‌సియఫ్‌సిలు) మొదలగు పలు మ్యాన్-మేడ్ రసాయనాల వల్ల ఓజోన్ పొరకు ప్రమాదం ఏర్పడుతున్నది. రిఫ్రిజిరేషన్, ఏయిర్ కండీషనర్లు, ద్రావణులు, ప్రొపెల్లెంట్స్, ఫోమ్-బ్లోయింగ్ ఏజంట్ల తయారీలో వాడబడే రసాయనాలతో ఓజోన్ పొర పలుచబడటంతో పాటు కొన్ని ప్రాంతాల్లో చిల్లులు (ఓజోన్ హోల్) పడ్డట్లు గమనించారు. ఓజోన్ పొర పలుచబడినపుడు అతినీలలోహిత కిరణాలు భూమిపై చేరి మానవాళికే కాకుండా జంతువులకు చర్మ కాన్సర్, కాటరాక్ట్ లాంటి పలు అనారోగ్యాలు కలుగుతాయి. ఈ ప్రమాదకర కిరణాలు హరిత క్షేత్రాలపై పడినపుడు పంటలకు హాని, పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుంది.

ఓజోన్ పొర పరిరక్షణకు ప్రపంచ దేశాల ప్రతినలు:

ఓజోన్ పొర పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలనే సదుద్దేశంతో 22 మార్చి 1985న 28 దేశాలు 'వియన్నా కన్వెన్షన్' తీర్మానంపై సంతకాలు చేశారు. వియన్నా కన్వెన్షన్ పునాదిగా చేసుకొని 16 సెప్టెంబర్ 1987న ఓజోన్ పొరకు ప్రమాదకరంగా మారిన రసాయనాల ఉత్పత్తిని ప్రణాళికాబద్ధంగా, దశల వారీగా తగ్గించడానికి అంగీకరించిన ప్రపంచదేశాలు 'మాన్‌ట్రేయిల్ ప్రోటోకాల్'ను ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు ఓజోన్ పొరకు కారణమైన ప్రమాదకర రసాయనాల వాడకాన్ని క్రమంగా తగ్గించడం ప్రారంభించారు. ఓజోన్ పొర మనుగడకు అత్యంత ప్రమాదకరంగా మారిన సియఫ్‌సిలు, హాలోన్స్ తయారీ, వాడకాన్ని తొలి దశలో తగ్గించుటకు చర్యలు తీసుకుంటున్నారు. రెండవ దశలో హెచ్‌సియఫ్‌సిల వాడకాన్ని తగ్గించడానికి 1992లో నిర్ణయం తీసుకున్నారు. ఓజోన్ గొడుగుకు ప్రమాదకరంగా మారిన రసాయనాలను అభివృద్ధి చెందిన దేశాలు 2030 వరకు, అభివృద్ధి చెందుతున్న దేశాలు 2040 వరకు పూర్తిగా తగ్గించాలనే లక్ష్యం ఏర్పాటు చేశారు. ఈ దిశలో మాన్‌ట్రేయిల్ ప్రోటోకాల్ ప్రగతిని అధ్యయనం చేసి, హెచ్‌సియఫ్‌సిలను తగ్గించాలనే గట్టి సంకల్పాన్ని వ్యక్తం చేశారు. 15 అక్టోబర్ 2016న కిగాలీ, ర్వండాలో జరిగిన సమావేశంలో హెచ్‌యఫ్‌సిలను తగ్గించాలనిఏకగ్రీవంగ అంగీకరించారు. మాన్‌ట్రేయిల్ ఒప్పందం జరిగి మూడున్నర దశాబ్దాలు అవుతున్న వేళ ఓజోన్ పొర పరిరక్షణకు మరింత పట్టుదలతో చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ అంతర్జాతీయ ఒప్పందాలతో 99 శాతం ప్రమాదకర రసాయనాల ఉత్పత్తిని కట్టడి చేయగలగడం హర్షదాయకం. ఇలాగే దేశాలన్నీ కఠిన చర్యలు తీసుకున్నపుడు తరిగిన ఓజోన్ పొర తిరిగి ఏర్పడడం, జీవుల ప్రశాంత మనుగడకు బాటలు పడతాయి.

అత్యంత తెలివైన మానవుడు తన గోతిని తానే తవ్వుకోవద్దని, బతికితేనే ప్రగతి అని మరిచి పోవడం, మన నిర్లక్ష్యమే మన మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని గుణపాఠం తెచ్చుకోవాలి. ఎవరు నిలబడిన కొమ్మను వారే నరుక్కోవడం ఆత్మహత్యాసదృశం అవుతుంది. ఓజోన్ పొరను రక్షించుకుంటూ, మనం బతుకుతూ సకల ప్రాణికోటికి జీవితాన్ని ప్రసాదిద్దాం, పర్యావరణానికి పట్టం కడదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఒకేరోజు పలు కార్యక్రమాలు

**నిమజ్జనం సజావుగా సాగేలా చర్యలు పటిష్ఠంట బందోబస్తు ఏర్పాటు చేసామన్న సిపి**

హైదరాబాద్:
వినాయక చవితి సందర్భంగా హైదరాబాద్‌లో గణపతి నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 25వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఒకేరోజు మూడు కార్యక్రమలు ఉన్నందున పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజే విమోజన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లో బిజెపి సమావేశం, ఉదయం, పబ్లిక్ గార్డెన్స్‌లో సిఎం జెండావందనం ఉంటుందన్నారు. అలాగే పాతబస్తీలో మిలాద్ నబీ ఉరేగింపు ఉందని అన్నారు. దీంతో నిమజ్జనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్నారు. గణెలిశ్ పండగ సందర్భంగా నగరవ్యాప్తంగా భారీఎత్తున స్వామివారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. చిన్నపెద్ద విగ్రహాలు కలిపి మొత్తం లక్షల్లో ఉండే అవకాశం ఉంది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గణెలిశ్ నిమజ్జనం సందర్భంగా ఘర్షణలు, ప్రాణనష్టం, ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర సీపీ సీవీ ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు. సిటీ నుంచి 15వేల మంది సిబ్బంది, బయట నుంచి మరో 10వేల ఫోర్స్ రంగంలోకి దిగి భద్రతను పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు.

# గత ప్రభుత్వ హయాంలో వైద్యరంగం నిర్వీర్యం

**వ్యవస్థలను దెబ్బతీసిన జగన్ సర్కార్**
**అప్పులు పెట్టి వెళ్లారన్న మంత్రి సత్యకుమార్**

రాజమండ్రి :
గత ప్రభుత్వ హయాంలో వైద్యరంగం నిర్వీర్యం అయ్యిందని, జగన్ సర్కార్ వ్యవస్థలను దెబ్బతీసిందని, అప్పులు పెట్టి వెళ్లారని మంత్రి సత్యకుమార్ అన్నారు. గత ప్రభుత్వంలో రూ.8,840 కోట్లు వైద్య కళాశాల నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉందని... కానీ రూ.2120 కోట్లు మాత్రమే ఖర్చు చేరాని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. దాంట్లో కూడా 700 కోట్లు బకాయిలు పడ్డారని తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో సీట్లు అడ్డుకున్నారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కళాశాల నిర్మాణం కాకుండా, వసతులు లేకుండా ఎలా ప్రారంభించాలని ప్రశ్నించారు. వైద్యవిద్య అందించాలంటే ప్రమాణాలుంటాయని.. అవి పాటించకుండా చేస్తే ప్రజల ప్రాణాలతో ఆడుకున్నట్టే అని అన్నారు. వైద్య విద్య కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు దీనిపై అవగాహన చేసుకోవాలని సూచించారు.

# కోరికలకు కళ్లెం వేయాలి!

కోరికలే అనర్థానికి హేతవురు. అది కావాలి..ఇది కావాలి అని అనవసరమైన కోర్కెలతో మనిషి జీవితాన్ని నరకప్రాయం చేసుకుంటున్నాడు. ఉన్నంతలో బతకడం అవసరం. అందుకే పెద్దలు గొంగడి ఉన్నంత కాలు చాపుకోవాలని అంటారు. అంటే మన స్థోమతకు తగ్గ ఆలోచనలు మాత్రమే చేయాలి. కోరకిలను అదుపులో పెట్టుకోవాలి. వాటికి కళ్లెం వేయాలి. యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమైపోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రిహస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేవీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.



## ఎండుతున్న పంట పొలాలు

- నీరు అందక ఈసారి పంట చేతికందడం కష్టమే
- ఖానాపురం గ్రామ రైతుల ఆవేదన



**కోదాడ(అనంతగిరి), సెప్టెంబర్ 14(నినాదం న్యూస్):** నడిగూడెం మండలం కాగితారామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలవకు గండిపడడంతో అధికారులు ప్రధాన కాల్వ నీటిని నిలిపివేశారు. సాగర్ నీరు అందకపోవడంతో పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని, ఈసారి పంట చేతికి వస్తుందో రాధమోనని ఆందోళన చెందుతున్నామని ఖానాపురం రైతుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 50/39లో గల సుమారు 45 ఎకరాలు పంట పొలాలు పూర్తిగా నీరు అందకపోవడంతో ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. చివర భూములు కావడంతో కాల్వ ప్రవహించిన నీటి ప్రవాహం తక్కువగా ఉంటే ఈ భూములకి నీరు అందకుండా పోయేది. ప్రస్తుతం అసలు నీటిని అధికారులు నిలిపివేయడంతో, పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి గండిని త్వరితగతిన పూడ్చి నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేస్తేనే మా పంటలు బతుకుతా అంటూ రైతులు వేడుకుంటున్నారు.

## లారీ ఢీకొని బాలుడు మృతి



**తుంగతుర్తి,సెప్టెంబర్ 15(నినాదం న్యూస్):** లారీ ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణానికి చెందిన నసీమా అషబ్ దంపతుల కుమారుడు మహమ్మద్ అబు బాకర్ (7) సెలవులలో తన అమ్మమ్మ ఊరు ఫణిగిరి గ్రామానికి వచ్చాడు.కిరాణం షాప్ వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా సూర్యాపేట నుండి జనగాం వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడు తాత యాకు పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటివరకు కళ్ళముందే ఉన్న కుమారుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.

## అన్నదానాలు పుణ్యకార్యాలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 14 (నినాదం న్యూస్):** అన్నదానాలు పుణ్యకార్యాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లోక కళ్యాణం కోసం జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు ,ఖానాపురం మాజీ సర్పంచ్ గింజపల్లి రఘు, నాయకులు పాల్గొన్నారు.

## అభయ్ పాటిల్‌కు ఘన స్వాగతం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్ సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావడంతో ఆదివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర రావు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## 14వ వార్డులో అన్నదానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(నినాదం న్యూస్)** జిల్లా కేంద్రంలోని 14వ వార్డు స్నేహ నగర్ కాలని ఉత్సవ కమిటీ సభ్యులు బాలగాని కాటమయ్య , ఉపేంద్ర,పర్వతం, వీరాచారి, విజయలక్ష్మి, తోట విమల్ కుమార్, సంతోషి, శ్రీకాంత్, ఉదయశ్రీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలను చేశారు. అన్నదానం మహా దానమని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## బొజ్జ గణపయ్యకు ఘనమైన పూజలు



**కొల్చారం సెప్టెంబర్ 15( నినాదం న్యూస్)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని శ్రీ హనుమాన్ గణేష్ మండలి ఆలయంలో తొమ్మిదవ రోజు పురస్కరించుకొని బొజ్జ గణపయ్యను భక్తిశ్రద్ధలతో చౌరి గారి నాగభూషణం సతి సమేతంగా కుమారునితో కలిసి పూజ చేశారు. పురోహితుని మంత్రోచ్చారణలతో విఘ్నరాజ వినాయకునికి ప్రత్యేక పూజా విధులు నిర్వహించి, ప్రజల విఘ్నాలు తొలగి, శుభం కలగాలని, సుఖశాంతులతో జీవించాలని కోరారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వినాయక నవరాత్రి వేడుకల్లో ప్రముఖులు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి నవరాత్రి వేడుకలకు మాజీ మంత్రులు, హరీష్ రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎరోళ్ళ శ్రీనివాస్, నందికంటి శ్రీధర్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి నవరాత్రి వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులను శంబిపూర్ రాజు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి ప్రజలందరూ చల్లగా ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### వినాయక నవరాత్రి వేడుకల్లో బాలనగర్ ఏసిపి, జీడిమెట్ల సిఐ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** సుభాష్ నగర్ డివిజన్ మోడీ అపార్ట్మెంట్స్‌లో శ్రీనివాస కళ్యాణము తిరుమల తిరుపతి వేద పండితులచే జరిపించారు. వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గణేష్ మండపం వద్ద జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బాలానగర్ ఏసిపి హనుమంతరావు, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్సై హరీష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకలలో మోడీ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, బిజెపి నాయకులు ఎమ్మెస్ వాసు, టిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు వీరబాబు, పివి భాస్కర్ రెడ్డి, మహేష్, రాజు, అనిల్, అలీ, రాజా రెడ్డి, బొలిశెట్టి దుర్గారావు, మహేందర్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### వినాయక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని ఇందిరమ్మ కాలనీలో వివిధ గణేష్ మండపాలను భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాలను ఆరంభించారు. అనతరం వారు మాట్లాడుతూ నవరాత్రులు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రశాం త వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ ఎస్ నాయకులు కామేశ్వరరావు, భూషణ్, లక్ష్మణ్, ప్రభాకర్, విక్రమ్, ఎల్లయ్య, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వారంలో నీటి సరఫరా పునరుద్ధరణ

- అత్యవసర పరిస్థితిగా గుర్తించే పనులు వేగవంతం
- నష్టపోయిన రైతులకు త్వరలో పరిహారం చెల్లిస్తాం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్



**కోదాడ ( నడిగూడెం), సెప్టెంబర్ 14 (నినాదం న్యూస్):** సాగర్ ఆయకట్టు పరిధిలో సాగవుతున్న పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండనివ్వమని, రైతాంగం నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశ్య మని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ నలమాద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు చివరిలో, ఈ నెల మొదటి వారంలో కురిసిన వర్షాలకు తోడు వచ్చిన వరదలకు మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామం వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువ 132, 133.5 కిలో మీటర్ల ప్రాంతంలో పడిన గండి మరమ్మతు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారీ నుంచి అతి భారీగా కురిసిన వర్షాలకు జిల్లాలోని కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, ఇది ప్రకృతి వైపరీత్యమని, ఈ విపత్తు రాష్ట్రానికి జరిగిన నష్టం వెయ్యి కోట్లకు పైగా నష్టం ఏర్పడిందన్నారు. నష్టం వివరాలను కేంద్రానికి నివేదించి సహాయం కోరామన్నారు. కేంద్ర సహాయం కోసం ఎదురు చూడకుండానే నష్టం నివారణ చర్యలు చేపట్టామన్నారు. విపత్తు సంభవించిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టితో పాటు అందరం క్షేత్రస్థాయిలో పర్యటించి నివారణ చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. కేఆర్సీపురం వద్ద గండి పడిన సాగర్ ఎడమ కాలువను నెల రోజుల్లో పునరుద్ధరిస్తామన్నారు. రేయింబవళ్లు పని చేసేందుకు ఏజెన్సీ ముందుకు వచ్చిందని ఇది అత్యవసర పరిస్థితిగా గుర్తించినందుకే పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాత్రుళ్ళు పనులకు ఆటంకం ఏర్పడకుండా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు నష్ట పోకూడదనే సంఘటన జరిగాక రెండోసారి నేను ఇక్కడికి రావడం జరిగిందని పంటనష్టం జరగకూడదన్న భావంతోటే స్వయంగా వచ్చి పనులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల చెరువులు కాలువలకు గండ్లు పడ్డాయాని కొన్ని చోట్ల పంప్ హౌజ్ లు ముంపునకు గురయ్యాయని వాటి పునరుద్ధరణకు నిధులు మంజూరు చేస్తామన్నారు. వరదలతో నష్టపోయిన పంటలకు తగిన పరిహారం చెల్లిస్తామన్నారు. వరదల్లో ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం అందజేసినట్లు తెలిపారు. వరద ప్రభావంతో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవర్, రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, పిసిసి డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, నడిగూడెం, మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, మోతె మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నళిని, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విల్లా వినాయకుడి లడ్డూ వేలం

- రూ. 4.21 లక్షలు పలికిన లడ్డు



**ఖైరతాబాద్: సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** పేట్ బషీరాబాద్ లోని సన్మాన్ ట్రినిటీ విల్లా వినాయక లడ్డూకు శనివారం రాత్రి జరిగిన వేలం పాటలో రికార్డు స్థాయిలో రూ. 4.21 లక్షలు పలికింది. ప్రముఖ న్యాయవాది అనుముల నవీన్- రూపాదేవి కుటుంబం (విల్లా 15) 4,21,116 రూపాయలకు వేలం పాటలో ఈ లడ్డూను సొంతం చేసుకున్నారు. ఇదే గణేశుడి కరెన్సీ నోట్ల దండను వేలం వేయగా రికార్డు స్థాయిలో స్పందన వచ్చింది. పారిశ్రామిక వేత్త రామిరెడ్డి- శ్రీలక్ష్మి కుటుంబం (విల్లా 30) 40,116 రూపాయలకు ఈ దండను సొంతం చేసుకుంది. గణేశుడి కండువాను వేలం వేయగా వ్యాపారవేత్త పద్మారెడ్డి-సిద్దేశ్వరి కుటుంబం రికార్డు స్థాయిలో 18,116 రూపాయలకు సొంతం చేసుకుంది. వీరికి విల్లా కమిటీ అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పట్నాయక్, కోశాధికారి జీతేంద్రనాథ్, సభ్యుడు సత్య కిశోర్ సహా విల్లా నివాసులందరూ ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.

## వ్యాపారస్థులు ప్రజల మన్ననలను పొందాలి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** ప్రజలకు సరసమైన నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించి ప్రజల మన్ననలను పొందినప్పుడే వ్యాపారము సజావుగా సాగుతుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారంమచ్చ బొల్లారం డివిజన్‌లోని పంచశీల కాలనీ లో, గోదావరి హోటల్ బాన్కెట్ హాల్‌ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, నిర్వాహకులు హనుమంతరావు, సంతోష్, నరేందర్, కరణ్‌లతో కలిసి ప్రారంభించారు. హోటల్ గోదావరిపలు కార్యక్రమము లకు అణువుగా ఉంటుందని లాడ్జ్ అండ్ బాంకెట్ హాల్ పలు శుభకార్యాలకు వినియోగదారులకు ఉపయోగపడే విధంగా అల్వాల్లో ప్రజలకు సౌకర్యంగా ఉన్నది తెలిపారు. వినియోగదారుల మన్ననలను పొందాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక లీడర్లు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం యాదవ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంగళరావు, విజయ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మాదాపూర్ మై హోమ్ భుజలో అత్యంత ఖరీదైన లడ్డూ



**శేరిలింగంపల్లి జోన్ ( నినాదం) ప్రతినిధి** వినాయకుడి లడ్డూ వేలం అనగానే టక్కున గుర్తుకు వచ్చేది బాలాపూర్ లడ్డు. ప్రతీ సంవత్సరం అత్యధిక ధర పలుకుతూ రికార్డులు సృష్టిస్తుంది బాలాపూర్ లడ్డు. అంతకు మించి అనేలా బాలాపూర్ లడ్డూతో పోటీపడుతుంది మాదాపూర్ మైహోం భుజా లడ్డూ. ఈసారి వేలంపాటలో గత ఏడాది కంటే అత్యధిక ధరకు ఈ లడ్డూను సొంతం చేసుకున్నారు. గత ఏడాది మై హోమ్ భుజా లడ్డు రూ.25.5 లక్షలకు సొంతం చేసుకోగా, ఈసారి ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపారవేత్త కొండపల్లి గణేష్ రూ. 29 లక్షలకు లడ్డూను వేలంలో దక్కించుకున్నాడు. బాలాపూర్ గణేష్ లడ్డూ గత ఏడాది రూ. 27 లక్షలకు వేలంలో అమ్ముడైన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో వినాయకుడితో పాటు ఆయన చేతిలోని లడ్డూ కూడా ఫేమస్ అన్న విషయం తెలిసిందే. భక్తులు గణేష్‌ని చేతిలో ఉండే లడ్డూలను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడుతుంటారు.



## కురుమల చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం బీరప్ప కురుమల చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘాల నాయకులు మాట్లాడుతూ కురుమల మధ్య ఐక్యత లేకపోతే రాజ్యాధికారం ఎప్పటికీ సాధ్యం కాదని కాబట్టి కురుమలంతా ఐక్యమై రాజకీయ అధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బీరప్ప పుస్తక రచయిత బి నాగ శేషు మాట్లాడుతూ కురుమల చరిత్ర వెలికి తీయడం ద్వారా కురుమలలో స్వాభిమానం నెలకొల్పాలని ఉద్దేశం ఉన్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం ఆర్థికంగా విద్య పరంగా వెనుకబడిన కురుమలు సమాజానికి ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారని వీటిని ప్రభుత్వం ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన మటన్ అందజేస్తుంది కురుమ కులం వారే కాబట్టి గొర్రెలు మేకల పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని వక్తలు డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బీరప్ప కురుమల చరిత్ర పుస్తకాలను కురుమ కుల సంఘాల జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం వ్యవస్థాపకుడు ముత్త సంపత్, కురుమ కార్యనిర్వాహక అధ్యక్షుడు వి.రమేష్ కురుమ, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమ, కురుమ సంఘాల నాయకులు శ్యామ్ కురుమ, రవి కుమార్, ఎగ్గె మహేందర్, బెల్లం మాధవి,వంశీ కురుమ, పాండు, నర్రి స్వామి,డి.శ్రీనివాస్, తెలంగాణ ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మయ్య ఒగ్గు, పృథ్వీరాజ్ యాదవ్,విఠల్,బీరప్ప పుస్తక రచయిత బి.నాగశేషు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద ముగ్గుల పోటీలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్15 (నినాదం న్యూస్)** గణేష్ మండపం వద్ద వొస్కుల అపర్ణ సుమన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గణేష్ మండపం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిగా గొర్రె స్వప్న మాడుగుల వైష్ణవి, రెండవ బహుమతి వొస్కుల నవ్య బ్లెస్సి, మూడవ బహుమతి మాడుగుల స్వప్న రాధిక, దివ్య శ్రీవిధ్యలు చీరలు గెలుచుకున్నారు. కాగా పాల్గొన్న మహిళలందరికీ కుంకుమ భరణిలను బహుమతులుగా అందించారు.

## అంబేద్కర్ విగ్రహాల వద్ద జ్ఞానమాల నిర్వహించాలి

- బిఎస్ఎన్ఎల్ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
- లోతుకుంటలో ఘనంగా 80వ వారం జ్ఞానమాల

**అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** విశ్వరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఉన్న ప్రతి చోట జ్ఞానమాల కార్యక్రమం ఆయా ప్రాంతాల వారు నిర్వహించడానికి ముందుకు రావాలని ఉమ్మడి మెదక్ జిల్లా బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి అర్జున్ తెలిపారు. ఆదివారం లోతుకుంటలోని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసే కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆస శ్రీరాములు సోదరులైన ఆస యాదగిరి, ఆస అర్జున్, సీనియర్ అడ్వకేట్ సికింద్రాబాద్ బార్ కౌన్సిల్ మాజీ ప్రధాన కార్యదర్శి అస రాజు లు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆస అర్జున్ మాట్లాడుతూ విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు మహనీయుల విగ్రహాలు ఉన్నచోట జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించాలని దీని ద్వారా వారు సమాజం పట్ల చేసిన సేవలు త్యాగాలు ప్రతి ఒక్కరికి తెలుస్తాయని వివరించారు. నగరంలో ఇప్పటికే చాలాచోట్ల రకరకాల పేర్లతో కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇంకా దీన్ని విస్తృతపరచవలసిన అవసరం బాధ్యత మేధావులపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీరు సంఘం 11 జోన్ అధ్యక్షులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు రాపర్తి చంద్రశేఖర్ అంబేద్కర్ సేవలను కీర్తిస్తూమహామహుడు మహోన్నతుడు బాబా అంబేద్కర్ పాటలు గానం చేశారు .కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు అనంత రాజ్ , అస శ్రావణ్ కుమార్, యాప్రాల్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు , బి కృష్ణ ఇతర కమిటీ సభ్యులు, కౌకూర్ జ్ఞానమాల కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లోతుకుంటలోని అంబేద్కర్ విగ్రహానికి 80వ జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## వికలాంగులకు భోజనాల ప్యాకెట్ల పంపిణీ



**అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)** మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయం దగ్గర శ్రీకార సత్య సేవా సహకార సమాఖ్య వారు 60 మంది వికలాంగులకు భోజనాల పాకెట్స్ పంపిణి చేశారు. ప్రతి అదువారం వారు చేసే సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం దివ్యాంగులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో అడ్వకేట్ శర్మ, శ్రీనివాస్, మద్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్. వినయ్ చేతుల మీదగా భోజనం పాకెట్స్ వాటర్ పాకెట్స్ పంపిణి చేశారు. అన్ని ధనలో కల్లో అన్నదానం గొప్ప దానం అలాంటి అన్నదానం మాకు చేయడం చాలా సంతోషంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్ వినయ్ కుమార్ వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకుంటుంది. వికలాంగుల హక్కుల పోరాట సమితి కమిటీ గతంలో కూడా వీరు అనేక కార్యక్రమలు వికలాంగుల కోసం కెసిఆర్ ని ఆయన అన్నారు.

## చలో గాంధీభవన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**కొల్చారం సెప్టెంబర్ 15( నినాదం న్యూస్)**
నూతన టిపిసిసి అధ్యక్షులుగా పార్టీ పగ్గాలు చేపడుతున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌కు కొల్చారం మండలం కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహినొద్దిన్, మండల కాంగ్రెస్ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, అప్పాజీపల్లి పొతంశెట్టిపల్లి మాజీ సర్పంచులు వెంకట్ గౌడ్, నాగరాణి, నర్సింలు, ఓబీసీ సెల్ స్టేట్ సెక్రటరీ మురళీధర్ పంతులు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంగోడు కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి గిరిజన గురుకులంలో పుస్తక ప్రదర్శన



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్ )**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన గురుకుల కళాశాల(టిజిటిడబ్ల్యుయుఆర్జెసి)లో గ్రంథపాలకుడు డి.కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ఫణి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కళాశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగే విధంగా డిక్షనరీలు, కథలు, జీవిత చరిత్రలు, విజ్ఞాన, సామాజిక, చరిత్ర, మనోవికాసం, ఆటలు, వ్యాకరణ సంబంధిత, పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పుస్తక ప్రదర్శన మంచి ఆలోచన అని అందుకు కృషి చేసిన లైబ్రేరియన్, ఇతర అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ ఫణికుమార్ అభినందించారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.విజయ, పి.భరత్, యు.రజిత, డి.రవీందర్, ఎం.లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన ద్వారంపూడి నాగిరెడ్డి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ పోచమ్మ గుడి వెనక గల్లి లో శ్రీ గణేష్ దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రత్యక్షంగా వడ్డించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాల తో ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ దుర్గామాత యూత్ అసోసియేషన్ చైర్మన్ అడపా శేషు, కటింగ్ శ్రీనివాస్, అధ్యక్షులు పాండు కదం, కోశాధికారి సుబ్బారావు, రామునివాస్ నారాయణరెడ్డి, రాజు మేస్త్రి, రాజు డ్రైవర్, ప్రసాద్, జస్వంత్, ఎర్ర తేజ, జ్యోతి ప్రకాష్, సురేష్, మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ సెంటర్లో మహా అన్నదానం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 15 నినాదం న్యూస్**
శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని భగత్ సింగ్ సెంటర్లోని ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద వెంకటేశ్వరరావు దంపతులు భక్తులు, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం అనుమోల వెంకటేశ్వరరావు-సువర్ణ దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టుల అంబుల పొదిలిలో
# యుబిజియల్ రాకెట్ లాంచర్స్ ?

**- భారీ విస్ఫోవటానికి చెందిన**
**- అబూజ్మాడ్ అడవుల్లో ప్రయోగం**



**మణుగూరు సెప్టెంబర్ 15(నినాదం న్యూస్) :**
జనవరి నుంచి సెప్టెంబర్ వరకు వరుస ఎన్ కౌంటర్‌తో మావోయిస్టు పార్టీ భారీగా నష్టపోయింది. ఎన్ కౌంటర్లలో దళ సభ్యులు నుంచి అగ్రి నేతల వరకు కోల్పోయింది. దీంతోపాటు ఆయుధ సంపత్తిని కూడా పెద్ద ఎత్తులో నష్టపోయింది. దీంతో మావోయిస్టులు చత్తీస్గడ్ రాష్ట్రం సుప్మా జిల్లా జే గుర్రకొండ పుబర్తిలో ఉన్న అబూజ్ మడ్ దట్టమైన దండకారణ్యాన్ని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. అబూజ్మడ్ ప్రాంతం నుంచి తెలంగాణ భూభాగం పై అడుగుపెట్టేందుకు, మధ్యలో ఇంద్రావతి నది ఉండటంతో నదిని దాటలేక అబూజ్ మడ్ ప్రాంతం సుక్మ జిల్లా జే గురుకొండ పుబర్తి పోలీస్ బేస్ క్యాంప్ పై శుక్రవారం అర్ధరాత్రి రాకెట్ లాంచర్స్ తో మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో మావోయిస్టులు యూబీజీఎల్ రాకెట్ లాంచర్సను ప్రయోగించినట్లు తెలుస్తుంది. యూబీజీఎల్ రాకెట్ లాంచర్స్ అత్యంత ప్రమాదకరమైనటువంటి భారీ విస్ఫోటాన్ని వెదజల్లుతున్నట్లు నిపుణులు ద్వారా తెలుస్తుంది. ఆ విస్ఫోటం ఏకే 47, ఎంఎల్‌జి, ఎం4 ఆయుధాలు ఒక్కసారిగా ప్రేలుడు సంభవిస్తే ఎంత విస్ఫోటం వెదజల్లుతుందో, ఈ రాకెట్ లాంచర్స్ అంత విస్ఫోటాన్ని ఎదజల్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ రాకెట్ లాంచర్సు సుమారు 400 మీటర్లు వరకు దూరంలో నుండి ప్రయోగించిన పెద్ద ఎత్తులో విస్ఫోటం జరిగే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. పుబర్తి బేస్ క్యాంపుపై మావోయిస్టు ప్రయోగించిన రాకెట్ లాంచర్ సుమారు 20 వరకు ప్రయోగించినట్లు స్థానికులు అందించిన సమాచారం బట్టి తెలుస్తుంది. బేస్ క్యాంప్‌లో భారీ విస్ఫోటం సంభవించిన పోలీసులు వెంటనే స్పందించి ఎదురుకాల్పులు జరపడంతో మావోయిస్టులు చీకట్లో నుంచి అడవిలోకి పారిపోయినట్లు సమాచారం.

అబూజ్ మడ్ ప్రాంతం జైగురుగొండ పుబర్తి ప్రాంతాలన్నీ మావోయిస్టు కీలక హెడ్మా నేతప్రాంతంగా ఉన్నాయి. పోలీస్ బేస్ క్యాంప్ పై భారీ విస్ఫోటానిక్ చెందిన రాకెట్ లాంచర్ విదేశాలకు చెందినవిగా నిపుణులు గుర్తించినట్లు తెలుస్తుంది.

## నేడు మిలాద్ -ఉన్ నబీ సందర్భంగా ప్రజావాణి రద్దు



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 15( నినాదం న్యూస్)**
నేడు ( సోమవారం) మిలాద్ -ఉన్ నబీ పండుగ ప్రభుత్వ సెలవు దినం సందర్భంగా ప్రజావాణి ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కి సంబంధించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజల సమస్యల కోసం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, సోమవారం మిలాద్ -ఉన్ నబీ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని కాబట్టి రేపు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరగదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

## గణనాధుని దీవెనలతో ప్రజలంతా క్షేమంగా ఉండాలి

**నియోజకవర్గ గణనాధులను దర్శించుకున్న బిజెపి నాయకులు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 నినాదం న్యూస్:**
వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని వికారాబాద్ పట్టణం, ధారూర్, బంట్వారం, మర్పల్లి, మోమిన్ పేట్ మండలాల పరిధిలోని గ్రామాలలో కొలువుదీరిన గణనాధులను బిజెపి నాయకులు ఆదివారం దర్శించుకు న్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, మా శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్, నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు, వికారాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మోమిన్ పేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, ధారూర్ అధ్యక్షులు రమేష్, బంట్వారం అధ్యక్షులు మహేష్ కుమార్, మాజీ రైతు బంధు అధ్యక్షులు వెంకటయ్య, మాజీ ఎంపిటిసి శరణ రెడ్డి, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, శ్రీను, ఆనంద్, బల్వంత్ రెడ్డి, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, రామ్ మైపాల్ రెడ్డి, పాశం అంజన్న, యువనాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించించిన శ్రీనివాస్ యాదవ్







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారావు డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పిఎసిఎస్ డైరెక్టర్ పర్స శ్రీనివాస్ యాదవ్ టిఆర్ఎస్ నేత కస్తూరి బాలరాజు, కాంగ్రెస్ నేత అడ్వకేట్ అరిగే సురేష్ ముదిరాజ్‌లు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా వర్షిత్ ఎనికెల్లి ఫేస్ టులో విగ్నేశ్వరుడికి పూజల అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మెకానిగూడలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కృష్ణ దామోదర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, రాధా, బీమా, మనిష్ రెడ్డి, లోకేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో సొంటి రెడ్డి పున్నారెడ్డి







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)**
విగ్నేశ్వర నవరాత్రి వేడుకల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నెలకొల్పిన వినాయక మండపాలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తి పూర్వకంగా స్వామివారిని తరలించి నిమజ్జనం చేయాలని సూచించారు.

## ఈశ్వరయ్య ఎంక్లేవ్‌లో గణపతి హోమం





**హాజరైన కౌన్సిలర్ ముప్పు శ్రీలత రామారావు**

**కీసర సెప్టెంబర్ 15 :నినాదం న్యూస్,**
దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఈశ్వరయ్య ఎంక్లేవ్‌లో గణపతి నవరాత్రుల సందర్భంగా సూర్య నాగేశ్వరరావు శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించిన్నట్లు కాలనీవాసులు హాజరైన ముప్పు శ్రీలత రామారావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ వినాయక చవితి ఐక్యతకు ప్రతికని వినాయక చవితి పండుగ దేశభక్తికి ఐక్యతకు చాటెం దుకు ప్రజలందరినీ మమేకం చేయడానికి వారి మధ్య ఉన్న కులతత్వ అంతరాలను తగ్గించడానికి ఈ వినాయక నవరాత్రులు జరుపుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఈశ్వరయ్య ఎంక్లేవ్ చెందిన సూర్య నాగేశ్వరరావు శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ ముప్పు శ్రీలత రామారావు మాట్లాడుతూ రూ,లడ్డు (25000) కైవసం చేసుకున్న మంగ యాకయ్యకు గణపతి కృప కటాక్షాలు ఈశ్వరయ్య ఇంక్లైన్ దమ్మాయిగూడ ప్రజల పైనఉండాలని స్వామివారిని వేడుకున్నామన్నారు.

## అంబేద్కర్‌కు ఆరవ వారం జ్ఞానమాల





**జవహర్ నగర్ సెప్టెంబర్ 15 :నినాదం న్యూస్,**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజి నగర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆదివారం ఆరవ వారం జ్ఞానమాల కార్యాక్రమం నిర్వహించారు. జ్ఞానమాల నిర్వహకులు మహంకాళి బిక్షపతి సామాజిక న్యాయం,నేటి సామాజిక అవసరం విషయంలో వివరిం చారు. భారత రాజ్యాంగంను పాఠ్య పుస్తకాలలో ప్రసూరించేలా మరో ఉద్యమం తేవాలని, ప్రయివేటు రంగాలలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ వెంకటేష్,గదే రమేష్,గీతాంజలి, మహేశ్వరీ,కళాకారులు గడ్డం గిరి,ఎర్ర రమేష్, పాల్గొన్నారు. తదుపరి ఉప్పల్ జైభీమ్ అసోసియాన్ వారు బాలరాజు,క్రాంతి, రాపోలూ నరేష్,శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొని మహంకాళి బిక్షపతి నీ శాలువాతో సత్కారించి, లోకక్షేమ గాథలు పుస్తకం, డా "అంబెడ్కర్ ఎవరు? అయన ఏం చేశారు అనే రెండు పుస్తకలు అందజేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జీడిమెట్ల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)**
జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలి అడ్డ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ పండుగలు అందరూ కలిసిమెలిసి సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు. జీడిమెట్ల హమాలి అడ్డా వద్ద పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 4వేల మందికి అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్, హమాలీ సంఘం నాయకులు స్వామి, దేవదానం, శ్రీనివాస్, శేఖర్, బోనాల కనకయ్య, నరసింహారెడ్డి, కరుణాకర్, భాష, సుంకిరెడ్డి, నర్సింలు, మల్లారెడ్డి, సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు జి వెంకన్న, సైదులు హరినాథ్ రావు , రాములు తదితరులు పాల్గొన్నారు.



## రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ





**తుంగతుర్తి,సెప్టెంబర్15(నినాదం న్యూస్):**
నాగారం మండలంలోని పేరబోయినగూడెం గ్రామంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ట్రస్ట్ ఫౌండర్ రేఖ బోయలపల్లి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి పులిహెూర ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ మద్ది పద్మ,పాక వీరేష్ యాదవ్,పేరబోయిన ఉప్పలయ్య, ఉప్పుల భాస్కర్,సందీప్,మణి, ప్రశాంత్,అఖిల్, లింగరాజు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు బాల గణేష్ వద్ద అన్నదానం



**చింతపల్లి, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్)**
మండలంలోని వింజమూరు గ్రామంలో శివాజీ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన బాల గణేష్ విగ్రహ మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడు శోభా యాత్ర



**కోదాడ,సెప్టెంబర్ 14(నినాదం న్యూస్):**
కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి శోభాయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్డు ప్రజలు,విద్యార్థులు కోలాటాలతో డిజె చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఘనంగా గణపతికి వీడ్కోలు పలికారు. నవరాత్రులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ శోభాయాత్రలో శ్రీమన్నారాయణ కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కివి పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తికి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)**



కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును అందుకున్నారు. ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు డిజిటల్ శాటిలైట్ స్టూడెంట్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ప్రిన్సిపాల్, ఎడ్యుకేటెర్ అవార్డ్స్ 2024 కార్యక్రమం షాపూర్ నగర్ హైదరాబాద్‌లో గల శుభం హెూటల్‌లో జరిగినది. గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి కి గత 23 సంవత్సరాలుగా ఎందరో పేద మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా సేవనందిస్తూ విద్యా కుసుమాలుగా తయారు చేస్తున్న వారి కృషికి గుర్తింపుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు చేయడం జరిగిందని తన కృషిని గుర్తించి అవార్డు ప్రధానం చేసిన అసోసియేషన్ వారికి, తనకు సహకరిస్తున్నటువంటి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ అవార్డును ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా స్పోక్ పర్సన్ జయసింహ గౌడ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగిందని సతీష్ మూర్తి తెలిపారు.

### ప్రశాంత వాతావరణంలో

# గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర

**- జిల్లాలో 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు**

**- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గణేష్ శోభాయాత్ర జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరగాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పటిష్ట చర్యలు చేపట్టామని, గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీసుల సూచనలను పాటించాలని ఎస్పీ తెలిపారు. గణేష్ నవరాత్రులు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయనీ, అలాగే గణేష్ శోభాయాత్ర, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు సంతోషకరమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఇప్పటికే పోలీసు శాఖ 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుందని, గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా పగడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం కోసం కండిషన్లో ఉన్న వాహనాలు మాత్రమే గణేష్ శోభాయాత్రకు వినియోగించాలని అన్నారు. గణేష్ వినాయక ప్రతిమను ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని, మద్యం తాగి వాహనం నడుపరాదని, తాగి నడిపితే చర్యలు తప్పని హెచ్చరించారు. ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జన సమయంలో నీళ్లలో దిగకూడదని ఎస్పీ సూచించారు. నిమజ్జనం రోజున వాహనాలపై డీజేతో కూడిన మ్యూజిక్ సిస్టం వినియోగించ కూడదని, అలాగే ఇతర మతాలను గాని, ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని ఎలాంటి రెచ్చగొట్టే పనులు, వాఖ్యలు చేయవద్దన్నారు. చిన్నారులను, వృద్ధులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని జాగ్రత్త చూసుకోవాలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జన నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని, ఎవరయినా శాంతిభద్రతల విఘాతం కలిగిస్తూ, చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే సంబధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఏదైనా సంఘటన జరిగితే నిర్వాహకులు వెంటనే స్థానిక పోలీసులకు, లేదా డయల్ 100 కు తెలియజేయాలని, అలాగే ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మవద్దని ప్రజలకు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ఎన్నారైలు




**కోదాడ , సెప్టెంబర్ 14 (నినాదం న్యూస్):**
వరద బాధిత కుటుంబాలకు ఎన్నారైలు కల్లెం నరసింహారెడ్డి, నల్ల అనంతరెడ్డి, నల్ల మధుసూదన్ రెడ్డి, కల్వకుంట్ల సాయిరాంలు అండగా నిలిచారు. అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షానికి పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించింది. వాగు ప్రవాహానికి అనంతగిరి మండలం చనుపల్లి గ్రామం నీటి ముప్పుకు గురి అయింది. దీంతో గ్రామంలోనికి పలు ఇండ్లలో నీరు చేరి విలువైన సామాగ్రి కొట్టుకుపోయింది. దీంతో అనేకమంది ఆర్థికంగా నష్టపోయారు రైతులకు పంటలు ,మోటార్లు ఇలా చాలా మెరుకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. గ్రామ ప్రజలు పరిస్థితులు చూసి చలించిన గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు 75 కుటుంబాలకు అండగా నిలబడ్డారు. గ్రామంలోని వరద బాధితులకు సహాయం చేసేందుకు వారి తల్లిదండ్రుల ద్వారా నిత్యవసర వస్తువుల కిట్లను ఆదివారం గ్రామ పెద్దలు చేత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్ది ధన్వంత రెడ్డి, ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి, నల్ల నాగిరెడ్డి, గరిడేపల్లి సైదులు, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, నల్ల కోటిరెడ్డి,రమనబోయిన భద్రయ్య, నల్ల రుక్కా రెడ్డి, నల్ల భీమా రెడ్డి ఇతర గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ మహిళల నిరసన



**చింతపల్లి, సెప్టెంబరు 15(నినాదం న్యూస్)**
అక్రమంగా తమ కుటుంబ సభ్యులపై కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని వింజమూరు గ్రామానికి చెందిన మహిళలు ఆదివారం మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 12వ తేదీ రాత్రి వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న పలువురు దళితులను అదే గ్రామానికి చెందిన కొంతమంది కులం పేరుతో దూషించారని,మహిళలు తెలిపారు. అకారణంగా కులం పేరుతో దూషించి, మహిళలపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఎస్పీ కార్యాలయాన్నీ ముట్టడించి, మానవ హక్కుల కమిషన్‌ని ఆశ్రయిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మహిళలు లక్ష్మమ్మ, తిరుపతమ్మ ,సరిత, నిఖిత, రాధిక, పారిజాత ,లక్ష్మీ ప్రసన్న, యాదమ్మ, రజిత ,తదితరులు పాల్గొన్నారు.

## రామ విలాస్ బజార్‌లో అన్నదానం

**- సునార్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం**

**- దైవభక్తిని చాటుకున్న యువకులు**

**- హాజరైన మరిపెడ ఎస్సైలు సతీష్, సంతోష్**





**దోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ )**
గణపతి నవరాత్రుల ఉత్సవం భాగంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ ఎస్సైలు సతీష్,సంతోష్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో చేసే వ్యాపారాలలో లాభపేక్ష కలగాలని ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని గణనాథుని కోరుకున్నట్లు తెలిపారు. సునార్ సంఘం కమిటీ సభ్యులు ఎస్సైలు సతీష్,సంతోష్‌కు సాల్వతో సత్కరించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోనే రామ విలాస్ బజార్ ఎల్లప్పుడూ వ్యాపారాలతో సందడిగా ఉంటుంది. ప్రతి సంవత్సరం గణనాథుని మండపం ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువకులు దైవ భక్తితో విఘ్నేశ్వరుని నెలకొల్పుకొని పూజలు,అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని దైవభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ అధ్యక్షులు మాలి బాలాజీ, సునార్ సంఘం గౌరవ అధ్యక్షులు మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్, మాలి చరణ్,మాలి గణేష్,మునవర్ నాగేశ్వరావు, మాండన్ కరణ్ సింగ్,గోగునాథ్ గోపి,గోగునాద్ దోలత్ రామ్,మాలి విజయ్,తునగర్ సైదుల్,మౌర్య రాంకిషన్,రునావల్ వీరన్న,గణేష్,కళ్యాణ్, రాజు,పరమేష్, చిన్న,స్వామి,అరవింద్, యాకు,సందీప్,అనిల్,నరేష్,చింటూ, జస్వంత్, సాయి తేజ, సునీల్,వీరన్న, విజయ్, మహేందర్, సురేష్, యాకుబ్,శేషు, అశోక్,జగదీష్,విజయ్,వీరన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 15(నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌హెచ్-65 రోడ్డు పక్కన గల పాత పడ్డ ఇంట్లో వ్యక్తి వయస్సు సుమారు 45 నుండి 55 మధ్యలో ఉంటుందని చొక్కా, నారింజ రంగు దుప్పటి ధరించి ఉందన్నారు. మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా అనుమానిస్తున్నారు. రెండు రోజుల క్రితం మృతి చెంది ఉంటారని సిఐ తెలిపారు. మృతుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని గుర్తించిన వారు సంబంధిత ఫోన్ నెంబర్లుకు 8712662744, 8712662481 సంప్రదించాలని సూచించారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యాన్ పట్టివేత



**చింతపల్లి, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్)**
వాహనాల తనిఖీలలో భాగంగా కొండ మల్లేపల్లి నుంచి హైదరాబాద్ కు గోవులను హింసిస్తూ వ్యానులో ఒకదానిపై ఒకటి వేసి తరలిస్తుండగా స్థానిక ఎక్స్ రోడ్డు వద్ద వ్యాన్‌ను స్వాధీన పరచుకున్నట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. వ్యాన్లో 9 లేగ దూడలను తరలిస్తున్న వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు, చేసి గోవులను వెల్దండ గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## నష్ట పరిహారం అందకపోవడం దారుణం

**- బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి**



**కోదాడ, (అనంతగిరి) సెప్టెంబర్ 14 (నినాదం న్యూస్):**
ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం వరదలు వచ్చి రోజులు గడుస్తున్న ప్రభుత్వం నుండి నేటి వరకు ఎలాంటి నష్టపరిహారం అందకపోవడం దారుణమని బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అయినా మాట్లాడుతూ వరదల ఉధృతి వల్ల అనంతగిరి మండలంలోని చనుపల్లి, కిష్టాపురం, గొండ్రియల, కొత్తగూడెం గ్రామాలలో పంట నష్టం, ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. రైతు భరోసా సీజన్ అయిపోతున్నా అందించకుండా రైతులను ఇబ్బంది పెట్టడం, రైతు రుణ మాఫీ విషయంలో కూడా ప్రభుత్వం ఏ ఒక్క గ్రామంలో కూడా సంపూర్ణంగా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్నది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు పక్షాన ఆలోచించి, రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనియెడల ప్రభుత్వమును ఎక్కడికక్కడ వారి మోసాలను, అబద్ధపు మాటలను ఎండగడుతాం అని బీఆర్‌యస్ పార్టీ తరుపున హెచ్చరిస్తున్నాం అని పేర్కొన్నారు.

## వైష్ణవి అపార్ట్మెంట్ గణేష్ ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం



**కోదాడ, సెప్టెంబర్ 14 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని వైష్ణవి అపార్ట్మెంట్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదానాన్ని దాతలు మెడల ఉమా తులసి రెడ్డి దంపతులు మరియు సిద్దు షేక్ అపార్ట్మెంట్ అధ్యక్షులు యాద నరసింహారావు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ రమేష్, ఫణి, షఫీ రఘు అనురాధ పద్మశ్రీ జీవన్ రెడ్డి మీరా రంగారావు ఆదినారాయణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో

## వరద బాధితులకు అన్నదానం

**- ఆకేరు వాగు దాటికి ఉల్లేపల్లి గ్రామానికి అపార నష్టం**

**- ఎండి సిహెచ్ రాజ్ కుమార్**

**దోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 15(నినాదం న్యూస్)**
ఆకేరు వాగు వరద ముంపుకు గురైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామ ప్రజలకు మేము సైతం కూడా అండగా ఉంటామని సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి సిహెచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎండి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉల్లేపల్లి గ్రామానికి ఆకేరు వాగు వరదతో అపార నష్టం జరిగిందని,జరిగిన నష్టాన్ని పూడ్చలేనంతగా రైతులు ఇటు గ్రామ ప్రజలు కట్టు బట్టలతో మిగిలారాన్నారు. జరిగిన ఘటన చాలా బాధాకరమని ఇంకా దాతలు ఎవరైనా ఉంటే కష్టకాలంలో ఉన్న ఉల్లెపల్లి గ్రామ ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిదుముల తిరుమలేష్,గంట శ్రీనివాస్, పాండురంగ,మాజీ సర్పంచ్ ప్రభాకర్,కిరణ్,వేంకట్ మల్లు,రమేష్, మూర్తి,ప్రణయ్,వినయ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అమ్మఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్టు,టెక్నోడాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.బెల్లంపల్లిలో గత 286వారాలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం శ్రీ భజరంగ్ బాల గణేష్ మండలి సహకారంతో కీర్తిశేషులు దారపు జానకి-జంపారెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో పట్టణంలో శ్రీ భజరంగ్ బాల గణేష్ మండలి జంపారెడ్డి కాంప్లెక్స్,పాత బస్టాండ్ బస్టాండ్ లో భక్తులకు యాచకులకు,నిరుపేదలకు,కూలీలకు,బాటసారులకు సుమారు 400మందికి అన్నదానం చేశారు.ప్రాజేక్టు వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్,జిల్లా బ్రాంచ్ మేనేజర్,మాస్టర్ హనుమాండ్ల మధుకర్ లు మాట్లాడుతు ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు.దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు సంపత్ కుమార్ రెడ్డి,అమ్మఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,ఎండి రెహన,గన్నేవరం తిరుమల చారి,సిద్దమల్ల రఘు,ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్షికోత్సవానికి మొక్కలు నాటిన ఏకదంత మిత్రమండలి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 28వార్డులో ఏకదంత మిత్రమండలి 25వ వార్షికోత్సవ సందర్భంగా గణపతి నవరాత్రి పురస్కరించుకొని ఆదివారం వినూత్నంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.సమాజానికి ఏదో ఒక విధంగా ఒక మంచి సందేశం ఇవ్వడానికి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు బొంతల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏకదంత మిత్రమండలి నిర్వాహకులు శ్రీనివాస్ మాట్లాడుతు మొక్కలు నాటి ప్రకృతిని మనం కాపాడితే భగవంతుని కృపతో మనం కాపాడబడుతామన్నారు.సృష్టి మనుగడు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుని తమ బాధ్యత నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బండి ప్రభాకర్ యాదవ్,శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,బండి రాము,బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు



**వెల్గటూర్,సెప్టెంబర్15(నినాదం న్యూస్):**
వినాయక నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా మండలంలో ఎక్కడ చూసిన గణనాథుని స్మరణ వినిపిస్తోంది.నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ నిర్వాహకులు,భక్తులు ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహించారు.పలు మండపాల వద్ద గణపయ్యకు 108 నైవేద్యాలు ప్రసాదాలతో పూజలు చేశారు.అన్ని గ్రామాల్లోని గణపతి మండపాల వద్ద కుంకుమ పూజలతో స్వామి వారిని పూజించారు.వాడ వాడలా అన్నదానాలు,కుంకుమ పూజలు,108 రకాల నైవేద్యాలతో బొజ్జ గణపయ్య కు భక్తులు విశిష్ట పూజలు నిర్వహిస్తున్నారు.పలు మండపాల వద్ద ఔత్సాహిక కళాకారులచే నిర్వహిస్తున్న భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంత్రికి వినతి

**మంథని సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
ఇరిగేషన్ పెద్దపల్లి శాఖలోని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ఇప్పించాలని తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మెయింటెనెన్స్ అండ్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెద్దపల్లి ప్రెసిడెంట్ రమేష్ ఆదివారం వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి సుల్తానాబాద్ మంథని డివిజన్లోకి సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, బిల్లులో మంజూరు గురించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

## బాధితుడుని పరామర్శించిన కిషన్ రెడ్డి



**మంథని సెప్టెంబర్ 15( నినాదం న్యూస్):**
ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పొలం రాజయ్య ని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పరామర్శించి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజయ్యకి రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

# నేను తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేస్తా

- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు







**మంథని సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
నేను తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి విగ్నేశ్వర స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావుల చెరువు కట్ట వీధిలో ఏర్పాటు చేసిన వినాయక శతవసంత ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాకారుడు ప్రభాకర్ రెడ్డి నృత్య ప్రదర్శనను తిలకించారు. చిన్నారులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలను తిలకించి వారిని శలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావులచెరువు కట్ట గజానన మండలి శతా వసంత ఉత్సవాలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులందరూ ప్రతినిత్యం రాష్ట్ర అభివృద్ధి కొరకు అందరం కలిసి పని చేస్తున్నామన్నారు. నేను మంథని బిడ్డగా మీ అందరికి దగ్గరగా కనబడడం జరిగిందే అంతేతప్ప అందరం కలిసికట్టుగా రాష్ట్ర ప్రయోజనాల కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కొండా సురేఖ సహాయసహకారాలు,అందించారని వారికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ ప్రాంతంలో ఒక సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేయడానికి వారితో మాట్లాడి హైదరాబాద్ నగరం నుండి సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉంటుందని వారిని ఒప్పించడానికి ఎనిమిది నెలల సమయం పట్టిందని తెలియజేశారు. నేను తక్కువ మాట్లాడుతాను ఎక్కువ పని చేస్తాను కానీ ఎవరో ఏదో చిల్లర మల్లర వ్యాఖ్యలకు నేను చేసే పనే సమాధానం చెబుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా రావుల చెరువును మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా తమ్మ చెరువు, అయ్యవారి చెరువు లను కూడా ఒకదాని తర్వాత ఒకటి అభివృద్ధి చేస్తామన్నారు. గణపతి మండలి శతవసంత ఉత్సవాలు ఇతర వాడల్లో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. శతవసంత ఉత్సవాలు కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న రావులచెరువు కట్ట మరియు మంథని పట్టణ వాసులకు మరోసారి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పార్టీ అంతర్గత సమస్యలు పరిష్కారం చేసుకోండి





**మహాగణపతి హెూమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని సెప్టెంబర్ 15( నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీలో ఉన్న పార్టీ అంతర్గత సమస్యలు పరిష్కారం చేసుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుర్ధిల శ్రీధర్ బాబు అన్నారు.మంథని పట్టణంలో రావుల చెరువు కట్ట గజానన సంస్థ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గణపతి హెూమంలో మంత్రి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యావత్ తెలంగాణ ప్రజలు గణనాధుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆదివారం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లో ఉన్న అంతర్గ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలివి లేదని మాట్లాడుతున్నారని ఎవరికి తెలివి ఉందో లేదో ప్రజలకు తెలుసు అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని వ్యాఖ్యానించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రజలు అందరు తెలంగాణ వాదులే అని అందరిని గౌరవించే ముందుకు సాగుతున్నామన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని ప్రత్యేకంగా ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులమంతా కలిసి అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. మేము చేసే పనిలో ఎలాంటి రాజకీయం చేయడం లేదు అని అన్నారు. హైదరాబాద్ లో మేము చేస్తున్న పనిలో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వం కు మంచి పేరు వస్తుంది అని తమకు పేరు రావడం లేదని ఈర్ష భావంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బై బై గణేశా..! గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు..!!



**జగిత్యాల, సెప్టెంబర్ (నినాదం న్యూస్):**
జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామంలో వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు నవ రాత్రుల సందర్భంగా విశేష పూజలందుకోగా, ఆదివారం నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వెలమ సంఘం సభ్యులు అందరు కలిసి గణేశుని శోభయాత్రను ఘనంగా డప్పు వాయిద్యాలు,మహిళల ఆటపాటలతో భజనలతో శోభయాత్రను పలు వీధుల గుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం అధ్యక్షులు సందెల మల్లహల్ రావు, ఉపాధ్యక్షులు చింతనూరి భీమరావు, మాజి సర్పంచ్ మునుగోటి లక్ష్మణు రావు, జగిత్యాల పద్మనాయక వెలమ సంఘం ఈసి మెంబెర్ గోపాటి సురేందర్ రావు, హస్నాబాద్ వెలమ కమిటీ సభ్యులు జలగం అజిత్ రావు, ఎన్నమనేని రత్నాకర్ రావు, సందెల ప్రకాశ్, రావు గణేశ్, ఉత్సవ కమిటీ సభ్యులు పునుగోటి సుగుణకర్ రావు, తక్కళ్లపెల్లి వెంకట్ రావు, వెలమ సంఘ సభ్యులు గోపాటి నరేందర్ రావు, ద్యావనపెల్లి రాజేశ్వర్ రావు, పునుగోటి పురుషోత్తం రావు, మహిళలు పెద్దలు, యువత, పిల్లలు, వెలమ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా బాలల గణనాధుని శోభయాత్ర





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
వైభవంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గౌ డ వీధి బాలల గణనాథుని నిమర్జనం శోభయా త్రను చిన్నారులు ఘనంగా నిర్వహించారు.వి నాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకొని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆరెల్లి సతీష్ గౌడ్,కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ ణనాథుని శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించగా,మహిళలు హారతులు ఇచ్చారు. పిల్లల డ్యాన్సులతో పురవీధుల్లో తిరుగుతూ సు ల్తానాబాద్ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుష్పలత అ న్నయ్య గౌడ్,మంద శ్రీనివాస్ గౌడ్,ఆరెల్లి సతీష్ గౌడ్,కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్,బత్తిని కృష్ణ గౌడ్, అం తటి చిరంజీవి గౌడ్,అనపురం శ్రీనివాస్ గౌడ్, నందిని,మమత, అంతటి రాజేశ్వరి,మంద శ్రావ ణ్ గౌడ్,శివ కుమార్ గౌడ్, వినయ్ కుమార్, బ త్తిని నరేష్ గౌడ్,మహిళలు,చిన్నారులు పాల్గొ న్నారు.

## భావితరాలకు ఆదర్శం మోక్షగుండం విశ్వేశ్వరయ్య

- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్




**కరీంనగర్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్ ):**
భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భావితరాలకు అదర్శమని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లోని ప్రతిమ కాన్ఫరేన్స్ హాల్‌లోఅసోసియేషన్ ఆఫ్ కన్సల్‌టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా, కరీంనగర్ కన్సల్టెన్ట్ సివిల్ ఇంజనీర్స్, అర్కిటెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇంజనీర్లదే కీలక పాత్ర అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇంజనీర్లు కృషి చేయాలన్నారు. విశ్వేశ్వరయ్య తన నైపుణ్యాలతో ఇంజనీరింగ్ విద్యా పరిజ్ఞానంతో దేశాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేయించిన గొప్ప వ్యక్తి అన్నారు. కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావు మాట్లాడుతూ ఇంజనీర్లు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ సర్థార్ రవీందర్ సింగ్‌లు మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో దేశానికి వన్నె తెచ్చిన గొప్పవ్యక్తి విశ్వేశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్‌టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా చైర్మెన్ ఈగల రాజేందర్, కార్యదర్శి గడ్డం హరికిషన్, కరీంనగర్ కన్సల్టెన్ట్ సివిల్ ఇంజనీర్స్, అర్కిటెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి రాజేష్, కార్యదర్శి దూస సురేష్‌బాబు, ఇంజనీర్లు కోల అన్నారెడ్డి, పెద్ది ప్రమోద్‌కుమార్, భీమనాతిని రంజిత్‌కుమార్, శ్రీకాంత్‌వర్మ, సయ్యద్ ఇఫ్తకార్, నల్ల లక్ష్మయ్య, అజ్మత్, రాజగోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ కుమార్‌దీపక్

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్) :**
ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం రాత్రి జిల్లాలోని కాసిపేట మండలం మల్కపల్లి లోని ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిసరాలు, విద్యార్థులు నిద్రించే గదులు, వంటశాల, రిజిస్టర్ లను పరిశీలించి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన అనంతరం అక్కడే నిద్రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్యాబోధన అందించే దిశగా విశిష్ట కృషి చేస్తుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్, వంటశాల, అదనపు తరగతి గదులు ఇతర అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని అన్నారు. వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, త్రాగునీరు, ఆహారం తీసుకునే సమయంలో తప్పనిసరిగా చేతులు శుభ్రపరచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమయాన్నిసారంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భోజన్న, మండల పంచాయతీ అధికారి సబ్దర్ అలీ, వసతి గృహ పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ అధినేత కెసిఆర్‌ను కలిసిన కౌశిక్

- తాజా రాజకీయ పరిస్థితులపై సమీక్ష
- ప్రభుత్వ వ్యతిరేక పోరాటాన్ని అభినందించిన కెసిఆర్
- ధైర్యంగా ముందుకు సాగు నీకు అండగా పార్టీ ఉంటుంది
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో మాజీ సీఎం కేసీఆర్

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం న్యూస్) :**
ఇటీవల జరిగిన పరిణామాల అనంతరం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ ను ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ తదితరులు కూడా ఉన్నారు.



ఇటీవల హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించిన నేపథ్యంలో.. కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి సంబంధిత ఎమ్మెల్యేలను స్పీకర్ నిర్ణయానికి ముందే హైకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం, తదనంతరం శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ తన అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చి దాడి చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే మాజీ మంత్రులు హరీష్ రావు ప్రశాంత్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి కేశంపేటకు తరలించడం, పెద్ద ఎత్తున గులాబీ శ్రేణులు ఆందోళన చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తదనంతరం అమెరికా నుండి వచ్చిన కేటీఆర్ కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ పరిణామాల నేపథ్యంలో కౌశిక్ రెడ్డి కేటీఆర్ తో కలిసి గులాబీ బాస్ కేసీఆర్ ను కలవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చ నియాంశమైంది.

**పార్టీ అండగా ఉంటుంది.. దీటుగా పోరాడు.. : కెసిఆర్**

ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో తనను కలిసిన కౌశిక్ తో కెసిఆర్ కొద్దిసేపు ముఖ్య విషయాలు మాట్లాడినట్టు తెలుస్తోంది. అధికార పార్టీ వైఫల్యాలను, కుట్రలను ప్రశ్నించే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగానే సీఎం, పార్టీ మారిన ఎమ్మెల్యేల ప్రోద్భలంతోనే నీ ఇంటి పై దాడి జరిగింది.. ఇలాంటి దాడులకు.. భయపడొద్దు.. ఇలాంటివి ఉద్యమ సమయంలో ఎన్నో చూసాం.. అలా భయపడితే తెలంగాణ వచ్చేదా..? అని కెసిఆర్ పేర్కొన్నట్టు తెలిసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో, బయట గట్టిగానే నీ వాయిస్ ను వినిపించాలి.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి.. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా పోరాడాలి.. పార్టీ నీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది.. అని కెసిఆర్ పేర్కొన్నట్టు తెలిసింది. నిన్ను ఒక సంఘ విద్రోహ శక్తిగా ముద్ర వేసి.. దుష్ప్రచారం చేసి.. నిన్ను అదుపు చేయాలని చూస్తున్నారు.. దీని వెనక కాంగ్రెస్ పార్టీ కుట్ర ఉంది.. నువ్వు అన్యాయాలను అక్రమాలను ప్రశ్నించడంతోపాటు.. ప్రభుత్వాన్ని నిలదీయడం కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే నిన్ను టార్గెట్ చేశారు.

## గణేష్ నిమజ్జనం కోసం ఇబ్బందులు లేకుండా చూడాలి

### -రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ ):**
నేడు కరీంనగర్ లో జరిగే గణేష్ నిమజ్జనం కోసం మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నిమజ్జనం కోసం ఇక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని కరీంనగర్ కలెక్టర్ ,మున్సిపల్ అధికారులకు ఆదేశాలు శోభాయాత్ర సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ,నిమజ్జనం జరిగే ప్రదేశంలో లైటింగ్ ఇతర ఏర్పాట్ల పై సూచించారు.చెరువు వద్ద చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ స్థానిక సంస్థలు ,లక్ష్మి కిరణ్ రెవెన్యూ , మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ ,ఆర్డీవో ,పోలీస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**కరీంనగర్,సెప్టెంబర్ 15(నినాదం న్యూస్):**
చింతకుంట ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు. గత అనుభవాల దృష్ట్యా నిమజ్జనానికి వచ్చిన వాహనాలను త్వరితగతిన పంపే విధంగా క్రేన్లు పెంచాలని మైనింగ్ ఏడి కి సూచించారు.భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు.జెడ్పి సిఈఓ శ్రీనివాస్, మున్సిపల్ డీఈ గంగాధర్ కొత్తపల్లి మండల చింతకుంట గ్రామ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ ):**
స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ జిల్లా టిఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు టిఎన్జీవోల సంఘ భవనం వేద బ్రాహ్మణుల ఆశీర్వచనంలతో బ్యాండ్ భాజాలతో ఉద్యోగుల సంబరాలు మధ్య ఘనంగా జరిగాయి ఇట్టి కార్యక్రమాన్ని టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యోగులు నాయకులు సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు టిఎన్జీవోల సంఘం అధ్యక్ష కార్యదర్శులు క్లాసు ఫోర్ అధ్యక్ష కార్యదర్శులు డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద మొత్తంలో హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకుడు నాగుల నరసింహ స్వామి,ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్,టీజీవో నాయకులు మడిపల్లి కాళి చరణ్,అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి కిషన్, మహిళా అధ్యక్షురాలు శారద, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి ,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి,కార్యదర్శి శంకర్, నాయకులు రమేష్ గౌడ్, రవీందర్ రెడ్డి,మల్క రాజేశ్వరరావు, కరుణాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రజల కోసం పనిచేసేది బిజెపి పార్టీ

### -సభ్యత్వ నమోదు లో స్పీడ్ పెంచాలి
### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్) :**
దేశం కోసం ప్రజల కోసం బిజెపి పార్టీ పనిచేస్తుందని దేశ సంక్షేమమే బిజెపి పార్టీ లక్ష్యం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మడిపల్లి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు బాగుండాలంటే దేశంలో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు దేశ ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీగా బిజెపి అవతరించిందని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్రంలో బిజెపి సభ్యత్వాలు నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. సభ్యత్వాల నమోదు కొరకు ఏ గ్రామానికి వెళ్ళిన విశేష స్పందన లభిస్తుందని దేశ మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కూడా బిజెపి పాలన వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమి రెడ్డి నాయకులు రాచపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే గణేష్ నిమజ్జనం

- సిసి కెమెరాల నిఘాలో శోభాయాత్రలు
- పెద్దపల్లి జిల్లాలో నిమజ్జనం చేసే ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 15( నినాదం న్యూస్):**
గణేష్ నవరాత్రులు సోమవారంతో ముగియనున్నాయి. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పార్వతి తనయునికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు భక్తజనం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తొమ్మిది రోజులపాటు విశేష పూజలతో గణనాథున్ని భక్తులు కొలిచారు. తీరొక్క వంటకాలతో నైవేద్యాలు సమర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలతో గణేష్ మండపాలు సందడిగా మారాయి. నవరాత్రులు ముగియడంతో సోమవారం గణేశున్ని నిమజ్జనం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405 గణపతి విగ్రహాలను నెలకొల్పారు. వీటిని సోమవారం గోదావరి నదితోపాటు చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేయనున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగే చోట అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. నిమజ్జనం అర్ధరాత్రి వరకు కొనసాగే అవకాశం ఉండడంతో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. గణేష్ విగ్రహాలతో వచ్చే వాహనాలను క్రమబద్ధీకరించేందుకు అవసరమైన చర్యలపై పోలీసు అధికారులు దృష్టి సారించారు.

**గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ బందో బస్తు**
పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఆదివారం ఆయన పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని చెరువు, మంథని గోదావరిఖని గోదావరి వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను పరిశీలించారు. నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్ పెద్దపల్లి డీసీపీ చేతనఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సహకరించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతికి ఏర్పాట్లు చేశామని సిపి శ్రీనివాస్ తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామనారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షిస్తా మన్నారు. ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య తో పాటు శోభాయాత్రలో వాహనాల మూవమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలన్నారు. ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. చిన్న పిల్లలు, మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. నిమజ్జనం సమయంలో క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు, గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,టూటౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్‌తో మమేకమై ఓట్లు అడిగిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్):**
డా బిఆర్. అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ మామేకమై పట్టబద్రుల యంఎల్సి ఒటు ను అభ్యర్థించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.శారీరంకంగా మానసికంగా దృఢంగా ఉన్న వారు అనేక విజయాలను నముదు చేయడమే కాకుండా ఖ్యాతి గడిస్తారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టబద్రుల నయోజక వర్గ అభ్యర్థి డా వి.నరేందర్ రెడ్డి నేడు ఉదయం కరీంనగర్ జిల్లా కేద్రంలోని డా బి.అర్ అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించనటువంటి మార్నింగ్ వాక్ కార్యాక్రమానికి విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యారంగం పటష్టపర్చడానికి విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించటానికై అహర్నిశలు కృషిచేస్తూన్నామని చెప్పారు అదే విధంగా తెలంగాణలో పట్టభద్రుల పాత్ర చాలా ఎనలేనిదని తెలుపుతూ వారు చేసిన త్యాగాలు చాలా గొప్పనైనవని తెలిపారు. పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించటానికి తాను అన్ని రకాలుగా ప్రయత్నించడమే కాకుండా వాటిని అమలు పర్చేలా ఒత్తిడి తెస్తానని చెప్పారు.అదే విధంగా పలు సమస్యలను పరిష్కరించేదందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తానని చెప్పారు. ముఖ్యంగా వారికి స్వయం ఉపాధి పథకాలను అమలుపరుస్తామని తెలిపారు. విద్యరంగం పట్ల పూర్తి అవగహాన కల్గినవాడిగా సమాజంలో ఎదురవుతున్న సమస్యలు తెలిసినవాడిగా రాబోయే 2025 సం లో నిర్వహింపబడే పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా విద్యరంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూన్న నరేందర్ రెడ్డి ని పలు వాకర్స్ అసోసియేషన్ కార్యావర్గాలు వారిని ఘనంగా సన్మానించారు.

## శాస్త్ర సాంకేతికాభివృద్ధికి ఊతం ఇస్తున్న ఇంజనీర్లు



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ ):**
నాటి పాత రాతి యుగం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు మానవాళి అభివృద్ధి చేసిన శాస్త్రసాంకేతిక అభివృద్ధిలో సింహ భాగం ఇంజనీరింగ్ విభాగాలదే అని ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియోషన్ గౌరవాధ్యక్షులు కడారు అనంతరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'జాతీయ ఇంజనీర్స్ దినం' కార్యక్రమంలో మాట్లాడుతూ అత్యుత్తమ సివిల్ ఇంజనీర్‌గా విశిష్ట సేవలు అందించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం భారతీయులందరికీ గర్వకారణమని తెలిపారు. భారత జాతికి విశ్వేశ్వరయ్య చేసిన సేవలు నేటికీ మనకు ఊపిరిగా నిలుస్తున్నాయని కొనియాడారు. భారత రత్న, ఫాదర్ ఆఫ్ మాడ్రన్ మైసూర్, సర్, నైట్‌వుడ్ లాంటి పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య నేటి యువ భారతీయులకు, ముఖ్యంగా యువ ఇంజనీర్లకు దారి దీపంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఇంజనీర్ సిహెచ్ బుచ్చి రెడ్డి, టి లోకేశ్వర్ రెడ్డి దంపతులను గౌరవ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడారు అనంత రెడ్డి, డా బుర్ర మధుసూదన్ రెడ్డిలతో పాటు డా: ఎం ఎన్ రెడ్డి, సిహెచ్ రాజి రెడ్డి, సిహెచ్ రమేష్ రెడ్డి, బండ కిషన్ రెడ్డి, పి. వెంకట రెడ్డి తదితర సభ్యులు పాల్గొని ఇంజనీర్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తపెల్లి చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ ):**
కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలోని రాబోయే వినాయక నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా కొత్తపెల్లి చెరువులో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడానికి, కలెక్టర్ పమేలా సత్పతి,లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ,అలాగే కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , కార్పోరేషన్ కమీషనర్ చహాత్ బజపాయ్ ,ఆర్డీవో మహేశ్వర్ , ఎమ్మార్వో రాజేష్ కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు దగ్గరుండి నిమజ్జన కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను వారికి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్, ట్రాన్సకో ఏడి,డిఈ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం , ఆర్ అండ్ బి అధికారులు కార్పొరేషన్ అధికారులు డీఈలు, ఎస్సీలు ,ఏఈ లు, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది కార్పొరేషన్ సిబ్బంది అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు ఇట్టి ఏర్పాట్లను పర్యవేక్షించడానికి కలెక్టర్ వెంట రావడం జరిగింది. చెరువులో ఉన్న తుంగను తీపించడం చుట్టూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బారికేడ్లను నిర్మించారు. భూమిని చదును చేసి డస్ట్ చల్లించడం జరిగింది లైటింగ్ ఏర్పాట్లు అన్ని చక్కగా చేయాలని పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలియజేశారు.

## బిజెపి పాలనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

- బిజెపి సభ్యత్వాలు వేగంగా చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
ఇల్లంతకుంట మండలం లోని లక్ష్మాజీపల్లి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే పార్టీ బిజెపి పార్టీ అని యువత పెద్ద ఎత్తున బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని దేశం కోసం ధర్మం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా పెద్ద ఎత్తులో బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు ఇప్పటికే 18 కోట్ల సభ్యతలతో ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వం గల రాజకీయ పార్టీగా బిజెపి ఉందని తెలియజేశారు. ప్రతి కార్యకర్త తమ బూతులలో 200 పైగా సభ్యత్వాలను అయ్యేవిధంగా వేగవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల సభ్యత్వ కోఆర్డినేటర్లు మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, మాడ వెంకట్ రెడ్డి,నరసింహ రాజు, సమ్మిరెడ్డి,మాడ గౌతమ్ రెడ్డి, జెల్ల సుధాకర్, ఎండి సిరాజ్ అహ్మద్ ఖాన్, కంకణాల సురేందర్ రెడ్డి, అంతం ఎల్లారెడ్డి,నల్ల లింగారెడ్డి, మద్ది శ్రీనివాస్,తాళ్ళ లావణ్య పాపిరెడ్డి, కొత్త శ్రీనివాస్,బండి రమేశ్, తుంకుంట లింగారెడ్డి, నల్ల రాజిరెడ్డి,వేమ చంద్రమౌళి, అల్లాటి వీరన్న,ఒద్దరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారదాసు జన్మదిన వేడుకల్లో బోయినపల్లి వినోద్‌కుమార్



కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ )
బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు 69వ జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ నారదాసు నివాసంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, నారదాసు లక్ష్మణ్ రావు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్ గౌడ్, గంటల రేణుక, రోజా, సువర్ణ,శోభ, నయిమ్,లింగరావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేను ఏ తప్పు చేయలేదు, నిజం మాట్లాడటం నేరమా

- పరకాల సమ్మయ్య గౌడ్ అరెస్ట్
- రాజకీయంగా దెబ్బ తీయడం కోసమే కుట్ర తిప్పారపు సంపత్ టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
చెయ్యని నేరానికి అనవసరంగా తనను ఇబ్బందులకు గురి చేసేందుకు కొంతమంది రాజకీయంగా కుట్రపన్ని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ నిజం నిప్పులాంటిదని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు తిప్పారపు సంపత్ అన్నారు. ఆదివారం హుజరాబాద్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ మాట్లాడుతూ, నాగార్జున పాల డైరీలో పాల పొడితో పాలు తయారు చేస్తున్నారు అని అధికారులకు ఫిర్యాదు చేయగా నాపై కుట్ర చేస్తూ నా అనుచరుడు 15 లక్షల రూపాయలు అడిగినట్టు ఒక ఆడియో రికార్డు రిలీజ్ చేశారు ఆ కేసులో నాగార్జున పాల డైరీ యజమాని పుల్లూరి ప్రభాకర్ రావు తో 15 లక్షల రూపాయలు అడిగి మాట్లాడిన వ్యక్తి ని అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టి పోలీసులు నిన్న మేడారం యూట్యూబ్ ఛానల్ పరకాల సమ్మయ్య గౌడ్ అరెస్టు చేయడం జరిగింది. పోలీసులు 15 లక్షల రూపాయలు అడిగింది నా అనుచరుడు కాదని నేను డబ్బులు అడగలేదని నాపై పరకాల సమ్మయ్య గౌడ్ తదితరులు కుట్ర చేశారని పోలీసులు విచారణలో నిగ్గు తేల్చారు. నాలాంటి దళిత నాయకుడిపై ఇలా కుట్రలు చేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నాం.సమాజంలో ప్రశ్నించడమే నేరమైతే గతంలో కూడా ఈటల రాజేందర్ ప్రశ్నించినందుకు అనేక అక్రమ కేసులు పెట్టి నన్ను జైల్లో పెట్టడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కౌశిక్ రెడ్డిని ప్రశ్నించడంతో మళ్లీ నాపై కుట్రలు మొదలైనాయి ఇలా అయితే అసలు ప్రజాస్వామ్యం ఉందా లేదా అనే భయం లో దళితులు ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొంటున్నాం. నాగార్జున పాల డైరీ విషయంలో పోలీసులు నిజాలు తీర్చడం వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను కానీ దాని వెనకాల ఇంకా ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నా వారిపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేను తప్పు చేయలేదని నేను నాగార్జున డైరీ యజమాని డబ్బులు అడగలేదని నమ్మి నా పక్షాన ఉద్యమం చేసిన దళిత సంఘాలకు, ప్రజాసంఘాలకు, రిటైర్డ్ సిఐ భూమయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇకనుండి నాపై ఎవరు కుట్ర చేసినా సహించేది లేదని మా ఓపికను పరీక్షించవద్దని దళితులు కన్నెర్ర చేస్తే ఏ ఒక్కరూ గ్రామాలలో తిరగరని కొంతమంది కుట్ర చేసే నాయకులకు హెచ్చరిస్తున్నాను. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మల్లయ్య,సాయి అరుణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి బాధాకరం

### -నివాళులు అర్పించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి




**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్) :**
ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి పనిచేసిన గొప్ప నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి బాధాకరమని యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి అన్నారు. సమ్మిరెడ్డి మృతి విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం సమ్మిరెడ్డి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమ్మిరెడ్డి కుమారుడిని అతని కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ జనం మెచ్చిన నాయకుడిగా సమ్మిరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయాడని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్గా ఉన్నప్పుడు రైతుల పక్షాన ఉంటూ వ్యాపారులకు రైతులకు మధ్య వారధి ల పనిచేసి మార్కెట్ అభివృద్ధిలో తన మార్క్ పాలన అందించాడని ఆయన కొనియాడారు. గుండెపోటుతో సమ్మిరెడ్డి మృతి చెందడం బాధాకరంగా ఉందని వారి ఆశయాలను పూర్తిగా తీసుకొని వారి కుమారుడు ముందుకు సాగాలని కోరారు.

## ఓదార్పుతో మానసిక ఒత్తిడి

# మటుమాయం



**నేటి వేగవంతమైన జీవనంలో పాఠశాలకు వెళ్లే చిన్నారి విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురౌతున్నారు. వీటి నుంచి బయట పడే మార్గం తెలియక అవస్థలు పడుతున్నారు. కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రుల మరణం, ఆర్థిక సమస్యలు, పరీక్షల్లో తప్పడం, ప్రేమ విఫలం, నిరుద్యోగం, పెళ్లి కాకపోవడం, నమ్మి మోసపోవడం, సొంత ఇంటి నిర్మాణం, కుమార్తెల పెళ్లిళ్లు, వ్యాపారంలో నష్టాలు, శారీరక అనారోగ్యం... ఇలా పలు కారణాలతో ప్రజలు మానసిక ఒత్తిళ్ల బారిన పడుతున్నారు. వంశపారంపర్యంగా మానసిక జబ్బులకు లోనయ్యే అవకాశాలూ ఉన్నాయి.**




ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దెబ్బతిని ఓదార్చే పెద్ద దిక్కు లేక నేడు చిన్న సమస్యలకే యువత ఆత్మన్యూనతతో మానసిక సమస్యలకు గురౌతున్నారు. మానసిక ఒత్తిడిలో ఉన్న వ్యక్తుల్లో కోపం, చిరాకు, భయం, దిగులు, నిద్రలేమి ఉంటాయి. వీటికి తగిన చికిత్సలు పొందకుంటే క్రమేపీ శారీరక రుగ్మతలుగా మారతాయి. సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల, మానసిక వ్యాధుల పట్ల తగినంత అవగాహన లేదని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంట్లో మానసిక జబ్బుతో ఉన్న రోగి ఉంటే దానిని సరిగా గుర్తించకుండా గాలి సోకిందని, చేతబడి చేశారని నమ్మి బాధితులను గుళ్ల, గోపురాలు చుట్టూ తిప్పుతూ జబ్బును నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గర్భిణుల్లో సగటున 10 శాతం మంది, ప్రసవం తరువాత 13 శాతం మహిళలు డిప్రెషన్‌కు గురవుతున్నారు. వర్ధమాన దేశాల్లో ఈ శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. వర్ధమాన దేశాలకు చెందిన 15 శాతం గర్భిణులు, ప్రసవం తరువాత 19.8 శాతం మంది మహిళలు డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు తేలింది. పిల్లలు కూడా డిప్రెషన్‌తో బాధ పడుతున్నారని, భారత్‌లో 0.3 నుంచి 1.2 శాతం మంది చిన్నారులు డిప్రెషన్‌తో బాధ పడుతున్నారని, సకాలంలో వారికి మానసిక వైద్యం అందకపోతే అది వారి మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్' 2016లో భారతదేశంలోని 12 రాష్ట్రాల్లో చేసిన సర్వేలో అనేక ఆందోళనకర అంశాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే ప్రకారం 2.7 శాతం ప్రజలు డిప్రెషన్ వంటి మానసిక సమస్యలతో సతమత మవుతున్నారు. మన దేశంలో 15 కోట్ల మందికి మానసిక సమస్యల నుంచి ఉపశమనం కోసం సత్వర వైద్య సహాయం అవసరమనీ ఈ సర్వే తేల్చింది. సైన్స్ జర్నల్ లాన్సెట్‌లో 2016లో ప్రచురితమైన ఒక నివేదిక.. దేశంలో మానసిక వైద్య సహాయం అవసరమైన ప్రతి 10 మందిలో కేవలం ఒక్కరే అలాంటి సేవలు పొందగలుగు తున్నారని చెప్పింది. మరోవైపు భారత్‌లో ఏటా మానసిక సమస్యలతో సతమత మవుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇది ఇలాగే కొనసాగితే పదేళ్ల తరువాత ప్రపంచంలో మానసిక సమస్యల బారినపడిన వారిలో మూడింట ఒక వంతు భారతీయులే ఉండొచ్చని ఆ నివేదిక అంచనా వేసింది. ఢిల్లీకి చెదిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్లీడ్ సైన్సెం (ఐహెచ్‌బీఏఎస్) డైరెక్టర్, గత నలభయ్యే ళ్లుగా సైకియాట్రిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ నిమిష్ దేసాయ్ "కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భారత్‌లో పాశ్చాత్త్యీకరణ శరవేగంగా జరుగు తుండడంతో కొత్త సాంకేతికతల ఆవిర్భావం కూడా ఒత్తిళ్లకు కారణం కావొచ్చు. అందుకే సరైన అభివృద్ధి కావాలా? సరైన మానసిక ఆరోగ్యం కావాలా అన్న ప్రశ్న ఉదయిస్తుంద"న్నారు. మానసికంగానూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఇప్పుడు చాలామంది గుర్తించారని వైద్యులు చెబుతు న్నారు. అయితే, ఇప్పటికీ సమాజంలో చాలామంది మానసిక సమస్యలకు గురవడాన్ని, దాన్నుంచి బయట పడేందుకు చికిత్స తీసుకోవడాన్ని తప్పు పనిగానే భావిస్తున్నారని, బయటకు చెప్పుకోవడం లేదనీ వైద్యులు చెబుతున్నారు. టీనేజర్లు, యువతను డిప్రెషన్‌లోకి నెడుతున్న కారణాల్లో సోషల్ మీడియా కూడా ఒకటని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. పిల్లలలో కూడా సోషల్ మీడియాలో స్టేటస్ అప్‌డేట్ చేయడం వంటి విషయాల నుంచి అనేక అంశాలు ఒత్తిడి పెంచు తున్నాయి. దేశంలో మానసిక సమస్యలు ఓ వైపు పెరిగిపోతుంటే మానసిక వైద్య నిపుణుల కొరత కూడా అంతకుమించి పెరుగుతోంది. అమెరికాలో సైకాలజి స్టులు, సైకియాట్రిస్ట్‌లు 60 వేల నుంచి 70 వేల మంది ఉండగా భారత్‌లో వారి సంఖ్య 10 వేల లోపే. ప్రస్తుతమున్న అవసరాల పరంగా చూసుకున్నా దేశంలో కనీసం మరో 15 వేల మంది మానసిక వైద్య నిపుణుల అవసరం ఉంది. మానసిక ఒత్తిడిలో ఉన్న వారికి తగిన చేయూతనిచ్చి ఓదార్పు మాటలు చెప్పడం చాలా ముఖ్యం. తగిన ఓదార్పుతో బాధితులు భవిష్యత్తులో డిప్రెషన, ఇతర మానసిక సమస్యలకు గురి కాకుండా రక్షించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇలా ఓదార్పు నిచ్చే వ్యక్తులు సైకియాట్రిస్టులు కానక్కర్లేదనీ, సొంత కుటుంబ సభ్యులు లేదా మిత్రులు కావచ్చునీ సూచించింది. సైకాలజిస్టులతో పాటు ఆసక్తి ఉన్న సైన్స గ్రాడ్యుయేట్లకు తగిన శిక్షణ ఇచ్చి వీరిని మానసిక ఒత్తిడి తగ్గించే విధంగా ప్రథమ చికిత్సలు (కౌన్సెలింగ్) ఇచ్చే నిపుణులుగా వినియోగించు కోవాలని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. మానసిక ఒత్తిడికి గురి చేసే మనస్సే...మానసిక ఒత్తిడిని తగ్గించే ఆయుధంగా కూడా ఉపయోగ పడుతుంది. ఒత్తిడిని పెంచే ఆలోచనలకు స్వస్తి చెప్పి.. మనస్సును ఆహ్లాదపరిచే ఆలోచనలకు రూపకల్పన చేయాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. చక్కటి సెలయేరు, పక్షుల కిలకిల రావాలు, సుందర మైన దృశ్యాలను, పచ్చిక బయళ్లను, రంగుల పక్షులను ఊహించుకుంటే మానసిక ఒత్తిడి తగ్గుతుందని చెబుతున్నారు. ఇదే రీతిలో యోగా, ధ్యానం, సంగీతం, రిలాక్సేషన్ వంటివి కూడా దీనికి బాగా ఉపయోగ పడతాయి. ఒత్తిడిని తగ్గించే మరో మార్గం ఏదో ఒక హాబీని అలవర్చు కోవడం. ప్రతి రోజూ నిర్ణీత సమయంలో వాకింగ్ చేయడం, ఈత కొట్టడం, సైక్లింగ్ చేయడం, చిత్రలేఖనం, చక్కటి సంగీతం వినడం ఎలా ఏదో ఒకటి ఎంచుకోవాలి. పెద్దవారైతే దైవ పూజలో, పుస్తక పఠనంలో గడపవచ్చు. ఒత్తిడిలో ఉన్నప్పుడు, కూర్చువాలి లేదా నిశ్శబ్దమైన, సౌకర్యవంతమైన ప్రదేశంలో పడుకోవాలి. కళ్లను మూసివేసి, ముక్కు ద్వారా శ్వాస తీసుకుంటూ 5 అంకెలు, ఆపై శ్వాస వదులుతూ 5 అంకెలు లెక్కపెట్టాలి. రిలాక్స్ అయ్యేంతవరకు 5 లేదా 6 సార్లు పై పద్ధతిని పునరావృతం చేయాలి. అప్పుడు ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి అనేది జీవితంలో ఒక తప్పించలేని భాగం, తగ్గించేందుకు కృషి చేయాలి...

**అరటిపండు తింటే మానసిక ఒత్తిడి మటుమాయం**

అరటిపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో పొటాషియం, ఇతర మినరల్స్ శరీరానికి ఎంతో అవసరం. అరటిపండు తింటే బరువు తగ్గుతారు. మానసికంగా ఆరో గ్యంగా... అరటిపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుం ది. దీనిలో పొటాషియం, ఇతర మినరల్స్ శరీరానికి ఎంతో అవసరం. అరటిపండు తింటే బరువు తగ్గుతారు. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. అరటి పండులో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉంటుంది. ట్రిప్టోఫాన్ సెరటోనిన్ హార్మోన్‌గా మారుతుంది. మెదడులో సెరటో నిన్ హార్మన్ స్థాయిలు తగ్గిపోతే మానసికి ఒత్తిడికి దారితీ స్తుంది. సెరటోనిన్ నిల్వలు తగ్గిపోవడానికి శారీరక లక్షణాలు, మానసిక ఒత్తిడి, ఉద్రేకం వంటివి ప్రధాన కారణాలు. అరటిపండు తినడం వల్ల మెదడులో సెరటోనిన్ విడుదల పెరిగి, మానసిక ఒత్తిడి తగ్గిపోతుంది. ఒక అరటిపండు తింటే 3 గ్రాముల ఫైబర్, 100 క్యాలరీలు లభిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి అరటి పండు మంచి స్నాక్. అరటిపండు తింటే తొందరగా ఆకలి వేయదు. రోజులో అవసరమైన 12 శాతం ఫైబర్ అరటి పండు తినడం వల్ల లభిస్తుంది. అరటిపండులో మెగ్నీషి యం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఇవి మెదడు చురుగ్గా పనిచేసేందుకు దోహదపడతాయి.అరటిపండు తింటే శరీరంలో క్యాల్షియం నిల్వలు పెరుగతాయి. క్యాల్షియం ఎముకల్ని దృఢంగా చేస్తుంది.

## అవని

### మునగాకు చేసే మేలు తెలిస్తే..
### తినకుండా ఉండరు..!



మనకు ప్రకృతి ఎన్నో విధాలుగా సాయపడు తుంది. ప్రకృతిసిద్ధంగా లభించే చెట్ల ద్వారా మన కు ఆహారంతోపాటు ఔషధాలు కూడా మెండుగా లభిస్తాయి. ఆహారంగా ఉపయోగపడే కొన్ని మొక్క లు మన ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. అలాంటి వాటిలో మునగ కూడా ఒకటి. మునగా కును ఆకు కూరగానో, పప్పులో కలెగూరగానో లేదంటే పచ్చడిగానో చేసుకుని తినడంవల్ల ఆరో గ్యానికి చాలా మేలు జరుగుతుంది. మరి మునగా కుతో కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో చూద్దాం..

**ప్రయోజనాలు..** వర్షాకాలంలో మునగాకును ఎక్కువగా వాడటంవల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. అంతేగాక ఈ కాలంలో తరచుగా వచ్చే జలుబు, దగ్గులాంటి ఇబ్బందుల నుంచి కూడా బయటపడవచ్చు. పాలకూరతో పోలిస్తే మునగాకులో మూడు రెట్లు ఎక్కువగా ఐరన్ ఉంటుంది. అరటిపండు కంటే ఏడు రెట్లు ఎక్కువగా మెగ్నీషియం లభిస్తుంది. పాలల్లో కంటే రెండు రెట్లు ఎక్కువగా ప్రొటీన్లు ఉంటాయి. ఈ ఇనుము, మెగ్నీషియం మనల్ని త్వరగా అలసటకు గురికాకుండా చేస్తాయి. మునగాకులో ఎక్కువగా ఉండే పీచువల్ల కాస్త తినగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల మునగాకును నిత్యం వాడటంవల్ల అతిగా తినడం అనే సమస్య తీరుతుంది. మునగాకులో ఉండే క్లోరోజనిక్ ఆమ్లం కొవ్వును కరిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సాయపడు తుంది. మునగలోని విటమిన్-ఎ చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. మునగాకులోని అమైనో ఆమ్లాలు ప్రొటీన్ ఉత్పత్తికి తోడ్పతాయి. ఈ ప్రొటీన్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధ కాన్ని నివారిస్తుంది. కడుపులోని పుండ్లు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది.




NINADAM
# MARKET

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధర..

### తులం పసిడి ధర రూ. 75,000 దిశగా అడుగులు



బంగారం ధర చుక్కలను తాకుతోంది. సెప్టెంబర్ 15 ఆదివారం బంగారం భారీగా పెరిగింది. తులం బంగారం పై ఏకంగా 400 రూపాయలు పైన పెరిగింది. దీంతో పసిడి ధరలు ఇలా నమోదు అయ్యాయి. 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర 74,900 రూపాయలు పలుకగా. 22 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర 68,700 రూపాయలు పలికింది. బంగారం ధరలు భారీగా పెరగడం వెనుక అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులతో పాటు దేశీయంగా ఉన్న డిమాండ్ కూడా కారణంగా చెప్పవచ్చు. మన దేశంలో ఫెస్టివల్ సీజన్ ప్రారంభం కాబోతోంది. దసరా దీపావళి ధన త్రయోదశి సందర్భంగా పెద్ద ఎత్తున బంగారం ఆభరణాలు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న డిమాండ్ రీత్యా పసిడి ధరలు భారీగా నమోదయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఇక దీనికి తోడు బంగారం ధరలు పెరగడానికి మరో ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడిన డిమాండ్ కూడా ప్రధానమని చెప్పవచ్చు. ఎందుకంటే అమెరికా మార్కెట్లో ఒక ఔన్సు బంగారం ధర 2650 డాలర్ల వద్దకు చేరింది. గత వారంతో పోల్చితే బంగారం ధర ఏకంగా 150 డాలర్లు పెరిగింది. దీంతో బంగారం ధరలు దేశీయంగా కూడా భారీగా పెరుగుతున్నాయి. దీనికి తోడు అమెరికాలో ఆర్థిక సంక్షోభం వస్తుందని వార్తలు వస్తున్నాయి. అటు డాలర్ కూడా 9 నెలల కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు ఇన్వెస్టర్లు ఎక్కువగా మొగ్గు చూపిస్తారు. ఎందుకంటే స్టాక్ మార్కెట్లోనూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు ఒడిదుడుకులకు లోనైనా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. ఎందుకంటే బంగారం అనేది సురక్షితమైన పెట్టుబడి స్థానం. అందుకే పసిడి ధరలు ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో డిమాండ్ పెరిగి భారీగా పెరుగుతాయి. బంగారం ధరలు ప్రస్తుతం ఆల్ టైం గరిష్ట స్థాయి 75 వేల సమీపానికి చేరాయి. రెండు ఇలాగే కొనసాగితే 80 వేల రూపాయలు తాకడం పెద్ద కష్టం కాదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మూడు వేరియంట్లతో మామూలుగా లేదుగా 'విండ్సర్'

ఎలక్ట్రిక్ కార్లకు మన దేశంలో విపరీమైన ఆదరణ లభిస్తోంది. దానికి అనుగుణంగా ఈ మార్కెట్ కు అనేక కొత్త కార్లు పరిచయమవు తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రఖ్యాత ఎంజీ మోటార్స్ ఇండియా నుంచి కొత్త ఎంజీ విండర్స్ ఎలక్ట్రిక్ కార్ విడుదలైంది. ఆధునిక టెక్నాలజీతో, అన్ని ఫీచర్లతో, ఆకట్టుకునే లుక్ తో దీన్ని విడుదల చేశారు. ఈ కంపెనీ నుంచి గతంలో జెడ్ ఎస్, కామెట్ అనే పేర్లతో ఈవీలు విడుదలయ్యాయి. ఇప్పుడు మూడో కారును ఆవిష్కరించారు. కొత్త కారు మూడు రకాల వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. వాటి ఫీచర్లు, ఇతర ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి.

**అక్టోబర్ 3 నుంచి బుక్కింగ్‌లు..** ఎంజీ విండ్సర్ ఈవీ బుకింగ్‌లు అక్టోబర్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెస్ట్ డ్రైవ్‌లు సెప్టెంబర్ 25 నుంచి మొదలవుతాయి. బుక్కింగ్ చేసుకున్నవారికి అక్టోబర్ 12వ తేదీ నుంచి డెలివరీలు చేస్తారు. కొత్త ఎంజీ విండ్సర్ ఈవీ ధర రూ.9.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి మొదలవుతుంది.

**మూడు రకాల వేరియంట్లు...** విండ్సర్ ఈవీ మూడు రకాల వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ఎక్సైట్, ఎక్స్‌క్లూజివ్, ఎసెన్స్ అనే పేర్లతో లభిస్తాయి. ఈ మూడు వేరియంట్లు 136 హెచ్ పీ శక్తి, 200 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేసే ఫ్రంట్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటార్‌తో నడుస్తాయి. ఇ-మోటార్ 38కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఆధారంగా రూపొందించారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 331 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది.

**ఎంజీ విండ్సర్ ఎక్సైట్...**

ఎంజీ విండ్సర్ ఎక్సైట్ వెర్షన్ రూ.9.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంది. దీన్ని ఎంట్రీ లెవల్ వేరియంట్ అని పిలుస్తారు. వీల్ కవర్‌లతో కూడిన 17 అంగుళాల స్టీల్ వీల్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, గ్లాస్ యాంటెన్నా, ఫ్రంట్ ఆర్మ్‌రెస్ట్, 60:40 వెనుక సీట్ స్ప్లిట్‌తో కూడిన ఫ్యాబ్రిక్ సీట్లు, ఎల్ఈడీ లగేజ్ ల్యాంప్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్ లు, టెయిల్ ల్యాంప్ లు, ఇల్యూమినేటెడ్ ఫ్రంట్ లోగో, వెనుక ఏసీ వెంట్స్, ఎల్ఈడీ ఫ్రంట్ రీడింగ్ లైట్, వైర్‌లెస్ యాపిల్ కార్ ప్లే/ఆండ్రాయిడ్ ఆటోతో 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆరు స్పీకర్లు, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోళ్లు, 3.3 కేడబ్ల్యూ పోర్టబుల్ ఛార్జింగ్ కేజీ, ముందు, వెనుక డిస్క్ బ్రేకలు, ఆటో హోల్డ్‌తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, రెయిన్ సెన్సింగ్ వైపర్లు, ఆటో హెడ్‌ల్యాంప్‌లు ఏర్పాటు చేశారు.


**ఎంజీ విండ్సర్ ఎక్స్‌క్లూజివ్..**

దీనిలో 15.6 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 8.8 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఎంజీ యాప్ స్టోర్, జియో ఫైబర్ ను ఉపయోగించుకునే హెూమ్-టు-కార్, రియర్ వ్యూ మానిటర్, డిజిటల్ కీ, రిమోట్ కార్ లాక్/అన్‌లాక్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఇంకా అదనంగా వైఫై కనెక్టివిటీ, 18 అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్‌లు, క్రోమ్ విండో బెల్ట్‌లైన్, లెథెరెట్ స్టీరింగ్ వీల్, లెథెరెట్ డ్యాష్‌బోర్డ్, లీథెరెట్ సీట్లు, స్మార్ట్ ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, పవర్ ఫోల్డింగ్ ఓఆర్వీఎంలు, కప్‌హోల్డర్‌తో వెనుక ఆర్మ్‌రెస్ట్, 360 డిగ్రీ కెమెరా, టీపీ ఆటో డిమ్మింగ్ ఐఆర్ వీఎం, వైర్‌లెస్ ఛార్జర్, బహుళ భాష వాయిస్ ఆదేశాలు, వాలెట్ మోడ్ ఆకట్టుకుంటున్నాయి. ఎంజీ విండ్సర్ ఎక్స్‌క్లూజివ్ ఈవీని మిడ్-స్పెక్ వేరియంట్ గా పిలుస్తారు. ఎక్సైట్‌లో ఉన్న అన్ని ఫీచర్లనూ దీనిలో ఏర్పాటు చేశారు. దీని ధరను ఇంకా ప్రకటించలేదు.

**ఎంజీ విండ్సర్ ఎసెన్స్..**

ఎంజీ విండ్సర్ ఎసెన్స్ ఈవీలో పైన తెలిపిన రెండు వేరియంట్లలోని ఫీచర్లు ఏర్పాటు చేశారు. వాటికి అదనంగా యాంబియంట్ లైటింగ్, పీఎం 2.5 ఫిల్టర్, ఇన్ఫినిటీ 9 స్పీకర్ ఆడియో సిస్టమ్, 7.4 కేడబ్ల్యూ ఏసీ ఫాస్ట్ ఛార్జర్, గ్లాస్ రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ అదనపు ఆకర్షణ. ఈ వేరియంట్ ధరను కూడా ఇంకా వెల్లడించలేదు.

## కాకాటూ ట్రెడ్ మీల్..
### ఇంట్లోనే వాకింగ్, రన్నింగ్ అన్నీ..



కాకాటూ ట్రెడ్ మీల్.. చిన్నగా ఉండేలా డిజైన్ చేసిన కాకాటూ సీటీఎమ్ ట్రెడ్ మీల్ ఏ ఇంటిలో నైనా చక్కగా ఇమిడిపోతుంది. దీనిలోని మూడు విభిన్న ఇంక్లైన్ విభాగాలు వ్యాయామ సెషన్ కు బాగా ఉపయోడపడ తాయి. 5 అంగుళాల ఎల్ఈడీ స్క్రీన్ లో వేగం, దూరం, క్యాలరీ, పల్స్ తదితర వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి. దాదాపు 90 కిలోల బరువును చాలా సులువుగా మోస్తుంది. కాకాటూ ట్రెడ్ మీల్ రూ.16, 990కు అందుబా టులో ఉంది. లైఫ్ లాంగ్ ఫిట్ ప్రో.. లైఫ్ లాంగ్ ఫిట్ ప్రో ట్రెడ్ మిల్ లో మాన్యువల్ ఇంక్లైన్ ఫీచర్, 12 ప్రీసెట్ వర్కౌట్ మోడ్‌లు, డెక్ కింద 8 రబ్బర్ ప్యాడ్‌లు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. వ్యాయామం చేసుకోవడానికి అన్ని విధాలా ఎంతో ఉపయోగపడుతుంది. ఈ మెషీన్ లోని ఏయూఎక్స్ కనెక్టివి టీ ఫీచర్‌తో వ్యాయామం చేసుకుంటూ పాటలు వినవచ్చు. అమె జాన్‌లో రూ.16,299కు ఈ ట్రెడ్ మిల్ అందుబాటులో ఉంది. ఫిట్ కిట్ కల్ట్ ఎఫ్టీ98.. దీనిలోని 3 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. అలాగే ఒకటి నుంచి 12.8 కేఎంపీహెచ్ వేగంతో వ్యాయామం చేసుకునే అవకాశం ఉంది. దాదాపు వంద కిలోల బరువును ఈ మెషీన్ సునాయాసంగా మోస్తుంది. ఎల్ఈడీ డిస్ ప్లేలో వేగం, సమయం, దూరం, బర్న్ అయిన కేలరీలను తెలుసుకోవచ్చు. 12 ప్రీసెట్ వర్కౌట్ మోడ్‌లు కలిగిన ఫిట్ కిట్ కల్ట్ ఎఫ్టీ98 ట్రెడ్ మిల్ రూ.15,999కు అందుబాటులో ఉంది. **స్పార్నోడ్ ఫిట్‌నెస్..** స్పార్నోడ్ ఫిట్‌నెస్ ట్రెడ్ మిల్ సుమారు వంద కిలోల బరువును సునాయాసంగా మోస్తుంది. దీన్ని అసెంబుల్ చేయడం చాలా సులభం. నడక, జాగింగ్, రన్నింగ్‌కు అనువైనది. 1-12 కేటఎంపీహెచ్ వేగం ఉంటుంది. 1.75 హార్స్‌పవర్ మోటార్ కలిగిన స్పార్నోడ్ ట్రెడ్‌మిల్ ధర: రూ. 17,499.పవర్ మ్యాక్స్ ఫిట్‌నెస్.. మాన్యువల్ ఆపరేటింగ్ ఫంక్షన్ గల పవర్ మ్యాక్స్ ఫిట్‌నెస్ ట్రెడ్‌మిల్ తో ఎన్నో లాభాలున్నాయి. విండో ఎల్ సీడీ డిస్‌ప్లేలోట హృదయ స్పందన రేటు, వేగం, సమయం, దూ రం, కేలరీలను తెలుసుకోవచ్చు. దీనిలోని యాంటీ బాక్టీరియల్ కోట్ ఫినిషింగ్ కారణంగా ఎప్పుడు పరిశుభ్రంగా ఉంటుంది. ఈ ట్రెడ్‌మిల్‌పై జాగింగ్, స్టెప్పింగ్, ట్విస్టింగ్, పుష్ అప్ బార్ తదితర వ్యాయామా లు చేసుకోవచ్చు. పవర్ మ్యాక్స్ ట్రెడ్‌మిల్ ధర: రూ. 13,499.

## బిందాస్‌గా డబ్బులు సంపాదించాలా.? బెస్ట్ బిజినెస్ ఐడియా..



మంచి ఉద్యోగం చేయాలి, ఆ తర్వాత నాలుగు రాళ్లు వెనకేసుకోవాలి. ఆ తర్వాత ఒక మంచి వ్యాపారాన్ని ప్రారంభించి మన కాళ్లపై మనం నిలబడాలి. చాలా మందిలో ఉండే ఆలోచనే ఇది. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ఒకప్పటిలా ఉద్యోగం చేశాక, వ్యాపారం చేద్దామనుకునే వారితో పోల్చితే చదువు పూర్తికాగానే వ్యాపారం చేయాలనే వారి ఆలోచన పెరుగుతోంది. ఒక రకంగా చెప్పాలంటే చదివిన చదువుతో సంబంధం లేకుండా వ్యాపారం చేస్తూ లక్షల్లో ఆర్జిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అయితే ఇప్పటికీ నష్టాలు వస్తాయన్న భయంతో చాలా మంది వ్యాపారం చేయడానికి వెనుకడుగు వేస్తుంటారు. అయితే మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, అధునాతన పద్ధతులను పాటిస్తే నష్టమనే మాటే లేకుండా ఎంచక్కా లాభాలు ఆర్జించవచ్చు. అలాంటి ఓ బెస్ట్ బిజినెస్ ఐడియాల్లో నిమ్మసాగు ఒకటి. కాలంతో సంబంధం లేకుండా నిమ్మకాయలను డిమాండ్ ఉంటుంది. ఇలాంటి వ్యాపారాన్ని ప్రారంభిస్తే ఊహకందని లాభాలను ఆర్జించవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో ఒక్కో నిమ్మకాయ ఏకంగా రూ. 5 పలుకుతోంది. ఇలాంటి సాగను పండిస్తే కళ్లు చెదిరే లాభాలు ఆర్జించవచ్చని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నిమ్మసాగు చేయాలంటే ముందుగా మీకు కొంత స్థలం ఉండాలి. ఇతర పంటలతో పోల్చితే నిమ్మసాగుకు నీరు చాలా తక్కువ అవసరపడుతుంది. సుమారు ఎకరం భూమిలో 100 చెట్లను నాటొచ్చు. ప్రస్తుతం మార్కెట్లో ఒక్కో నిమ్మ మొక్క ధర రూ. 30గా ఉంది. మార్కెట్లో ఎన్నో నాణ్యమైన నిమ్మమొక్కలు అందుబాటులో ఉన్నాయి. అయితే నిమ్మ మొక్కలు నాటిన వెంటనే పంట అందుబాటులోకి రాదు. కనీసం మూడేళ్లు ఎదురు చూడాల్సి ఉంటుంది. మూడేళ్ల తర్వాత ఇక నిరంతరం దిగుబడి వస్తూనే ఉంటుంది. దిగుబడి విషయానికొస్తే చెట్టు సాంద్రతపై ఆధారపడి ఉంటుంది. ఇది నేల స్వభావంపై ఆధారపడి ఉంటుంది. లాభాల విషయానికొస్తే ఏడాదిలో సుమారు రెండు నుంచి మూడుసార్లు కోతకు వస్తాయి. నిమ్మ చెట్టు విస్తీర్ణం ఆధారంగా ఏడాదికి ఒక్క చెట్టు సుమారు 500 కిలోల నిమ్మకాయల దిగుబడి వస్తుంది.

# మలేరియా వ్యాధి పట్ల అవగాహన అవసరం

**సెప్టెంబర్ 16... సర్ రోనాల్డ్ రాస్ వర్ధంతి**

ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం అత్యవసరం. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్ధం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు.సర్ రోనాల్డ్ రాస్ (13 మే, 1857 , 16 సెప్టెంబర్, 1932) బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త. ఆయనకు మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని బుజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. భారతీయ వైద్య సేవలో 1881 లో ప్రవేశించి 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు.1895 మార్చి 20న ఆయన లండన్ నుండి బయలుదేరి, ఏప్రిల్ 24న సికింద్రాబాదు చేరాడు. కస్టమ్ ఆఫీసులో తన సామాను క్లియర్



కావడానికి ముందే, అతను నేరుగా బొంబాయి సివిల్ హాస్పిటల్ కి వెళ్లి, మలేరియా రోగుల కోసం వెతుకుతూ రక్త నమూనాలు సేకరించడం ప్రారంభించాడు. రాస్ మే 1895 లో దోమల కడుపు లోపల మలేరియా పరాన్నజీవి ప్రారంభ దశలను గమనించి నప్పుడు తన పరిశోధనలో మొదటి ముఖ్యమైన అడుగు వేశాడు. 1896 జూన్‌లో ఆయనను సికింద్రాబాద్‌కు బదిలీ చేశారు. రెండు సంవత్సరాల పరిశోధన వైఫల్యం తరువాత, జూలై 1897 లో అతను సేకరించిన లార్వా నుండి 20 వయోజన "గోధుమ" దోమలను సంవర్ధనం చేయగలిగాడు. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. రొనాల్డ్ రాస్ భారతదేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో జన్మించాడు. ప్రస్తుతం "మినిస్టర్స్ రోడ్"గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు "సర్ రోనాల్డ్ రాస్ రోడ్" అనేవారు.మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషలతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణజీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి మలేరియాను కలిగిస్తాయి.దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషలతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది.చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించ వచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు.1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**

## నిఘా నీడలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

**మంథని టౌన్ సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సి సి, డ్రోన్ కెమెరా నిఘా నీడలో నిర్వహించాలని రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ఆయా సిబ్బందికి ఆదేశించారు. ఆదివారం మంథని పట్టణంలో పోలీస్, మున్సిపల్ సిబ్బంది తో కలిసి గోదారి ప్రాంతాన్ని పరిశీలించి సమీక్షించారు. మంథని గోదారి నది వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు,అవాంచనియా సంఘటనలు, జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. పోలీస్ బందోబస్తు మధ్య అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర లో కావాలని ఎవరైనా శాంతికి భంగం కలిగించి అగ్రిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి సమయం మించకుండా తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించి ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా




చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదే అంటూ ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని, చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంథని సీఐ రాజు తోపాటు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో నీట్ జీఓ నెంబర్ 33రద్దు చేసి స్థానికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తు తెలంగాణ భవన్ నుండి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరిన సందర్భంగా పోలీసులు అక్రమంగా విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించడం వల్ల తమ పోరాటం ఆగదని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ అన్నారు.నీట్ 33జీఓ వలన తెలంగాణ రాష్ట్రంలో 24వేల మంది విద్యార్థులకు నీట్ లో ప్రవేశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి స్వామి యాదవ్ లను పోలీసులు హైదరాబాదు బొల్లారంలోని పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు

**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాశెట్టి గంగారం విజ్ఞాన్ భవన్ సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల11నుండి 17వరకు నిర్వహించే 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ నాయకులు బజార్ ఏరియాలో గల భగత్ సింగ్ స్తూపం వద్ద గల జెండాను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,పట్టణ కార్యాలయంలోని జెండాను జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,రైల్వే స్టేషన్ ఏరియాలోని జెండాను ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి,స్టేషన్ రోడ్ కాలనీలో గల జెండాను జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య లు ఆవిష్కరించారు.అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతు ఆనాడు సుమారు 4వేల500మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలర్పించి తెలంగాణను నైజం నవాబుల నుండి విముక్తి చేశారని,ఆనాడు జరిగిన ఉద్యమంలో ఎలాంటి పాత్ర పోషించని బిజెపి తెలంగాణ సాయుధ పోరాటానికి హిందు,ముస్లింల మధ్య వైరంగా చిత్రీకరిస్తు చరిత్రను తప్పుదారి పట్టిస్తుందన్నారు.వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతు దున్నేవాడికె భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం కాళ్ళు మొక్కుతా బాంచన్ దొర అనే చేతులే బంధుక్ లు పట్టి భరిషలు చేతబట్టి



3వేల గ్రామాలను విముక్తి చేసి10లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత సిపిఐ కమ్యూనిస్టు పార్టీదే అని అన్నారు.నైజాం నవాబులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి లొంగిపోవడం ద్వారా తెలంగాణకు విముక్తి లభించిందని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,దాగం మల్లేష్,బొంతల లక్ష్మీనారాయణ,దుర్గరాజు,అక్కపల్లి బాపు,కొండు బానేష్,డిఆర్ శ్రీధర్,బియ్యాల ఉపేందర్,కొంకుల రాజేష్,బియ్యాల వెంకటస్వామి,తిరుపతి గౌడ్,మీనుగు లక్ష్మీనారాయణ,మేకల రాజేశం,రత్నం ఐలయ్య,బొంకూరి రామచందర్,రత్నం రాజం,మంతెన రమేష్,నాగేశ్వర్,పుట్ట శ్రీనివాస్,నంది అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 15 నినాదం:**
కళ్లెం తిరుపతిరెడ్డి తండ్రి రాజిరెడ్డి,45 సం,రాలు అను అతను జీవితంపై విరెక్తి చెంది ఆదివారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జూలపల్లి మండల కేంద్రంలోని చోటు చేసుకుంది.కళ్లెం తిరుపతి రెడ్డికి గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం అయినది.అతనికి సంతానం కలగలేదు.భార్య కూడా గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది.అప్పటి నుండి తిరుపతి రెడ్డి పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ ఎవరైనా సద్దు చెప్పడానికి వెళ్తే,వారిని కొట్టేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఇంటి వద్దనే ఉండేవాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడి తండ్రి రాజిరెడ్డికి అనారోగ్య కారణంగా మృతుడి తల్లి కరీంనగర్ ఆసుపత్రికి తీసుకువెళ్లి అక్కడే ఉంది. ప్రతిరోజు ఉదయాన్నే లేచి తరుపతిరెడ్డి ఆదివారం ఉదయం 9 గంటల వరకు నిద్ర లేవకపయేసరికి కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చిందని తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులు ఇంటి వద్దకు వెళ్లి చూసేసరికి,ఇంట్లో లోపలి వైపు గడి పెట్టి మంచంపై పడుకొని ఉన్న తిరుపతిరెడ్డిని ఎంత పిలిచిన పలకలేదని కుటుంబ సభ్యులు వివరించారు.దీంతో కిటికీ అద్దాలను పగలగొట్టీ లోపలికి వెళ్లి చూసేసరికి తిరుపతి రెడ్డి మృతి చెంది ఉన్నాడని మృతుని బంధువులు తెలిపారు.మంచం ప్రక్కనే పురుగుల మందు డబ్బా కూడా ఉండడంతో వెంటనే మృతుడి తల్లి నరసమ్మ కు వారి బంధువులు విషయం తెలియగానే వెంటనే మృతుని తల్లి నరసమ్మ జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాగజ్ నగర్ సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్ లో ఆదివారం ప్రజా బంధు పాల్వాయి పురుషోత్తం రావు గారి 25వ వర్ధంతి సందర్భంగా ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.మొదట జ్యోతి ప్రజ్వలన చేసి పాల్వాయి పురుషోత్తం రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ స్వర్గీయ ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు గారి ఆశయ సాధన కోసం తరచూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 వేల మందికి లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని అన్నారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో డా.సీతారాం, హృదయ సంబంధ నిపుణులు డా. కిరణ్ కుమార్, నరాల స్పెషలిస్ట్ డా. అరుణ్ శేషు, కిడ్నీ వ్యాధుల స్పెషలిస్టు డా. రాకేష్, మూత్రాశయ సంబంధ స్పెషలిస్టు డా. రేవంత్ వర్మ, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. శ్రీధర్, జనరల్



ఫిజీషియన్ డా. సాయి వివేక్, జనరల్ సర్జన్లు డా.రాజకుమార్,డా. సుధాకర్, ఎముకల వైద్యులు డా. ఓం ప్రకాష్, డా. శ్రావణ్ కుమార్, వైద్యులు డా. హారిక, ఐ స్పెషలిస్ట్ డా. వెంకటేష్, దంత స్పెషలిస్టు డా. భాను ప్రసాద్, స్త్రీల వైద్య నిపుణులు డా. జ్యోతి, డా. నవ్య శ్రీ, మెడికల్ ఆఫీసర్లు డా. క్రాంతి, డా. అర్షిన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్

**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాలలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం రాత్రి జిల్లా కాసిపేట మండలం మల్కపల్లిలోని ఆశ్రమ పాఠశాల,వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిసరాలు,విద్యార్థులు నిద్రించే గదులు,వంటశాల,రిజిస్టర్ లను పరిశీలించి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన అనంతరం అక్కడే నిద్రపోయారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పర్యవేక్షిస్తామని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్యాబోధన అందించే దిశగా విశిష్ట కృషి చేస్తుందని,ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్,వంటశాల,అదనపు తరగతి గదులతో పాటు ఇతర అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు.వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు.వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని,త్రాగునీరు,ఆహారం తీసుకునే సమయంలో తప్పనిసరిగా చేతులు శుభ్రపరచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

## కార్మికులకు 35శాతం లాభాల వాటా ప్రకటించాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్:**
తెలంగాణ రాష్ట్రానికి వెన్నుముకగా ఉన్న సింగరేణి సంస్థకు126ఏళ్ల చరిత్ర ఉందని అలాంటి సంస్థలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులకు యాజమాన్యం వాస్తవమైన లాభాల వాటా తెలియజేసి 35శాతం లాభాల వాటి ప్రకటించాలని టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు సమైక్య ఆంధ్రప్రదేశ్ లో సింగరేణి సంస్థ1998 కంటే ముందు బి ఐ ఆర్ ఎఫ్ లోకి వెళ్లే ప్రమాదం ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం వద్ద 1263 కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి సింగరేణి సంస్థను లాభాల్లోకి తెస్తే కార్మికులకు10శాతం లాభాల వాటా ఇస్తానని చెప్పి సింగరేణి సంస్థ లాభాల్లోకి వచ్చిన తర్వాత 10శాతం లాభాల వాటా ఇచ్చిందని గుర్తు చేశారు.ఇప్పటికే సింగరేణి కార్మికులు గత సంవత్సరం 32శాతం వాటా తీసుకున్నారని,2023,2024 ఆర్థిక సంవత్సరం ముగిసి 6నెలలు కావస్తున్నా ఇప్పటివరకు లాభాల వాటా ప్రకటించలేదని ఆరోపించారు.2022,23ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 33వేల కోట్ల బిజినెస్ జరిగి 2222 లాభాలు వచ్చాయని అందులో 32శాతం అంటే 711.18 కోట్ల రూపాయలు చెల్లించారని,సిఅండ్ ఎండి గా బలరాం నాయక్ బాధ్యతలు చేపట్టాక ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కార్మికులు



కష్టపడి రికార్డు స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారని అందుకుగాను 37వేల కోట్ల బిజినెస్ జరిగిందని,ఇందుకు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందని గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈసారి లాభాల వాటా 35శాతం ప్రకటించాలని,అదేవిధంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తు ఉత్పత్తికి లాభాలు రావడానికి కూడా వారి శ్రమ ఉంది కాబట్టి వారికి కూడా లాభాలలో వాటా దసరా అడ్వాన్స్,పిఎల్ఆర్ బోనస్ కూడా పర్మినెంట్ కార్మికులతో సమానంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు గద్దల నారాయణ,ఓ జీవరత్నం,మల్లయ్య,సిహెచ్ రమేష్,ఆర్ గంగాధర్ గౌడ్,ఎన్ పాండే,ఎండి హసన్,ఎ కుమార్ పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్ల పనులు పూర్తి

### -చిన్నకల్వల మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో సోమవారం జరిగే వినాయక ఊరేగింపు,నిమ జ్జనానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్ల పనులు జరుగుతున్నాయని తాజా మాజీ సర్పంచ్ ఏరు కొండ రమేష్ గౌడ్ తెలిపారు.గ్రామ పంచాయతీ నుంచి హుస్సేమియా వాగువెళ్లే రహదారికి ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను తాజా మాజీ స ర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ బ్లేడుతో చదు ను చేయించి,రహదారిపై ఉన్న గుంతలను మట్టి తో పూడ్చించారు.గ్రామంలో వినాయక ఊరేగిం పు,నిమజ్జనానికి సంబంధించిన ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్ల పనులు పూ ర్తి చేస్తున్నామని గ్రామపంచాయతీ సెక్రటరీ రణ ధీర్ మాట్లాడారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఈ శంకర్‌కు ఘన సన్మానం



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీ య ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా సుల్తానా బాద్ మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ రంగు శంకరయ్యకు క్లబ్ స భ్యులు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనం గా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధు లు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడు,ఆధునిక భారత నిర్మాణ పితామ హుడు,ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వ రయ్య జన్మదినం సందర్భంగా అతని గౌరవార్థం 1968 వ సంవత్సరం నుండి ప్రతి ఏటా సెప్టెంబ ర్ 15న జాతీయ ఇంజనీర్ల దినోత్సవం జరుపు కుంటారనిఅన్నారు.అలాగే ఇంజనీర్ల సేవలను కొనియాడుతూ వారికి ఇంజనీర్ల దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్య క్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా చీఫ్ కో ఆ ర్డినేటర్ వలస నీలయ్య,జిల్లా కోఆర్డినేటర్లు మా టేటి శ్రీనివాస్,జూలూరి అశోక్ సభ్యులు తమ్మన వేణి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఇంజనీర్‌లకు ఘనంగా సన్మానం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
మోక్షాగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా పలువురు ఇంజనీరింగ్ అధికారులను బెల్లంపల్లి సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీర్ గా పనిచేస్తున్న ఆశ్చిత్,రిటైర్ జూనియర్ ఇంజనీర్ సివిల్ గా సింగరేణిలో 60సంవత్సరాలుగా పనిచేసిన టి వెంకటేశ్వరరావు లను రీజియన్ చైర్ పర్సన్ లయన్ అరికల రాజయ్య సహకారంతో క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కొంకటి అంజయ్య మాట్లాడుతు భారతదేశం ప్రపంచంలోనే ఇప్పుడు మేకిన్ ఇండియాగా అభివృద్ధి చెందుతుందంటే అందులో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకం అని ఆయన అన్నారు.దేశంలో సంక్షేమం,సాంఘిక రవాణా,ప్రాజెక్టులు,ప్రతి అంశంలోను ఇంజనీర్ ల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.దేశానికి సేవ చేయడంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ లయన్ వంగల చక్రపాణి,లయన్ బోనగిరి వేణుగోపాల్,లయన్ పెద్దిరాజేందర్,వక్కల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టుకున్న రెబ్బెన పోలీసులు

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 15(నినాదం న్యూస్):**
కొమురం భీమ్ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బేన మండల పోలీసుస్టేషన్ పరిధి లోని పుంజుమెరా గ్రామం వద్ద జాతీయ రహదారి( 363) పై ఆదివారం ఉదయం అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం ను పోలీసులు పట్టుకున్నారు. రెబ్బేన ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం,మహారాష్ట్ర, గడ్చిరెల్లి జిల్లా, దనోరా గ్రామం నుండి నిజామాబాద్ కు అక్రమంగా పశువులను వాహనం లో తరలిస్తుండగా ఆదివారం ఉదయం జాతీయ రహదారి 363 పై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు అందిన విశ్వసనియా సమాచారం మేరకు వాహనాన్ని తనిఖీ చేయగా, వాహనం లో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, 20 ఎద్దులు, 15 ఆవులను నిబంధన లకు విరుద్దంగా వాహనం లో కుక్కి తరలిస్తున్నారు.వాహనం ను అదుపులోకీ తీసుకొని మహారాష్ట్ర కు చెందిన వాహన డ్రైవర్ మహమ్మద్ హతం, క్లినర్ సయ్యద్ వాహిద్, అక్రమంగా పశు వులను రవాణ చేస్తున్న సాధిక్ అనే వారిపై కేసులు నమోదు చేసి, వాహనం ను సీజ్ చేసినట్లు , పశువులను గోశాల కు తరలించినట్లు తెలిపారు.ఎవరైనా పశు వులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యల తీసుకుంటామని రెబ్బెన పోలీసులు హెచ్చరించారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ లో ఈనెల 17న నిర్వహించనున్న గణేష్ నిమజ్జ నం ఏర్పాట్లను ఆదివారం కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్, కాగజ్‌నగర్ టౌన్ సీఐ శంకరయ్య, రూరల్ ఎస్ఐ మహేందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భం గా డీఎస్పీ పోలీస్ అధికారులకు పలు సూచనలు, నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నినాదం
సోమవారం | తెలంగాణ
16.9.2024
www.ninadam.co.in

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**జగిత్యాల, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద నిర్వహించే వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ఆర్డీవో మధుసుదన్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ నిమజ్జనం వేడుకల్లో ఎలాంటి అపశృతులు దొరలకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లను, లైటింగ్ సిస్టం, క్రేన్లు ఇతర యంత్ర సామాగ్రిని అందు బాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,సీఐ వేణుగోపాల్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**జగిత్యాల, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్):** జగిత్యాల-ధర్మపురి జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసు కుంది. జగిత్యాల రూరల్ మండలం పోలస స్టేజి వద్ద వరుసగా రెండు ద్విచ క్రవాహనల ను ఒక ప్రైవేట్ బస్సు ఢీకొన్న ఘటనలో ఈ ప్రమాదం జరి గింది. అయితే ఈ ఘటనలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందారు. మృతుల్లో ఒకరు వృద్ధుడు కాగా, 13 సంవత్సరాల బాలిక, మరొక బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా ద్విచక్ర వాహనంపై నుండి బస్సు వెళ్ళడంతో మృతుడు ఎవరనేది గుర్తించలేకుండా బాడీ అంతా నుజ్జునజ్జు అయ్యింది.ధర్మపురి నుండి అల్లీపూర్ కు గణపతి నిమజ్జన వేడుకలను వీక్షించేందుకు వస్తుండగా పొలాస వద్ద రెండు బైకులను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ఈ ఘటనలో తాత బండ్ల లచ్చయ్య, మనుమరాలు శ్రీనిది అక్కడికక్కడే మృతి చెందాడు. మనుమడు మల్లిఖార్జున్ పరిస్థితి విషమంగా ఉంది. తాత మనుమడు మనవరాలు ధర్మపురి కి చెందిన వారిగా పోలీసులు వెల్లడించారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### భక్తులు గణేష్ శోభాయాత్ర, నిమజ్జనంలో

# నిర్లక్ష్యం వహించొద్దు

**వరంగల్, ములుగు జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం - భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పల్లె, పట్టణాల్లో భక్తి పారవశ్యంతో ఆదిదేవుడిని పూజించారు. నవరాత్రి ఉత్సవాలు ముగియనుండడంతో సోమ, మంగళవారం జిల్లాలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు జరగనున్నాయి. జిల్లా నలుమూలల నుంచే కాక వరంగల్, ములుగు వంటి దూర ప్రాంతాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పల్లె, పట్టణాల పరిధిలో కొలువుదీ రిన గణనాథులు నిమజ్జ నానికి కాళేశ్వరం గోదావరి ఘాట్ వద్ద పటిష్ఠ ఏర్పాట్లను పరీక్షి స్తున్న అధికార యంత్రాంగం మండపాల నిర్వాహకులు తమతో వచ్చే భక్తులను తీసుకెళ్లడంతో పాటు వారిని తిరిగి క్షేమంగా ఇంటికే చేర్చే వరకు బాధ్యతగా వ్యవ హరించాలి. ఏదేని చిన్న సంఘటన జరిగినా దానిని సామరస్యంగా పరిష్కరించేలా చూడా లి. 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం సోమ, మంగళవా రాల్లో గంగమ్మ ఒడికి తరలనున్న గణనాథులు నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేశారు ఆదివారం నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటా కాళేశ్వరం వద్ద నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యాన భక్తులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన ఉత్సవాలను ఆనందంగా ముగించేలా అధికారులకు, పోలీసులకు సహకరించాలని సూచించారు. పర్యవేక్షణకు జిల్లా అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. తగు జాగ్రత్తలు పాటిస్తే గణనాధుని నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకో వచ్చని పేర్కొన్నారు. విగ్రహాలను యంత్రాంగం నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం

### తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కాదు... తెలంగాణ ప్రజా వంచన దినోత్సవం జరుపుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు చేశారు. పరేడ్ మైదానంలో ఈరోజు(ఆదివారం) తెలంగాణ పోరాట యోధులకు సంబంధించిన 'ఫొటో ఎగ్జిబిషన్' ను బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం యువకులతో కలిసి బండి సంజయ్ కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ పోరాట యోధులను 'ఫొటో ఎగ్జిబిషన్' లో వీక్షించడం ఆనందంగా ఉందని వ్యాఖ్యా నించారు. ప్రతి ఒక్కరూ ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలది అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట...లేనప్పుడు మరోమాట అని విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తే తామూ భాగ స్వాములమవుతామని బండి సంజయ్ తెలిపారు. తెలంగాణ ప్రజలను హింసించిన రజాకార్ల పార్టీతో కాంగ్రెస్ నేతలు అంటకాగుతారా? అని ప్రశ్నించారు. "జై పాకిస్తాన్, జై పాలస్తీనా" అని నినదించిన మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీని పొగుడుతారా? అని విమర్శించారు. కాంగ్రెస్ దుర్మార్గాలకు పరాకాష్ట ఇదని మండిపడ్డారు. తెలంగాణకు విముక్తి కల్పించిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని కొనియాడారు. పటేల్ కాంగ్రెస్ నేత అయితే... తెలంగాణ విమోచన దినోత్సవాలు ఎందుకు జరపడం లేదు? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

# మెట్రో స్టేషన్‌లలో ఆరోగ్య సేవలు

**ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో అందుబాటులోకి పాలీ హెల్త్ క్లినిక్ - గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



**హైదరాబాద్:** దేశంలోనే మొట్టమొదటి సారిగా హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లలో ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం గర్వకారణమని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మిట్టా ఎక్స్ లెన్స్ ఆధ్వర్యంలో ఈరోజు (ఆదివారం) ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో పాలీ హెల్త్ క్లినిక్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఎల్బీనగర్ వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన ఆమె.. ఆ స్టేషన్‌లో లాంఛనంగా ఆరోగ్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... మెట్రో ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ వైద్య సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. తొలిసారిగా హెల్త్ ఏటీఎం కూడా అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రక్త పరీక్షలు, డయాగ్నస్టిక్ సౌకర్యం, మెడికల్ షాప్, వైద్య నిపుణులు, ఫిజియోథెరపీ, టెలీమెడిసిన్, డెంటల్ కేర్ ఇలా అన్నీ సౌకర్యాలు మెట్రో స్టేషన్‌లో ఉంటాయన్నారు. ఆధునిక కార్పొరేట్ స్థాయి వైద్యం మెట్రో స్టేషన్‌లలో అందుబాటులోకి రావడం దేశంలోనే రికార్డు అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వివరించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... లక్షలాది మంది ప్రయాణించే మెట్రో ట్రైన్లలో ఎలాంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ఎమర్జెన్సీ క్లినిక్స్ ఆయా మెట్రోస్టేషన్లలో అందు బాటులోకి తీసుకు రావడం గొప్ప విషయమని తెలిపారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపు ఆదర్శనీయమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మిట్టా ఎక్స్ లెన్స్ చైర్మన్ డా. మిట్టా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌బీ నగర్‌లో తొలి క్లినిక్ ప్రారంభించామని, త్వరలో మియాపూర్, రాయదుర్గం మెట్రో స్టేషన్లలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకు రాను న్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వంద మెట్రో కేంద్రాల్లో ఆరోగ్య సేవలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన 'ఎనీమియా ముక్త భారత్' పిలుపులో భాగంగా తాము ఉచితంగా హిమో గ్లోబిన్ పరీక్షలు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే విజన్ చెక్, ఆడియో మెట్రీ లాంటి 21 టెస్టులు ఉచితంగా చేయనున్నట్లు మిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టా ఎక్స్ లెన్స్ డైరెక్టర్లు డాక్టర్ నిఖిల్, సీనియర్ జర్నలిస్ట్ డా. మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



# కాంచన 4లో పూజా హెగ్డే.!

నార్త్‌లో రష్మిక మందడుగేస్తే, సౌత్‌లో ఓ హిట్ ఫ్రాంఛైజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు మిస్ పూజా హెగ్డే. రాఘవ లారెన్స్ కెరీర్‌లో కాంచన సీరీస్ ఎంత పెద్ద హిట్టో స్పెషల్‌గా పరిచయం చేయక్క ర్లేదు. ఇప్పుడు ఆ హిట్ ఫ్రాంఛైజీలో ఫోర్త్ చాప్టర్‌కి సైన్ చేశారట పూజా. సౌత్ లో స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ కోసం ట్రై చేస్తున్న పూజా హెగ్డే కి కాంచన పర్ఫెక్ట్ మూవీ అంటున్నారు క్రిటిక్స్. ఆల్రెడీ సూర్యతో ఓ చేస్తున్నారు మేడమ్ పూజా. అనూహ్యంగా ఏదైనా కాన్సెప్ట్ హిట్ అయితే, వెంటనే ఆ జోనర్‌లో పోలోమంటూ పది లు క్యూలో ఉంటాయంటారు. రీసెంట్‌గా స్త్రీ2 సక్సెస్ కాగానే అందరూ ఈ విషయం గురించే డిస్కస్ చేసుకున్నారు. దానికి తగ్గట్టుగానే అనౌన్స్ మెంట్ల పరంపర కూడా స్ట్రాంగ్ గానే ఉంది మరి. స్త్రీ2 కలెక్షన్లు చూసి కళ్లు తిరిగాయి బాక్సాఫీస్ పండిట్స్ కి. ఇవేం కలెక్షన్లురా బాబూ.. ఓ హారర్‌కు ఆడి యన్స్ ఇంతలా కనెక్ట్ అవుతారా అనుకున్నారు.

స్త్రీ కున్న చరిష్మా అలాంటిది మరి. ఆ క్రేజ్‌తో ఈ మరింత జోరుగా కొట్టుకొచ్చేసింది అని విశ్లేషించిన వారూ లేకపోలేదు. వాళ్లు ఏమనుకుంటే ఏంటి.. జనాల ఆదరణ పొందే జోనర్లను మనం ఎందుకు మిస్ చేసుకోవాలి. మనం కూడా ఆ రూట్లోనే ఓ సారి ట్రావెల్ చేసొస్తే పోతుందిగా అనుకుంటున్నారు వాంపైర్స్ ఆఫ్ విజయ్‌నగర్ మేకర్స్. రష్మిక కీ రోల్ చేస్తున్న ఈ కూడా హారర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. హంపి నేపథ్యంలో తెరకెక్కే ఈ కు ఇప్పుడు నార్త్ లో మంచి బజ్ ఉంది. అసలే యానిమల్ సక్సెస్ మీదున్న రష్మిక ఇప్పుడు హారర్ లో ఎలా మెప్పిస్తారో చూడాలన్నది వారి ఇంట్రస్ట్. నార్త్ లో రష్మిక మందడుగేస్తే, సౌత్‌లో ఓ హిట్ ఫ్రాంఛైజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు మిస్ పూజా హెగ్డే. రాఘవ లారెన్స్ కెరీర్‌లో కాంచన సీరీస్ ఎంత పెద్ద హిట్టో స్పెషల్‌గా పరిచయం చేయక్కర్లేదు. ఇప్పుడు ఆ హిట్ ఫ్రాంఛైజీలో ఫోర్త్ చాప్టర్‌కి సైన్ చేశారట పూజా. సౌత్‌లో స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ కోసం ట్రై చేస్తున్న పూజా హెగ్డే కి కాంచన పర్ఫెక్ట్ మూవీ అంటున్నారు క్రిటిక్స్. ఆల్రెడీ సూర్యతో ఓ చేస్తున్నారు మేడమ్ పూజా. కమ్‌బ్యాక్‌లో కోలీవుడ్ మీదే ఈ బ్యూటీ ఫోకస్ ఎక్కువగా ఉందన్నది మరికొందరి అబ్జర్వేషన్. ఏదేమైనా హారర్‌తో లక్ టెస్ట్ కి రెడీ అవుతున్నారు రష్మిక అండ్ పూజా.

## ఎప్పటికప్పుడు కొత్తగా ఆలోచిస్తున్న అనుపమ



మొనాటనీ గురించి అప్పుడప్పుడూ మనం కూడా మాట్లాడుకుంటూ ఉంటాం. రోజూ చేసే పనే చేయాల్సి వచ్చినా కొత్తగా ఇంకేదో కల గలిపి చేస్తే బావుంటుందనే భావన మనలో చాలానే ఉంటుంది. ఇప్పుడు అలాంటి విషయం గురించే చెబుతున్నారు నటి అనుపమ పరమేశ్వరన్. నూడుల్స్ జుట్టు సుందరి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏంటి.? గమ్యం చేరుకోవాలంటే రోజూ ఒకటే రూట్లో నడవాల్సిన అవసరం ఉందా.? మొనాటనీ గురించి అప్పుడప్పుడూ మనం కూడా మాట్లాడుకుంటూ ఉంటాం. రోజూ చేసే పనే చేయాల్సి వచ్చినా కొత్తగా ఇంకేదో కలగలిపి చేస్తే బావుంటుందనే భావన మనలో చాలానే ఉంటుంది. ఇప్పుడు అలాంటి విషయం గురించే చెబుతున్నారు నటి అనుపమ పరమేశ్వరన్. నూడుల్స్ జుట్టు సుందరి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏంటి.? గమ్యం చేరుకోవాలంటే రోజూ ఒకటే రూట్లో నడవాల్సిన అవసరం ఉందా.? రోజుకో రూట్ సెలక్ట్ చేసుకుంటే ఎగ్జయిటింగ్‌గా ఉంటుంది కదా.. ఇదీ ఇప్పుడు అనుపమ పరమేశ్వరన్ చెప్పాలనుకున్న మాట. ప్రతి రోజూ మేకప్ వేసుకున్నా, పర్పస్ డిఫరెంట్‌గా ఉండాలనుకుం టున్నారు మిస్ బ్యూటీ. రీసెంట్‌గా టిల్లు స్క్వయర్‌లో అనుపమ పరమేశ్వరన్‌ని చూసిన వారు.. వావ్.. ఆమె ఈమేనా.. అని ఆశ్చర్యపోయారు. అంతలా చేంజోవర్ కావడానికి కారణం కూడా మైండ్ సెట్టేనని చెబుతున్నారు అనుపమ. కంఫర్ట్ జోన్‌ని క్రియేట్ చేసి, గిరిగీసుకుని కూర్చుంటే కొన్నాళ్లకు చేసే పని మీద బోర్ వచ్చేస్తుందన్నది ఈ భామ చెబుతున్న మాట. నటిగా తనకు సవాలు విసిరే కేరక్టర్ల కోసం ఎప్పటికప్పుడు వెతుకుతూనే ఉంటానని అంటున్నారు మిస్ పరమేశ్వరన్ కెరీర్ స్టార్టింగ్ నుంచి ఇప్పటి వరకూ తనలో తనకు నచ్చింది ఆ జీల్ అని చెబుతున్నారు. వెరైటీ కేరక్టర్లు ఎక్కడుంటే అక్కడ వాలిపోవాలనిపిస్తుందట ఈ బ్యూటీకి. తెలుగు, తమిళ్‌తో పాటు మలయాళంలోనూ చాలా లే చేస్తున్నారు టిల్లు స్క్వేర్ బ్యూటీ.

నినాదం సినిమా

## ఇది కదా మాక్కావాల్సింది



ఇది కదా మాక్కావాల్సింది.. ఇది కదా మేం కోరుకుంది అని అంటున్నారు తారక్ అభిమానులు. ఒక్క అప్‌డేట్ ప్లీజ్.. ఒకే ఒక్క అప్‌డేట్ ఇవ్వండి అంటూ రిక్వెస్టులు మీద రిక్వెస్టులు పెడితేగానీ అప్‌డేట్లు ఉండని ఈ రోజుల్లో.. జస్ట్ తన స్టూడియో విజిట్ చేసినందుకే పాట చేసిన మ్యూజిక్ డైరక్టర్‌ని ప్రశంసలతో ముంచెత్తుతు న్నారు. తారక్ మా స్టూడియోకొచ్చారు. ఆయన వచ్చినప్పటి విజువల్స్ గుర్తుండిపోవాలని మావాళ్లందరూ కలిసి చేసిన పాట ఇదీ అంటూ సడన్‌గా నెట్టింట్లో ఓ సాంగ్ రిలీజ్ చేశారు రవి బస్రూర్. ఇది కదా మాక్కావాల్సింది... ఇది కదా మేం కోరుకుంది అని అంటున్నారు తారక్ అభిమానులు. ఒక్క అప్‌డేట్ ప్లీజ్.. ఒకే ఒక్క అప్‌డేట్ ఇవ్వండి అంటూ రిక్వెస్టులు మీద రిక్వెస్టులు పెడితేగానీ అప్‌డేట్లు ఉండని ఈ రోజుల్లో.. జస్ట్ తన స్టూడియో విజిట్ చేసినందుకే పాట చేసిన మ్యూజిక్ డైరక్టర్‌ని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. తారక్ మా స్టూడియో కొచ్చారు. ఆయన వచ్చినప్పటి విజువల్స్ గుర్తుండిపోవాలని మావాళ్లందరూ కలిసి చేసిన పాట ఇదీ అంటూ సడన్‌గా నెట్టింట్లో ఓ సాంగ్ రిలీజ్ చేశారు రవి బస్రూర్. అసలే ట్రెండింగ్‌లో ఉన్న తారక్, దానికి తోడు త్వరలో కలిసి పనిచేయనున్న కాంబో నుంచి వచ్చిన అప్డేట్ కావడంతో సాంగ్ ఇన్‌స్టంట్‌గా హిట్ అయింది. అన్నా.. జస్ట్ మా హీరో స్టూడియోకి వస్తేనే పాట చేశావంటే,ఎన్టీఆర్ - నీల్ కు నువ్విచ్చే బీట్స్ ఎలా ఉంటాయో మాకొక ఐడియా వచ్చేసింది. నువ్వు దూసుకుపో.. నీ వెనక మేం ఉన్నాం అంటూ రవి బస్రూర్‌కి థాంక్స్ చెప్పుకుంటున్నారు ఫ్యాన్స్. అయినా బస్రూర్ ట్యూన్స్ లో తారక్‌ని చూసుకోవడం ఎప్పటి నుంచో అలవాటే నందమూరి అభిమానులకు. కేజీయఫ్ సాంగ్స్ కి నెట్టింట్లో తారక్ వెర్షన్లు చాలానే అందుబాటులో ఉన్నాయి. ఇంకెవరికో చేసిన పాటల్లోనే తారక్ అంత బాగా ఫిట్ అయితే, మా హీరో కోసమే చేస్తే మరో రేంజ్ గ్యారంటీ అని ఫిక్స్ అయిపోయారు సైన్యం. తారక్‌ని ప్రశాంత్‌నీల్ కైండ్ మాస్ యాక్షన్ మూవీలో చూడటానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నామన్నది వాళ్లు ఎప్పటి నుంచో చెబుతున్న మాట. అయితే అంతకన్నా ముందు, దాదాపు ఆరేళ్ల తర్వాత తారక్ సోలో హీరోగా వస్తున్న దేవరను సక్సెస్ చేసే పనిలో ఉన్నారు ఫ్యాన్స్.

## ముచ్చటగా ముడోసారి 'నాని - సాయి పల్లవి'



నేచురల్ స్టార్ నాని, సాయి పల్లవి కాంబోకు పేక్షకుల్లో స్పెషల్ క్రేజ్ ఉంది, గతంలో వీరిద్దరూ కలిసి చేసిన, శ్యామ్ సింగ రాయ్ వంటి సిని మాలు చేశారు. ఈ రెండు సినిమాలు వేటికవే సూపర్ హిట్స్. శ్యామ్ సింగ రాయ్ లోని సాయి పల్లవి నృత్యం నేచురల్ స్టార్ నటన విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తుండగా, సాయి పల్లవి నాగ చైతన్య సరసన తండేల్ సినిమాలో నటిస్తుంది. విరాట పర్వం తర్వాత గ్యాప్ ఇచ్చి తండేల్ లో నటిస్తోంది సాయి పల్లవి. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన ఫిదాతో టాలీవుడ్ కు పరిచయం అయిన సాయి పల్లవి తక్కువ సినిమాలతో ఎక్కువ పాపులారిటీ సాధించింది. ఇదిలా ఉండగా నాని, సాయి పల్లవి జంటగా ముచ్చటగా మూడోసారి నటించబోతున్నట్టు టాలీవుడ్‌లో ఓ న్యూస్ వినిపిస్తుంది. ఫిదా దర్శకుడు శేఖర్ కమ్ముల ఓ కథ ను నాని కోసం రెడీ చేసాడట.

ఈ సినిమాలో నాని సరసన సాయి పల్లవిని తీసుకోనున్నట్టు టాక్. శేఖర్ కమ్ముల సినిమాకు కూడా దాదాపు ఈమెనే ఫిక్స్ చేసారని సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి ప్రకటన వెలువడు తుందని తెలుస్తోంది. శేఖర్ కమ్ములతో సాయి పల్లవి హ్యాట్రిక్ ఫిల్మ్ ( ఫిదా, లవ్ స్టోరీ) నాని తో హ్యాట్రిక్ శ్యామ్ సింగ్ రాయ్) రెండు హ్యా ట్రిక్‌లు ఒకేసారి కంప్లీట్ చేసినట్టు అవుతుంది సాయి పల్లవి. ప్రస్తుతం ధనుష్ హీరోగా కుబేర అనే సినిమా చేస్తున్నాడు శేఖర్ కమ్ముల.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741